శుభవాస్తు వారి

# శుభవాస్తు సలహాలు

నవీన వాస్తుశాస్త్ర పరిశోధనా గ్రంథము

రచన :

సురేష్ సిద్ధాంతి

శ్రీశైలం, కర్నూలుజిల్లా

## కృతజ్ఞతలు

"శుభవాస్తు" పుస్తకం వ్రాయనప్పుడు కోస్తా నుండి వచ్చిన శ్రీ రాజశేఖరం గారు ఈ "వాస్తు జనరల్ పాయింట్స్"ను వ్రాయమని కోరి నాకు ఓ కొత్త ఆలోచనను ఇచ్చారు. తక్కువ పేజీలలో క్లుప్తంగా విషయం అర్థం అవుతుందని తెలిపి నన్ను ప్రోత్సహించారు. వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

ప్రతి ఒక్క పదం వెనుక డి.టి.పి. ఆపరేటర్ విద్యారూప్ ఆలోచన కూడా దాగి వుంది. ఈ పుస్తకం తయారీలో చి॥ విద్యారూప్ ఎన్నో విషయాలలో తన ఆలోచనను అందించారు, మరియు *e-book* ను అత్యంత సుందరంగా, ఓపికగా, శ్రద్ధగా తయారుచేసి మీకందించినందుకు వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు,

**సందర్శించండి.**

**www.subhavaastu.com**

**ప్రపంచంలోనే**

**పూర్తిగా వాస్తు వివరాలను, ప్లానులను, వివిధ భాషలలో**

**వివరంగా విషయాన్ని**

**అందించే**

**అతిపెద్ద వాస్తు వెబ్‌సైట్**

# అంకితం



ధీన జన భాందవుడు, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, అర్ధనిమీలిత నేత్రుడు, ముక్కంటి, ఆనంద స్వరూపుడు, అనాధ రక్షకుడు, పిలిస్తే పలుకు శ్రీ శ్రీశైల మల్లయ్య, మాతాభ్రమరాంబికలకు,

వినయపూర్వక భక్తి ప్రపత్తులతో......

– సురేష్ సిద్ధాంతి

# విషయసూచిక (లోపలి పేజీలలో)


| | | |
|---|---|---|
| 1. | వాస్తు గురించి క్లుప్తంగా | 5 |
| 2. | వాస్తు ఓ మూఢ నమ్మకమా, శాస్త్రీయమా ? | 6 |
| 3. | వాస్తు ఎవరికి పనిచేస్తుంది ? | 9 |
| 4. | పంచభూతాలు అంటే ఏమిటి ? | 9 |
| 5. | వాస్తు శాస్త్ర పురాణం, వాస్తు పురుషుడు, పుట్టు పూర్వోత్తరాలు | 12 |
| 6. | పరిసరాల వాస్తు | 14 |
| 7. | ఆయం అంటే ఏమిటి ? | 15 |
| 8. | వాస్తు దోషాలు | 16 |
| 9. | దిక్కులను ఎలా తెలుసుకోవాలి. | 17 |
| 10. | దిక్కులు వీటి వివరములు. | 18 |
| 11. | వాస్తు జనరల్ పాయింట్స్ | 19 |
| 12. | విదిక్కులు | 24 |
| 13. | కాంపౌండ్ వాల్ (సరిహద్దు లేక ప్రహరీ గోడ) | 27 |
| 14. | ప్రహరీ గేట్లు | 29 |
| 15. | పెద్ద గేటులో చిన్న గేటు | 31 |
| 16. | ద్వారములు | 33 |
| 17. | నడకలు | 36 |
| 18. | గృహము | 40 |
| 19. | ఇంటి బయట హెచ్చు తగ్గులు | 59 |
| 20. | వీధిపోట్లు | 63 |
| 21. | వీధిపోట్లు ముఖ్య గమనికలు, నివారణలు | 68 |
| 22. | మూలలు మూతలు | 71 |
| 23. | శాలలు | 71 |
| 24. | అంగళ్ళు / కొట్లు / షాపులు | 72 |
| 25. | రైతులు, వ్యవసాయదారులు - సూచనలు | 73 |
| 26. | గౌరవనీయ ప్రభుత్వాలకు విజ్ఞప్తి | 75 |
| 27. | నిధులను ఎలా బయటకు తీయాలి ? | 76 |
| 28. | కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండాలంటే ఏం చేయాలి? | 79 |
| 29. | ముఖ్యసూచన | 82 |
| 30. | నన్ను ఎలా కలవాలి! | 83 |

# వాస్తు గురించి క్లుప్తంగా

పూర్వ కాలం అనగా రాజుల కాలం నుంచే వాస్తు వాడుకలో ఉంది. అయితే అప్పట్లో ఇప్పుడున్నంత సమాచార విప్లవం లేదు. కేవలం రాజులు, చక్రవర్తులు, ధనవంతులు మాత్రమే వారికి సమాచారం అందే అవకాశం ఎక్కువగా ఉన్నందువల్ల ఈ వాస్తు గురించి తెలుసుకొని పాటించడం జరిగింది. మిగిలిన జనులు ఈ అవకాశాన్ని వాడుకోలేక పోయారు. అయితే కాలగర్భంలో ఎన్నో మార్పులు సంభవించి రాజులు, రాజ్యాలు పోయాయి. ప్రజాపరిపాలనలు వచ్చాయి. దీనివల్ల ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం లభించింది. ఇది ఒక కారణము, తరువాత సమాచార విప్లవం వల్ల ప్రజలందరికి వాస్తు గురించి పరిచయమయింది. అసలు వాస్తు అంటే ఏమిటి ? ఇది తెలుసుకోవడానికి ముందు పంచభూతాల గురించి కాస్త మనకు అవగాహన కలగాల్సి ఉంది. ఈ పంచభూతాల గురించి తరువాత పేజీలలో చక్కగా తెలుసుకుందాము. ఒక స్థలము గాని ఒక నిర్మాణము గాని వాస్తురీత్యా ఉన్నట్లయితే ఆ స్థలములోగాని, ఆ నిర్మాణములో గాని ఉన్నవారు అభివృద్ధి చెందగలరు. వాస్తుపట్టు లేని గృహము ఆ ఇంట నివసించువారికి అభివృద్ధిని కలిగించడం ఎంతో కష్టము. ఇక్కడ ముందుగా వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వడము చాలామందికి కష్టముగా ఉంది. ఉదాహరణకు 'కష్టము' అనే పదానికి అర్థము బాధ, నొప్పి అని చెప్పుకోవచ్చు. అలాగే వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వవలసి ఉంది. ఇక్కడ నావరకు నా నిర్వచనము వాస్తు అంటే **"అభివృద్ధికి అనుకూలమైన నిర్మాణము".** ఇంకొక నిర్వచనము కూడా ఇస్తున్నాను. **"మనశ్శాంతిని ప్రసాదించే నిర్మాణము".** అనగా వాస్తు రీత్యా నిర్మించిన గృహమునందలి నివసించు వారికి కలిగించే మానసిక ప్రశాంతత.

మానసిక ప్రశాంతత లేని వారికి ఎన్ని ఉన్నా ఏమీ లేనట్లే. మనస్సు ప్రశాంతంగా ఉన్నవారి కన్నా గొప్పవారెవరు ! ధనము ఎప్పటికీ మానసిక శాంతిని ఇవ్వలేకపోవచ్చు. ప్రతి ఒక్కదాన్ని ధనముతో కొనలేము. ధనముతో కొనలేనివి ఎన్నో ఉన్నాయి. ఉదా: అమ్మ ప్రేమ. తల్లి ప్రేమ అన్నిటికన్నా స్వచ్ఛమైనది. ముఖ్యంగా వాస్తు చేసే పని ఏమంటే తృప్తికరమైన జీవితాన్ని మీకు అందించే పనిని తను తీసుకుంటుంది. ఉదా: ఒక కుటుంబంలో ఒక వ్యక్తి కలెక్టర్ కావాలని ఎంతో ఆశపడి అహర్నిశలూ శ్రమించి చదువుకుంటాడు. ఇటువంటి వ్యక్తి వాస్తుశాస్త్ర రీత్యా నిర్మాణమైన ఒక గృహంలో వున్నప్పుడు అతని కోరికలు ఫలించేలా ఆ గృహం యందు గల వాస్తు అతనికి సహాయం చేసి విజయాన్ని అందించును.

ఒక వ్యాపారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి స్పెక్యులేషన్‌కు సిద్ధమవుతాడు. మంచి వాస్తు పట్టుగల గృహము యందు ఈ వ్యాపారి వున్నచో అతనికి ఏ మాత్రం నష్టం రానీయక లాభం వచ్చే లాగున ఆ గృహము యందలి వాస్తు అతనికి సహకరిస్తుంది. ప్రజలకు ఇంతకంటే ఇంకేం కావాలి?

మంచి వాస్తు పట్టు గల గృహం యందు నివశించు గృహస్థులకు ఉన్నతమైన జీవితాన్ని అందించి, సంఘములో కీర్తి ప్రతిష్ఠలు లభించేలా చేసి మనశ్శాంతి జీవనాన్ని ప్రసాదిస్తుంది. అంతేగానీ వాస్తు పట్టుగల గృహం యందు నివశించు వారు మహారాజులౌతారనో లేదా ప్రెసిడెంట్ అవుతారనో చెప్పడం సరైన పద్ధతి కాదు.

కొందరు వాస్తు అనేది లేదని వాదిస్తారు. వారికి నేను సూచించేది ఒకటే. ఎలాగూ గృహం నిర్మిస్తున్నారు కదా. నిర్మించేదేదో వాస్తు శాస్త్రరీత్యా నిర్మాణం కావించండి. దీని వల్ల మీకొచ్చే నష్టం అంటూ ఏమీ ఉండదు. వాస్తు శాస్త్రరీత్యా గృహ నిర్మాణం జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు మానసిక శాంతి పుష్కలంగా లభిస్తుంది. ఈ విషయాన్ని గుర్తుంచుకొని వాస్తుశాస్త్రరీత్యా నిర్మాణాలు సాగించాలన నా సలహా.

## వాస్తు ఓ మూఢ నమ్మకమా ? శాస్త్రీయమా ?

మన భారతదేశంలో పూర్వ కాలం నుండి అనేక మూఢ నమ్మకాలు పుడుతూ, పెరుగుతూ వర్ధిల్లుతున్నాయి.ఇప్పటికీ మీరు గమనించే ఉంటారు. బయటకు వెళ్ళేటప్పుడు ఇంట్లో ఎవరైనా తుమ్మితే కాసేపు కూర్చొని వెళ్ళమని పెద్దలంటూ ఉంటారు. పిల్లి ఎదురొస్తే మంచిది కాదని, బయటకు వెళ్ళు నప్పుడు భర్తను కోల్పోయిన స్త్రీ ఎదురౌతే అశుభమని ఇలా రకరకాలుగా మూఢ నమ్మకాలు ప్రబలి రాజ్యాలేలుతున్నాయి.

విదేశాలలో పిల్లులను ఇంటిలోనే పెంచుకుంటూ అనేక విధాలా ముద్దుచేస్తూ సమయం గడుపు తుంటారు. కొన్ని దేశాలలో బయటకు వెళ్ళునప్పుడు పిల్లి ఎదురౌతే ఎంతో శుభమని తలుస్తారు. ఇది ఆ దేశస్థుల మూఢనమ్మకాలు. మరి మనదేశ మూఢనమ్మకము సరైనదా? ఆ దేశ మూఢనమ్మకము సరైనదా! మూఢ నమ్మకము పేరే మూఢము. మూఢము అనగా ఒక అర్థము "మూర్ఖము" అని కూడా ఉంది. శాస్త్రీయములేనిదే ఏదైననూ నమ్మకము, అపనమ్మకము, మూఢనమ్మకము కిందికే వస్తాయి. ఏవో కొన్ని ఉదాహరణలు పట్టుకొని కొందరు చేసిన దుష్ప్రచారాలవల్ల ఎన్నో విషయాలు ఇప్పటికీ మూఢ నమ్మకాలుగా వర్ధిల్లుతున్నాయి.విద్యలేనిచోట ఇటువంటి నమ్మకాలు మూఢత్వాన్ని సంతరించుకొని మూఢనమ్మకాలుగా పాలిస్తున్నాయి. మన దేశంలో విద్యావంతులు తక్కువ. కావున మూఢనమ్మకాలు ఎక్కువగా ప్రబలి ప్రజలను అశాంతతకు గురిచేస్తున్నాయి. పెద్దలు కొన్ని విషయాలను నేరుగా తెలుపలేక ఒక నమ్మకము క్రింద చెప్పడంతో ఆ విషయాన్ని ఆచరించడం జరుగుతూ వస్తూంది. ఉదాహరణకు ఉదయం లేవంగానే కుడిచేతి ప్రక్కగా లేవమని ఇప్పటికీ ఇండ్లలోని పెద్దలు చెప్పడం మీరు గమనించే ఉంటారు. మరి ఇది నమ్మకము అనుకోవాలా ? మూఢ నమ్మకము అనుకోవాలా?మరి దీనికి శాస్త్రీయత ఉందా లేదా ? శాస్త్రీయత ఉన్నప్పుడు తప్పనిసరిగా ఆచరించవలసినదే. ఎడం పక్కగా లేస్తే గుండెకు బరువు అవుతుంది. దీనివల్ల మానవ శరీరానికి ప్రమాదం.ఈ విధానంలో చెప్పితే త్వరగా అర్థంచేసుకుని సహకరించరని,ఆరోగ్యాలు సరిగా చూసుకోరని ఓనమ్మకంగా చెప్పితే అదే మూఢ నమ్మకము కింద మార్పు చెంది పాటిస్తారని తలచినారు పెద్దలు.ఇటువంటివే ఎన్నోవిషయాలు చెప్పుకోవచ్చు.పూర్వ కాలంలో ఇప్పటిలా అనుకూలతలు లేవు. వైద్యులు లభించరు. సమాచారం సకాలములో అందించుకోవడానికి చాలా కష్టము. కావున కొన్ని పద్ధతులుపాటిస్తూ వారు ఆ కాలరీతిగా సుఖజీవనాన్ని గడపాలని భావించి కొన్నిశాస్త్రీయమైన పద్ధతులను నమ్మకాల కింద మార్చి అనుసరించేట్లు చేశారు.

ఆ కాలానికి వారి ఆలోచన విధానం సరైనదే. ఈ కాలంలో ఆ నమ్మకాలన్నింటిని పాటించాల్సిన అవసరం లేదు.

ఉదాహరణకు బయటకు వెళ్ళునప్పుడు, ఇతర ప్రాంతాలకు వెళ్ళునప్పుడు ఇంట్లో ఎవరైనా తుమ్మితే కాసేపు కూర్చోమని చెప్పేవారు. ఆనాడు ఆరోగ్యాలు సరిగా లేకపోతే ఆనారోగ్య పీడితులకు వైద్యమందించాలంటే

బహు కష్టమైనది కావున, సహజముగా తుమ్మువారు అనారోగ్యముతో ఉన్నవారు కాబట్టి వారి శ్రేయస్సును కోరుతూ ఈ ఏర్పాటు (నమ్మకాన్ని) చేయడం జరిగి ఉండవచ్చు. ఆనాడు యాంటిబయాటిక్స్ అనగా రోగక్రిములను నాశనం చేయు మందు అంత శక్తి కలిగి ఉన్నవి అందరికీ అందుబాటులో ఉండేవి కావు. కావున ప్రతి ఒక్క విషయంలో వారు ఆరోగ్యపరంగా అందరూ బాగుండాలనే ఉద్దేశ్యంతో ఎన్నో నమ్మకాలను ప్రవేశపెట్టారు. మరి ఈనాడు వీధి వీధికి మందుల దుకాణాలలో యాంటిబయాటిక్స్ లభిస్తున్నాయి. కావున ఆనాటి నమ్మకాలను అన్నింటిని ఈనాడు అంత తీక్షణతతో తీస్కోవాల్సిన అవసరం లేదు.

మీరు ఒకసారి ఇతర ప్రాంతానికి వెళ్లునప్పుడు పిల్లి ఎదురైతే అలాగే వెళ్ళండి. ఈ విషయం గురించి కాస్త కూడా ఆలోచన చేయవద్దు. మీకు మీ పనులు అవుతున్నాయో లేదో అనే విషయం గమనించండి. పది సార్లు పిల్లి ఎదురైనప్పుడు మీ పనులు జరుగక పోతే చచ్చినట్లుగా ఈ నమ్మకాన్ని శాస్త్రీయముగా తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఇదే శాస్త్రీయమైతే పైన చెప్పినది జరగడం నిజమైతే ప్రభుత్వం వారే ఈ విషయంగా ప్రజలకు అవగాహన కలిగించేవారు.

సమాజంలో ఇంకొక నమ్మకము కూడా ప్రబలి వర్ధిల్లుతున్నది. అదే ముగ్గురు వెళ్ళడం. ముగ్గురు వెళ్ళితే పనులు కావా ! దీనికి ఏ విధమైన శాస్త్రీయత ఉంది ? హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం 3 సంఖ్యను త్రిమూర్తుల క్రింద తీసుకుంటారు. మరి త్రిమూర్తులంటే మహాశక్తిమంతులు. మహా విష్ణువు, పరమేశ్వరుడు, బ్రహ్మదేవుడు. కలసిన వారే త్రిమూర్తులు కదా. మరి ఎందుకు ముగ్గురు వెళ్ళితే పనులు కావు అంటారు ? పూర్వ కాలంలో ఎవరికో ఒకరికి కొన్నిసార్లు ముగ్గురు వెళ్ళినప్పుడు పనులు జరుగకపోయి ఉండవచ్చు. ఈ విషయాన్ని ఇతరులకు తెలిపి ఉండవచ్చు. ముగ్గురు వెళ్ళితే పని జరుగదు అని, సరి సంఖ్యలో వెళ్ళింటే పని జరిగిందని తెలిపి ఉండవచ్చు. ఇంకేం బడబాగ్నిలా ఈ నమ్మకము ప్రబలి అందరికీ తగులుకు చచ్చింది. ఇదే నిజమైతే రోడ్లమీద అంతనూ ముగ్గురు వెళ్ళవద్దని పోస్టర్లు ఉండవా ! దీనికి ఏ మాత్రమైనా శాస్త్రీయత ఉందా ? శాస్త్రీయత లేనప్పుడు, నిరూపించలేనప్పుడు అది శాస్త్రీయత కిందకు రాదు. శాస్త్రీయత కిందకు రానప్పుడు పదిమందికీ బలంగా తెలపడానికి వీలుకాదు. ఆచరించమని చెప్పడానికి వాదులాడుకోవలసి వస్తుంది.

ఇప్పుడు వాస్తు ఓ మూఢనమ్మకమా లేక శాస్త్రీయమా ? ఈ విషయంగా మనం కాస్త సంభాషించుకుందాము. కాసేపు వాస్తు ఓ మూఢ నమ్మకము కింద తీసుకుందాము. ఇదే విషయంగా ఒక పదివేల మందితో మాట్లాడి చూడండి. ఒకవేళ ఎక్కువ శాతం మూఢ నమ్మకం కిందనే వస్తే వాస్తు ఓ మూఢ నమ్మకం అనే విషయానికి కాస్త బలం పెరిగినట్లే. ఈనాడు ఏ నిర్మాణము తీసుకున్నా వాస్తురీత్యా నిర్మించుకుంటున్నారు. కాస్త ఆగండి, మీ అనుమానం నాకు అర్థమైంది. మరి వాస్తు శాస్త్రీయమైనప్పుడు మరి ప్రభుత్వం ఎందుకు ఈ విషయమై ప్రజలకు సిఫార్సు చేయలేకపోతోంది. ప్రభుత్వంలోని భాగమైన చాలా మంది ప్రభుత్వాధికారులు తమ స్వంత ఇళ్ళకు వేలకు వేలు పోసి వాస్తు సిద్ధాంతులను పిలిపించుకొని తమ నిర్మాణాలను, గృహాలను సరిచేయించుకుంటున్నారు. అదే ప్రభుత్వభవనాల విషయం వచ్చేటప్పటికి శనగలు తిని చేయి కడుక్కునే విధానంగా పట్టిపట్టనట్లుగా, అంటీ అంటనట్లుగా దూరదూరంగా ఉంటారు.

అందుకే ఈనాడు ఎన్నో ప్రభుత్వ శాఖలు ప్రజలను మెప్పించలేక పోతున్నది. సరైన న్యాయం చేయలేక పోతున్నాయి. అవినీతి రాజ్యం ఏలుతోంది. లంచ గొండితనం ప్రబలిపోతోంది. కొందరు శాఖాధిపతులు

ఆర్థికపరంగా బలుస్తు న్నారు. అదేప్రభుత్వ శాఖలు నాశనమవుతున్నాయి, చెడ్డపేరు తెచ్చుకుంటున్నాయి. ఉదాహరణకు చెప్పుకుంటే చాలా ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. అయితే బహిరంగంగా బయటకు కాగితంమీద తెలుపుకోలేని దుస్థితిలో ఉన్నాము. నాకే కొన్ని ఉదా హరణలు జరిగినాయి. పెద్ద పెద్ద అధికారులు తమ ఇళ్ళకు వాస్తు చూపించు కున్నారు. నాకున్న సహజమైన దేశభక్తి దృష్ట్యా మీ ఆఫీసులకు కూడా వాస్తు చూస్తానని తెలిపినాను. ఎందరో విసుక్కున్నారు. కొద్ది రోజులుంటాం తరువాత వెళ్ళిపోతాము. ఈ ఆఫీసుల గురించి మాకెందుకు అని అన్నవారున్నారు.

వాస్తురీత్యా మనదేశాన్ని పరిశీలన చేస్తే అప్పులు మనలను అంత త్వరగా వదలవు. రాజకీయాలు భ్రష్టుపడతాయి. నాయకులు అనేక నిందలు మోస్తారు. సంస్కృతి దెబ్బ తింటుంది. మత కలహాలు ప్రబలుతాయి. ప్రజలకు నాయకులపై విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఎక్కువ. అనేక రీతులుగా ప్రకృతి విలయాలు సంభవించే అవకాశాలు మెండు. అతివృష్టి, అనావృష్టి ఎక్కువగా గోచరిస్తాయి. ఆర్థికంగా లేచి నిలబడాలనుకున్నంతలేనే కిందపడే అవకాశాలు ఎక్కువ. ప్రస్తుతం మన దేశ పరిస్థితి ఏమిటి ? పైన చెప్పుకున్న వాటిలో కొన్నైనా జరిగాయో లేదో మీ ఆలోచనకే వదిలివేస్తున్నాను.

వాస్తు నిరూపింపబడలేకపోయినట్లయితే ఇంతమంది ఎందుకు పాటిస్తారు. దేశ విదేశాలలో ఎందుకు పాటిస్తున్నారు. వాస్తు పాటించిన ప్రైవేటు సంస్థలు ఎంత అభివృద్ధిని సాధించాయో మీ అందరికీ ఎరుకే. ప్రత్యేకించి నాద్వారా మీరు తెలసుకోవలసిన అవసరం లేకపోవచ్చు. మన దేశమే కాదు, ఎన్నో విషయాలను వాస్తు పరంగా పరిశీలన చేస్తే ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. ఉత్తరంలో బరువులు ఉండడం మంచిది కాదు. ఆర్థిక పతనానికి ఇదొక ముఖ్యకారణం నైఋతిలో బరువులు అనేక విధాలా శుభములు కలిగిస్తాయి. మనదేశానికి హిమాలయాలు ఉత్తరంలో ఉండడం, ఈ హిమాలయాలే చైనాకు నైఋతి కావడం, చూశారా విచిత్రం ! ఎన్నింటిలోనో మా అంత గొప్పవాళ్ళు లేరు అనే అమెరికా వాళ్ళను సైతం చైనీయులు వారి తెలివి తేటల ద్వారా కనిపెట్టిన కొత్త వస్తువుల ద్వారా రాత్రిళ్ళు నిద్దర్లు లేకుండా చేస్తున్నారు.

భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత కూడా లేని జపాన్ దేశస్థులు ఈనాడు ఎంత అభివృద్ధి చెందారో మనందరికీ ఎరుకైన విషయమే. ప్రపంచాన్ని సాంకేతిక నైపుణ్యంతో ఆశ్చర్యచకితుల్ని చేస్తున్నారు. సూర్యుడు ఉదయించిన తక్షణము మొదటిగా సూర్య కిరణాలు జపాన్ దేశం మీద పడుతున్నాయి. ఆ తరువాత అవి ప్రసారమవుతూ మిగతా దేశాల మీద ప్రసరిస్తున్నాయి. ఏ స్థలం మీద అయితే మొదటిగా సూర్య కిరణాలు పడతాయో అక్కడ అభివృద్ధి తథ్యం. కావుననే ఈశాన్య భాగం గృహస్థులు ఇతరుల కన్ననూ అభివృద్ధి స్థానంలో ఉంటారు. సూర్య కిరణాలు మొదటిగా ఈశాన్యం భాగం పైననే పడతాయి. అంతవరకూ ఎందుకు కొన్ని వేల సంవత్సరాల క్రితం నుండే మన భారతీయులు సూర్యుడు ఉదయించక పూర్వమే సూర్య నమస్కారాలు చేసుకుంటూ సూర్య భగవానుని తొలి కిరణం పడిన తక్షణం అర్ఘ్యం వదులుతూ కొలుస్తున్నారు. శాస్త్రీయంగా సూర్య భగవానుని ఉషా కిరణాలు చాలా శుభకరమని సైన్సు, శాస్త్రజ్ఞులు చెప్పడం లేదా. ఇతరుల కన్నా సూర్య నమస్కారాలు చేసిన వారు ఎక్కువ జ్ఞానమును కలిగి ఉండడం మనం గమనిస్తూనే ఉన్నాము. విద్యలో వీరు అధిపతులు అవుతున్నారు. సూర్య కిరణాల గురించి ఇంకొక ఉదాహరణ కూడా. పాలు తాగే పిల్లలను సూర్యోదయాత్ సూర్య కిరణాలు వారిపై పడేలాగ పెద్దలు పిల్లలను బయటకు తీసుకువచ్చి ఎత్తుకొని కాసేపు అయ్యాక లోనికి వెళ్తారు. కారణం సూర్య కిరణాల శక్తిని పిల్లలకు అందించాలని.

కావుననే ఈశాన్య భాగంకు ఇంత విలువిస్తూ ఉన్నాము. ఈశాన్యములో ఎక్కువ భాగం ఖాళీ ఉంటే సూర్య కిరణాలు బాగా పడతాయి. వారికి అభివృద్ధి కూడా ఎక్కువగా ఉంటుంది. ఏ వీధి గృహం వారైనా ఈశాన్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఇప్పుడు ఈశాన్య విషయం శాస్త్రీయంగా ఋజువైనది. ఇక మిగిలిన ద్వారములు, ఎత్తు పల్లాలు, బరువులు, పల్లములు అన్నిటికీ శాస్త్రీయత ఉంది. వాటి గురించి వ్రాస్తూ పోతే ఈ పుస్తకం సరిపోదు. అందుకే తక్కువ ఉదాహరణలతో ఎక్కువ అర్థం వచ్చేలాగ శాస్త్రీయతను తెలపడమైనది.

## వాస్తు ఎవరికి పని చేస్తుంది !

సూర్యకిరణాలు ఎవరి మీద పడతాయి, ఎవరి మీద పడవు? పై ప్రశ్నకు ఇది సరైన సమాధానం. వీరని, వారని, ధనవంతులని, బీదలని, భారతీయులని, విదేశీయులని, మంచివారని, చెడ్డవారని, పిల్లలని, పెద్దలని, ఆడవారని, మగవారని ఇలాంటి భేదభావాలు వాస్తుకు లేవు. ఇది నిరూపించ బడిన ఒక శాస్త్రం. అందుకే విశ్వజననీయమైనది. ఎందరికో ప్రీతికరమైనది. ఎక్కువ జనులచే పాటింపబడుచున్నది. వేనవేల రెట్లుగా కీర్తింపబడుచున్నది. వాస్తుకు ఎవరిపై పనిచేయాలి, ఎవరిపై పని చేయకూడదు అనే జ్ఞానం లేదు. నీడ ఎలా అయితే మనిషిని అంటిపెట్టుకొని ఉంటుందో అలాగే వాస్తు కూడా నిర్మాణాలను అంటిపెట్టుకొని ఉంటుంది. అయితే ఇక్కడ ఒక విషయం కాస్త ఆలోచించవలసి ఉంటుంది. అదియే సమయము. కొన్ని ప్రదేశాలలో త్వరగా ప్రభావం చూపిస్తుంది. కొన్ని ప్రాంతాలలో కాస్త ఆలస్యంగా ప్రభావం చూపిస్తుంది. ఇది పరిసర వాస్తుపై ఆధారపడి ఉంటుంది. పరిసరాల వాస్తు అంటే ఏమిటి? ఈ విషయం గురించి ముందు పేజీలలో చక్కగా తెలుసుకుందాం. వాస్తు అనేది మనిషి కాదు. మనస్సు అనేది అసలుకు లేదు. ఇది కంటికి కనిపించదు, గాలిలాగా. కంటికి కనిపించని గాలి లేదు అని అంటే, వాస్తు కూడా లేనట్లే. కనిపించ నంత మాత్రాన లేదు అనుకోవడం సరైన విధానం కాదు. వాస్తు ప్రభావం ప్రతి నిర్మాణం మీద అందులో నివశించువారి మీద తప్పకుండా ఉంటుంది. మనిషి రోగానికి వైద్యుడెలాగో స్థల రోగానికి వాస్తు అలాగ.

## పంచభూతాలు అంటే ఏమిటి

పంచభూతాలు అనగా ఐదు శక్తుల కలయిక. ఐదు శక్తులు అంటే ఏమిటి? 1. గాలి (వాయువు), 2. నీరు, 3. భూమి (పృథ్వి), 4. ఆకాశము (గగనతలము), 5. అగ్ని.

**1. గాలి (వాయువు) గురించి మాట్లాడుకుందాం :-** ఒక్క నిముషం ఐనా గాలిలేని జీవితాన్ని ఊహించగలమా? గాలి అంటే ప్రాణవాయువు. ఈ వాయువు లేనిదే మన జీవితం సాగడం అసాధ్యం. ఏ ప్రాణి కూడా గాలి పీల్చకుండా బ్రతకజాలదు. సముద్రం అడుగున కొన్ని చేపలు గాలి పీల్చకుండానే బ్రతుకుతాయని గాలి పీల్చని జీవులు ప్రపంచంలో ఉన్నాయని కొందరు శాస్త్రజ్ఞులు ముందుగా తెలుసుకొని విజయకేతనం ఎగురవేశారు. అయితే పరిశోధనలు జరుగగా నీటియందలి ప్రాణవాయువును పీల్చుకొని చేపలు బ్రతుకుతున్నాయని తరువాత తెలుసుకున్నారు. ఇక వారికి నోట మాట రాలేదు. ఒక్కటి మాత్రం సత్యం. ప్రాణవాయువు లేనిదే ఏ ప్రాణి కూడా బ్రతుకజాలదు. గాలికి అంతటి శక్తి ఉంది. ఈ గాలి వీచే విధానమును ఓ పద్ధతి ప్రకారముగా కట్టడి చేసుకుంటూ ఇంటిలోనికి వచ్చే విధంగా జరిగిన ఏర్పాటునే

వాస్తులో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఒక భాగం. అందుకే ఈశాన్య భాగములో వాకిలి (ద్వారము) ఏర్పాటు చేసుకుంటాం. ఈశాన్య భాగం ద్వారా గృహంలోపలికి వచ్చే గాలి మంచి ఆరోగ్యాన్ని కలుగుజేస్తుంది. తూర్పు, ఉత్తరములలో కూడా వాకిళ్ళు (ద్వారములు), కిటికీలు ఉంచడం దీనిలో ఒక భాగమే.

**2. ఇక నీటి గురించి మాట్లాడుకుందాం :-** నీరు ప్రాణం, త్రాగడానికి, ఆహారం చేసుకోవడానికి, శుభ్రపరచుకోవడానికి, ఇతరత్రా విషయాలకు నీరు మనకు తప్పనిసరిగా అందుబాటులో ఉండవలసినదే. హైడ్రోజన్, ఆక్సిజన్ కలయికయే నీరు. ఆక్సిజన్ కాస్త తక్కువగా, హైడ్రోజన్ ఎక్కువగా కలిసి అనగా ఆక్సిజన్ 1 పాళ్ళు హైడ్రోజన్ 2 పాళ్ళు కలయికయే నీరు. ఈ నీటి పారుదల, గృహం నందు ఈ నీరు లభించే స్థానాన్ని నిర్ణయించడం వాస్తులో ఓ భాగం. ఉదాహరణకు ఈశాన్య భాగంలో బావి.

**3. భూమి గురించి తెలుసుకుందాం :-** భూమి పుట్టి ఎన్ని సంవత్సారా లయ్యింది ? భూమికి పుట్టుక, చావు అనేవి ఉన్నాయా ? శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం దాదాపుగా 400 కోట్ల సంవత్సరాల పైబడి భూమి ఏర్పడినదని అంచనా వేశారు. సూర్య గ్రహం తరువాత మూడవ గ్రహమే భూమి. ఒక పెద్ద అయస్కాంత క్షేత్రమే భూమి అని చెప్పుకోవచ్చు. అయస్కాంత క్షేత్రము అన్న తరువాత రెండు ధృవములు తప్పనిసరి. ఒకటి ఉత్తరము ఇంకొకటి దక్షిణము. అయస్కాంతంలోని ఒక భాగము తప్పని సరిగా ఉత్తరాన్ని చూపిస్తుంది. మిగిలిన భాగము గతిలేక దక్షిణ భాగాన్ని చూపిస్తుంది, చూపించి తీరాలి.మీఅనుమానం నివృత్తి చేసుకోవా లంటే ఒక అయస్కాంతాన్ని దారానికి కట్టి ఒక చెక్కకు వేలాడదీసి చూడండి. తప్పనిసరిగా ఉత్తర దక్షిణాలుగానే అయస్కాంతం తిరుగుతుంది. ఉత్తర భాగానికి ఒక గుర్తు వేసుకోండి. తిరిగి అయస్కాంతాన్నితిప్పి ప్రయత్నంచేయండి. తిరగగా తిరగగా కాసేపు అయిన తరువాత అయస్కాంతం ఆగుతుంది. అప్పుడు మీరు పెట్టిన గుర్తు భాగం ఉత్తరానికే ఉంటుంది. దీని వల్లనే ఉత్తర దిక్కుగా తల పెట్టి నిద్రించవద్దని పెద్దలు, శాస్త్రజ్ఞులు, డాక్టర్లు చెప్పడం మీరు వినే ఉంటారు. **వాస్తులో భూమి పాత్ర :-** ఒక్క మాటలో చెప్పాలంటే భూమి లేనిదే వాస్తు ఎక్కడిది? భూమిలేకుండా వాస్తు అనేది లేదు. ఒకవేళ ఉందని ఎవరైనా చెప్పినా అది పూర్తిగా అబద్ధం.అందుకే తిరిగే వాహనాలకు, రైళ్ళు, విమానాలకు, ఓడలకు వాస్తు లేదు. సంచరించే ఏ వాహనానికి వాస్తు లేదు. అనగా వాస్తురీత్యా ఒక బస్సును (ఏ వాహనాన్నైనా) తయారుచేసుకోలేము. ఈ విషయం మీకు చెప్పుతుండగా నాకు ఒక మాట గుర్తొస్తున్నది. బీదర్‌లోని ఒక పెద్ద మనిషి నాకు ఫోన్ చేసి సిద్ధాంతి గారు బస్సుకు బాడీ కట్టించుకుంటున్నాను, (సీట్లు, టాపు) దయచేసి వాస్తురీత్యా ఎలా నిర్మించుకోవాలో ప్లాను ఇవ్వగలరా అని అడగడం జరిగింది. నేను ఎంత మొత్తుకు చెప్పినా నీకు వాస్తు చూడడం సరిగా రాదని, ఇంకొక వాస్తు సిద్ధాంతి ద్వారా బస్సుకు వాస్తు చూపించుకుంటానని, బోడి నీవు ఒక్కడేనా కర్ణాటకలో వాస్తు సిద్ధాంతివని ఫోను పెట్టేయడం జరిగింది. ఇదే పెద్దమనిషి 15 రోజుల తరువాత నాకు తిరిగి ఫోన్ చేసి వాస్తురీత్యా బస్సు నిర్మాణం జరిగింది, నీకన్నా ఎందరో వాస్తు సిద్ధాంతులు కర్ణాటకలో ఉన్నారని తెలిపినాడు. అందుకు ప్రతిగా ఆ బస్సుకు వాస్తు ప్లాను ఇచ్చిన వాస్తు శాస్త్రజ్ఞుడిని పరిచయంచేస్తే దండేసి దండం పెట్టుకుంటానని నేను సవినయంగా విన్నవించు కోవడం జరిగింది. ఒంటికాలి కొంగ మూర్ఖుడంటే ఏదో పూర్వకాలంలోనే ఉన్నారని అనుకొనింటిని. ఈ కాలంలో కూడా ఒంటికాలి కొంగ మూర్ఖులు సంచరించడం, అప్పుడప్పుడు ఇలా వాస్తు శాస్త్రజ్ఞులను నిద్దర్లు లేకుండా మెదడులు కొరుక్కుతినడం, పిచ్చాసుపత్రుల అడ్రసులు దగ్గర పెట్టుకొనేట్లు చేయడం వీరి గొప్పతనం. అయితే ఓ బాధాకరమైన విషయం ఏమిటంటే ఇటువంటి

అమాయకులను మోసగించి ధనాన్ని సంపాదించుకొనే వాస్తుశాస్త్రజ్ఞులు ఉన్నారంటే నమ్మబుద్ధి కావడం లేదు. కాబట్టి చదువరులు నిజాయితీ విజ్ఞత పద్ధతులకు కట్టుబడిన మంచి పేరు, గొప్ప అనుభవం గడించిన వాస్తు శాస్త్రవేత్త చేత మాత్రమే మీ గృహాన్ని పరిశీలింప చేయించుకోండి.

**4. ఆకాశము :-** ఈ సృష్టికి మొత్తం ఆకాశమే సాక్షీభూతము. ఆకాశము క్రిందనే సమస్తమూ ఉన్నాయి. నవగ్రహాలు, ఇతర పాలపుంతలు, అనేక లక్షల కోట్ల నక్షత్రాలు దాగి ఉన్నాయి. ఆకాశము దైవరూపమే. మహాశక్తికి ప్రత్యక్ష సాక్ష్యము. పంచ భూతాలలో ఓ ప్రాముఖ్యత కలిగిన భాగమే ఆకాశము. వాస్తులో ఆకాశ ప్రాముఖ్యత. ఒక్క మాటలో చెప్పాలంటే భూమి లేనిదే వాస్తు లేదు. ఈ భూమి ఉండేదే ఆకాశం క్రింద.

**5. అగ్ని గురించి కొంచెం తెలుసుకుందాం :-** సూర్యుడు, నిప్పు, తేజము, వెలుగు అని అగ్ని గురించి వివిధ విధాలుగా విశదీకరించుకోవచ్చు. సూర్యుడు లేనిదే మనం లేము. ఋతువులు ఉండవు, వర్షాలు ఉండవు. వేడి ఉండదు. అతి శీతలమై ప్రాణి అనేది ఉండదు. అన్నిటికన్నా ముఖ్యం వెలుగు అసలుకే ఉండదు. వెలుగు లేనిది, నిప్పు లేనిది ఏం బ్రతుకు ? మన కంటికి కనిపించే దైవంలో ఓ భాగం ఈ అగ్ని. హిందూసంప్రదాయం ప్రకారం పెళ్ళైనవారిచే తప్పనిసరిగా అగ్నిచుట్టూ ప్రదక్షిణం చేయిస్తారు. పంచభూతాలలో ఓ ప్రముఖమైనస్థానాన్ని ఈ అగ్ని ఆక్రమించుకొని ఉంది. అగ్నివల్ల మంచి జరుగు తుంది, చెడూ జరుగుతుంది. మనం వాడుకునే విధానం బట్టి ఈ మార్పులు ఉంటాయి. చలికాలంలో చల్లగా ఉంటుందని నిప్పురాజేసుకుని వేడిని పొందుతాము. ఇంకాస్త వేడి కావాలంటే నిప్పును ఇంకొంచెం ఎక్కువగా వెలిగించుకుంటాము. అంతేగాని మెదడు తినే పిచ్చోళ్ళలా నిప్పు మీద కూర్చోముకదా! వాస్తులో అగ్నికి ప్రాముఖ్యత. గృహములో అగ్నికి ఆగ్నేయ భాగాన్ని కేటాయించడం జరిగినది. ఆగ్నేయ భాగంలో అగ్ని ఉన్నప్పుడు ఆ ఇంట ఆరోగ్యం బాగుండి తిన్నది చక్కగా అరిగి మనసు కులాసాగా ఉంటుంది. ఇదే ఆగ్నేయ భాగం చెడితే ఇంట స్త్రీలపైన, సంతానంలోని ఓ సంఖ్యపైన ప్రభావాన్ని చూపిస్తుంది. హోం మినిష్టర్ బాగోలేకపోతే మన బ్రతుకు గోవిందా! మన హోం మినిష్టర్, మన ఇంటి స్త్రీలే కదా! ఎక్కడ చెడినా ఇంట చెడకూడదు. బయట ఎన్ని వ్యవహారాలున్నా ఇంట మాత్రం మనఃప్రశాంతత ఉండవలసినదే. మనశ్శాంతి లేనివారు ఏం సాధించ గలరు? కోటీశ్వరులైనా బికారులకిందే లెక్క. చిన్నపని విషయంలో కూడా మనశ్శాంతి లేనివారు చాలా పొరపాట్లు చేస్తారు. అదే మనశ్శాంతి వున్నవారు పెద్దపనులనైనా అవలీలగా చేసుకోగలరు. ఈ విషయాలు మీ అనుభవంలో కూడా గమనించేవుంటారు. ఇక ఇంతకుమించి ఎక్కువగా పంచభూతాల గురించి తెలుసుకోవాలను కోవడం విషయరీత్యా అవసరంలేదని నా భావన. మీరు ఈ పంచభూతాల గురించి చదివారుగా! దైవ శక్తులలోని ఒక భాగాన్ని మీరు తెలుసుకున్నట్లే. మీకు శుభమగుగాక.


వీధిపోట్లు కలుగజేసే శుభ, అశుభ పరిణామాల గురించి ప్రత్యేకంగా తెలుసుకోవలసిన అవసరం కలదు. ఈ వీధిపోట్లపై మాత్రమే సమగ్రంగా తెలియజేస్తూ ఒక పుస్తకం విడుదలైనది. *e-book* కూడా సిద్ధమైనది. ఇక కొనడం మీదే ఆలస్యం. ఎంత మాత్రం ఊహించని అత్యంత తక్కువ వెలకే **"వీధిపోట్లు – ఫలితములు"** *e-book* లభిస్తున్నది. *Introducery Offer* గా అతి తక్కువ ధరకు లభిస్తున్న *e-book* ను ఆలస్యం చేయక ఇప్పుడే కొనండి. ప్రింటెడ్ పుస్తకం సాగిస్తున్న అమ్మకాల వెల్లువ ఊహించలేనిది.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

## వాస్తు శాస్త్ర పురాణం, వాస్తు పురుషుడు, పుట్టుపూర్వోత్తరాలు

పూర్వ కాలంలో అంధకాసురడనే రాక్షసుడు ముల్లోకాల వాసులను ముప్పు తిప్పలు పెట్టుచుండెను. అప్పుడు లోక సంరక్షణార్థం పరమేశ్వరుడు ఆ రాక్షసునితో యుద్ధం చేశాడు. ఆ సమయంలో శివుని లలాటం నుండి రాలిన ఒక చెమట బిందువు భూమిపై పడి దాని నుండి భయంకరమైన కరాళవదనంతో ఒక గొప్ప భూతం ఉద్భవించి క్రమ క్రమంగా భూమి, ఆకాశాలను ఆవరించసాగింది. ఆ మహాభూతాన్ని చూసిన ఇంద్రాది దేవతలు భయభ్రాంతులయ్యారు. బ్రహ్మదేవుని శరణువేడారు. సర్వలోక పితామహుడు అయిన బ్రహ్మ, దేవతలను ఊరడించి 'ఆ భూతమును అధోముఖంగా భూమి యందు పడవేసే విధానం చెప్పాడు. బ్రహ్మదేవుని ఆనతి ప్రకారం దేవతలందరూ ఏకమై ఆ భూతమును పట్టి అధోముఖంగా క్రిందకు పడవేశారు.

ఆ భూతం భూమిపై ఈశాన్య కోణమున శిరస్సు, నైఋతి కోణమున పాదములు, వాయువ్య, ఆగ్నేయ కోణాలందు బాహువులు వుండునట్లు అధోముఖంగా భూమిపై పడింది. అది తిరిగి లేవకుండా దేవతలు దానిపై ఈ విధంగా కూర్చున్నారు.

| | | |
|---|---|---|
| శిరస్సున | - | శిఖి (ఈశ) |
| దక్షిణ నేత్రమున | - | పర్జన్య |
| వామనేత్రమున | - | దితి |
| దక్షిణ శోత్రమున | - | జయంత |
| వామ శోత్రమున | - | జయంత |
| ఉరస్సున (వక్షమున) | - | ఇంద్ర, అపవత్స, అప, సర్ప |
| దక్షిణ స్తనము | - | అర్యమా |
| వామ స్తనమున | - | పృథ్వీధర |
| దక్షిణ భుజమున | - | ఆదిత్య |
| వామ భుజమున | - | సోమ |
| దక్షిణ బాహువున | - | సత్య, భృశ, ఆకాశ, అగ్ని, పూషా |
| వామ బాహువున | - | పాప యక్ష, రోగ, నాగ, ముఖ్య, భల్లాట |
| దక్షిణ పార్శ్వకామున | - | వితధి, గృహక్షత |
| వామ పార్శ్వకామున | - | అసుర, శేష |
| ఉదరమున | - | వివస్వాన్, మిత్ర |
| దక్షిణ ఊరువున | - | యమ |
| వామ ఊరువున | - | వరుణ |
| గుహ్యమున | - | ఇంద్ర జయ |
| దక్షిణ జంఘమున | - | గంధర్వ |
| వామ జంఘమున | - | పుష్పదంత |
| దక్షిణ జానువున | - | భృంగరాజ |

| | | |
|---|---|---|
| వామ జానువున | - | సుగ్రీవ |
| దక్షిణ స్ఫిచి | - | మృగబు |
| వామ స్ఫిచి | - | దౌవారిక |
| పాదముల యందు | - | పితృగణము |

ఇంతమంది దేవతల తేజస్సముదాయంతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న ఆ భూతాకార అద్భుతాన్ని తిలకించిన బ్రహ్మదేవుడు దాన్నే 'వాస్తు పురుషుడు' గా సృష్టిగావించాడు.

భాద్రపద బహుళ తదియ, మంగళవారం, కృత్తికా నక్షత్రము, వ్యతీపాత యోగము, భద్రనా కరణము గుళకతో కూడిన కాలంలో ఆ వాస్తు పురుషుడు జన్మించాడు. ఏ అపకారం చేయని నాపై అధిష్ఠించి ఈ దేవతలు పీడించుచున్నారు. వీరి నుండి నన్ను కాపాడమని వాస్తు పురుషుడు బ్రహ్మదేవుణ్ణి వేడుకున్నాడు.

అప్పుడు బ్రహ్మదేవుడు సంతోషించి "వాస్తుపురుషా ! గృహములు నిర్మించునప్పుడు, త్రివిధమయిన గృహ ప్రవేశ సమయములందు, గ్రామ, నగర, పట్టణ, దుర్గ, దేవాలయ, జలాశయ, ఉద్యానవన నిర్మాణ సమయములందు ముందుగా నిన్నే పూజిస్తారు. అలా పూజించని వారికి దరిద్రముతో పాటు అడుగడుగునా విఘ్నములు చివరకు మృత్యువు కూడా సంభవించు" నని వాస్తు పురుషునికి వరమిచ్చాడు.

అంతేగాక వాస్తు పురుషుని పై అష్టదిక్కులలో వున్న దేవతలు తృప్తి పొందు విధంగా ఆయా స్థలాలలో నివసించే దేవతలు వారి వారి విధులు నిర్వహించుట వలన గృహస్థులకు సర్వ సుఖములు, సత్ఫలితులు కలుగునట్లు ఆశీర్వదించాడు.

బ్రహ్మదేవుని ఆశీస్సుల ప్రకారము : ఈశాన్యమున - ఈశ్వరుడు (ఈశ), ఆగ్నేయమున - అగ్ని, నైఋతిన - నిరృతి, వాయువ్యమున - వాయువు, తూర్పున - ఆదిత్యుడు, దక్షిణమున - యముడు, పశ్చిమమున - వరుణుడు, ఉత్తరమున - కుబేరుడు (సోమ). అష్ట దిక్కులలో అధిష్ఠించిన ఈ దేవతలు తృప్తి చెందే విధంగా నిర్మణక్రమం ఉంటే ఆ గృహంలో నివసించే వాళ్ళు సర్వసుఖ సంపదలను పొందుతారు. ఇదీ వాస్తు - పురాణం.

ఈశాన్యములో పూజలు, పవిత్ర కార్యములు, ఆగ్నేయమున అగ్నిదేవునికి సంబంధించిన వంటావార్పు, నైఋతిన ఆయుధ సామగ్రి, వాయువ్యమున స్వతంత్ర్యా భిలాష చిహ్నములు, తూర్పున ఆదిత్యునికి ప్రీతికరమైన పనులు, యమస్థానమైన దక్షిణము శిరస్సు ఉంచి నిద్రించుట, కుబేర స్థానమైన ఉత్తరాన్ని దర్శిస్తూ మేలుకొనుట, వరుణ స్థానమైన పశ్చిమాన పాడిపశువులను పెంచుట మొదలైన విధులు ఆయా దిక్కుల్లో ఉన్న దేవతలకు తృప్తిని కలిగిస్తాయి. ఈ సారాంశాన్ని 'వాస్తుశాస్త్రం' నియమాలు మనకు వెళ్ళడిస్తాయి.

గృహనిర్మాణాలు చాలా రకాలు. వీటిలో మనుష్యోపయుక్తములు, పశువులకు సంబంధించిన నిర్మాణాలు, పక్షులకు సంబంధించిన నిర్మాణాలు, దేవతలకు సంబంధించిన నిర్మాణాలు ఇలాగ అనేక విధాలుగా ఉన్నాయి. వాస్తు శాస్త్ర కర్తలు నిర్మాణాలను ముఖ్యంగా 4 భాగాలుగా విభజించారు. 1) సాధారణ మనుష్య నివాసములు 2) ప్రభు నిర్మాణములు 3) దేవతా నిర్మాణములు 4) సర్వ సాధారణ ప్రజోపయోగ నిర్మాణాలు. సామాన్యంగా ప్రతి గృహస్థులకు అవసరమైన సదుపాయములను గురించి మార్పులతో నిర్మాణాలు చెప్పబడియున్నవి.

## పరిసరాల వాస్తు

వాస్తులో పరిసరాల వాస్తుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక్కోసారి గృహము వాస్తురీత్యా నిర్మించుకున్నను, పరిసరాల వాస్తు సరైనదిగా లేనట్లయితే ఆ గృహమునందలి నివసించువారు ఉత్తమ ఫలితాలు పొందడం కష్టము. ఈ పరిసరాలవాస్తు ఎంతో అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతి మాత్రం చక్కగా తెలుపగలడు. నా అనుభవములో పరిసరాల వాస్తు సరిగా లేకుండా గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించుకున్న గృహముల యందలి యజమానులు దెబ్బతినడం గమనించడమైనది.

పరిసరాల వాస్తు అంటే ఏమిటి ? మన ఇంటి ప్రహారీ తరువాత బయట స్థలముపై ఉన్న శుభ, అశుభ వాస్తు ప్రభావములను పరిసరాల వాస్తు అంటారు. ఒక్క మాటగా చెప్పాలంటే ప్రతి స్థలముపై వాస్తు ప్రభావము ఉంటుంది. దానిని ఆనుకున్న గృహాలపై ఆ ప్రభావము తప్పనిసరిగా ఉంటుంది. ఒకవేళ పరిసరాల వాస్తు అశుభకరంగా ఉన్నప్పుడు మన గృహముయందలి వాస్తు సరిగా లేకపోయినట్లయితే పది సంవత్సరాలలో ఏర్పడే నష్టము ఒక్క సంవత్సరములోనే ఏర్పడుతుంది. అదే పరిసరాల వాస్తు సరిగా లేకుండా మన గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించు కున్నట్లయితే జరుగబోయే నష్టాన్ని ఎంతో ఎక్కువ కాలంపాటు ఆపేశక్తి ఉంటుంది. ఒకవేళ మన గృహమునకు మంచి వాస్తు పట్టు ఉన్నట్లయితే పరిసరాల వాస్తు సరిగా లేకపోయినా నష్టాలను ఆపుతూ లాభాల దిశగా మన గృహము ముందుకు సాగే అవకాశం చాలా ఎక్కువ. ఈ విషయంగా ఇంకా విపులంగా సంపూర్ణంగా సంభాషించుకుందాము. పరిసరాల వాస్తు గురించి తెలుసుకొనే ముందుగా పంచభూతాల గురించి తెలుసుకోవలసి ఉంటుంది. ఈ పంచ భూతాల సమపాళ్ళ సాన్నిహిత్య రూపమే వాస్తు మరియు పరిసర వాస్తు. అంతటి గొప్ప ప్రాధాన్యతను పంచభూతాలు వాస్తు విషయంలో ఆక్రమించాయి. పంచభూతాల సమపాళ్ళ నిర్మాణం లేనిదే వాస్తు, పరిసరవాస్తు లేదు. అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త ఒక గృహమును మరియు గృహ పరిసరాలను గమనించగానే ఆ ఇంటివారి జాతకాన్ని చెప్పే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. భవిష్యత్తులో ఆ ఇంటి వారికి జరుగబోయే పరిణామాలను కూడా చెప్పగలిగే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. పరిసర వాస్తు సరిగా ఉండి గృహ వాస్తు కూడా సరిగా ఉంటే వారికి పట్టిందల్లా బంగారమే. గృహస్తులు ఈ విషయంగా ఒకసారి బాగా ఆలోచించుకుని మంచి పరిజ్ఞానము కలిగిన వాస్తు సిద్ధాంతిద్వారా మీ గృహమును పరిశీలింప జేయించుకుంటే అన్ని విధాలా గృహస్తులు సంతోషంగానూ, మంచి అభివృద్ధిని, ఆనందాన్ని పొందగలరు. వీరి పిల్లలు మంచి అభివృద్ధిలోకి రాగలరు. అందుకే మంచి పరిజ్ఞానము గల వాస్తు సిద్ధాంతి ముందుగా గృహమునకు వచ్చినప్పుడు తన పరిశీలనలలో ముఖ్య భాగంగా పరిసర వాస్తును గమనించడం జరుగుతుంది. చాలామంది వాస్తు శాస్త్రజ్ఞులు గృహ పరిసర వాస్తును గమనించకనే ఇంటి వాస్తును చెప్పడం జరుగుతున్నది. ఇది పూర్తిగా తప్పు. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడకూడదని పెద్దల ఉవాచ. రాత్రిళ్ళు పరిసరాలు వెలుగులేని కారణంగా సరిగా కనిపించవు. కావున ఎన్నో పొరపాట్లు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని కట్టడి చేశారు. ఈ మాట చెప్పితే వినరని, ఓ నమ్మకము మరియు మూఢనమ్మకము కింద రాత్రిళ్ళు వాస్తు చూడరాదనే నిబంధనను ఏర్పరచారు. అందుకే పెద్దల మాట చద్దన్నం మూట అంటారు.

పరిసరవాస్తు గురించి నాకు జరిగిన ఒక అనుభవాన్ని చెప్తాను. మధ్యప్రదేశ్ రాజధాని అయిన భోపాల్ నందు ఒక గృహాన్ని పరిశీలించడం జరిగింది. పెద్దగా వాస్తు బలం ఆ ఇంటికి లేదు. అయితే బృహత్తరంగా ఆ ఇంటి వారు అభివృద్ధి చెందడం జరుగుతున్నది. రాత్రిళ్ళు చూడడం వద్దన్ననూ ఆ ఇంటి బావమరిది నన్ను బలవంతంగా చూడాలని పిలుచుకు వెళ్ళినందువల్ల తప్పనిసరై చూడడం జరిగింది. ఇల్లు పశ్చిమ సింహద్వారం, ఉధృతంగా వారి అభివృద్ధిని చూశాను. ఇంటిని గమనించడం జరిగింది. పరిసరవాస్తు రాత్రిళ్ళు కారణంగా గమనించడానికి వీలులేక పోయింది. ఇక రాత్రంతా సరిగా నిద్రలేదు. ఏ కారణం చేత ఆ ఇంటికి అంత ధనం వస్తోంది. పిల్లలు అంత అభివృద్ధి సాధిస్తున్నారు. కలత నిద్రతో రాత్రి గడిపేశాను. తెల్లవారు ఝామునే ఐదింటికే నిద్ర లేచి నా క్లయింట్ అయిన బావమరిది ఇంటికెళ్ళి, నిద్రలేపి మీ బావ గారింటికి వెళదామని తెలిపినాను. అతను నోరెళ్ళబెట్టుకొని ఆశ్చర్యంగా చూడసాగాడు. ఇంత తెల్లవారు ఝామునే అంత అవసరంగా చూడవలసిన అవసరం ఎందుకు అని అడగడం జరిగింది. గృహాన్ని ఇంకొకసారి గమనించాలని తెలిపినాను. పరిసరవాస్తు గురించి అతని వద్ద ప్రస్తావించలేదు. కారణం చాలామందికి పరిసర వాస్తు తెలియక పోవడమే. కాఫీ కార్యక్రమం అయ్యాక ఆదరా బాదరా వారి బావగారింటికి వెళ్ళడం జరిగింది. వెళ్ళడం వెళ్ళడం కారణాన్ని వెతకసాగాను. తప్పనిసరిగా ఈ ఇంటికి ఈశాన్యం శుభకరంగా ఉండాలి. వెంటనే ఇంటి వెనుక భాగానికి వెళ్ళి గమనించాను మరియు మేడపైకి వెళ్ళాను. ఇంకేముంది ఆశ్చర్యకరంగా ఆ ఇంటికి ఈశాన్య వీధిపోటు ఉన్నది. అంతటితో రాత్రంతా బడిన బాధ, బడలిక, వేదనతీరి ఆనందం ఆక్రమించింది. అందుకే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని ఋషులు శాస్త్రములలో వక్కాణించారు.

## "ఆయం" అంటే ఏమిటి ?

వాస్తు ఆచరణలో "ఆయం" అన్న పదం వినని వారుండరు. అయితే ఈ మధ్య కాలంలో "వాస్తు శాస్త్రం"లో "ఆయం" పద్ధతికి వ్యతిరేకమైన ప్రచారం జరగడం వలన ఆయం పద్ధతికి చాలా మంది స్వస్తి చెప్పారు. ఆయం ఆచరిస్తున్నారంటే వారు సంప్రదాయ వాస్తు శాస్త్రవేత్తలని, ఆచరించని వారు నవీన వాస్తు శాస్త్రవేత్తలని కొందరి భావం. "ఆయం" అసలు పనిచేయదని ఇది వట్టి కల్పితమని కొందరు, ఆయం ఇంటికి ప్రాణం అని మరికొందరు వాదిస్తూ ఉంటారు. ఏది ఆచరించాలో అర్థం కాక గృహస్థులు ఆలోచనలో పడతారు. అసలు 'ఆయంలో రహస్యము ఏమై ఉండవచ్చు', అన్నది మనం తెలుసుకోవాల్సి ఉంది.

ఆయం లెక్కించడంలో గృహం యొక్క పొడవు, వెడల్పులు ప్రధానమైనవి. గృహం ఆయం లెక్కించేటప్పుడు పొడవు, వెడల్పు కొలతలలో బయటి గోడల వెడల్పును కలపాలని, కలపకూడదని, బయటి గోడల వెడల్పులో సగం కొలత కలపాలని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.

గృహం ఆయం లెక్కించేటప్పుడు కొలతలను "గజాల"లో తీసుకొంటారు. పొడవును వెడల్పుతో హెచ్చించగా వచ్చిన లబ్ధాన్ని (సంఖ్యను) 9 సంఖ్యచే హెచ్చించి, వచ్చిన లబ్ధాన్ని 8 సంఖ్యచే భాగించగా వచ్చిన శేషము 1 అయితే ధ్వజాయం, 2 అయితే దూమాయం, 3 అయితే సింహాయం, 4 అయితే శునకాయం, 5 అయితే వృషభాయం, 6 అయితే ఖరాయం, 7 అయితే గజాయం, 8 అయితే కాకాయం అని అంటారు. ఇందులో ధ్వజ, సింహ, వృషభ, గజాయాలు శుభకరమని, మిగిలినవి అశుభకరమని తెలుపడం జరిగింది.

గృహానికి ఆయం లెక్కించాలంటే గృహం తప్పనిసరిగా దీర్ఘచతురస్రంగా లేదా చతురస్రంగా ఉండాలి. ఎందుకంటే ఆయం లెక్కించునప్పుడు గృహం యొక్క తూర్పు గోడ, పడమర గోడ సమ కొలత కలిగి ఉండాలి. అదే విధంగా ఉత్తరం, దక్షిణం గోడల కొలతలు సమంగా ఉండాలి. అంటే ఎదుటెదుటి భుజాల (దిక్కుల) కొలతలు సమంగా ఉండాలి. ఇది వాస్తులో ప్రధాన విషయమని వాస్తు శాస్త్రవేత్తలందరికి తెలిసినదే.

ప్రస్తుత గృహాలలో అందం కోసం, వసతి కోసం కొన్ని దిక్కులను, మూలలను తెంపు చేసి నిర్మించడం జరుగుతోంది. ఈ విధానం భవిష్యత్‌లో అమలు లోకి రాకూడదని ముందు జాగ్రత్తగా "ఆయం" అనే ఒక విధానాన్ని రూపొందించి అందుకుగాను కొన్ని మంచి చెడ్డల ఫలితాలను ఏర్పరచి "ఆయం" పద్ధతిని మన మహర్షులు ఆచరణలోకి తేవడం జరిగి ఉండవచ్చు.

ఈ మధ్యచాలామంది గృహానికి ఎక్కువగా ఈశాన్యం పెంచడానికి అలవాటు పడ్డారు. 'ఆయం' విధానంలో ఏ మూలా పెరుగకుండా, ఎదుటెదుటి దిక్కులు సమకొలతలు కలిగి ఉండి, నైఋతి మూల నుండి ఈశాన్యం వరకు గల కొలత, ఆగ్నేయం నుండి వాయువ్యం వరకు ఉండు కొలత కచ్చితంగా సమంగా ఉండి తీరాలి. కొలతలు పై విధంగా సమంగా ఉన్నప్పుడే ఆయం ఆచరించినట్టు లెక్క. "ఆయం" కచ్చితంగా ఆచరించాలన్న శాస్త్రవేత్తలే ఆయం లెక్కగట్టి ఈశాన్యం పెంచమని చెబుతున్నారు. ఒక్క ఆయం ఆచరించినా ఒరిగేదీ ఏమీ లేదు. "ఆయం" ప్రకారం ఎదుటెదుటి భుజాలు, ఎదుటెదుటి మూలలు సమాన కొలతలు లేకుండా, వాస్తును ఆచరించిన లాభం లేదు. శాస్త్ర ప్రకారం గృహానికి ఒక నూలు మందం తూర్పు, ఉత్తరాలలో ఈశాన్యం పెంచిన చాలును.

కొలతలలో శాస్త్ర వ్యతిరేకత జరగకూడదన్న కచ్చితమైన నిర్ణయంతో "ఆయం" పద్ధతి ఆచరణలో ఉంచడం జరిగింది. దీన్ని కొందరు పని గట్టుకొని తమ విజ్ఞతను చాటుకొంటుంటే, మరికొందరు తమ వాదనకు తిరుగులేదని వాదిస్తారు.

పూర్వం మహర్షులు చెప్పిన విషయాలను బాగా ఆలోచించి, పరిశోధించి ప్రస్తుతం మనం ఎలా ఆచరించాలి అనేది నిర్ణయించి అనేది ఆచరణయోగ్యంగా మార్చాలే గాని, అతి తెలివితో విమర్శించడం, యధాతథంగా, ఆలోచన లేకుండా ఒప్పుకోడం అన్ని సందర్భాలలోను సరైన పద్ధతి కాదని గ్రహించండి.

## వాస్తు దోషాలు

వాస్తు దోషాలనేవి ఈ విధంగా ఉంటాయి. అప్పులు చేయడం, అప్పులు అధికం కావడం, అప్పులు తీర్చడం కోసమై కొత్త అప్పులు చేయడం, జీవిత పర్యంతము సంపాదన చేసినా తీరని అప్పులు, క్రుంగిపోవడాలు, ఆత్మహత్యలు, ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించడం, టెన్షన్లు, మానసిక క్షోభ, తీరని వ్యధ, గలాటాలు, కొట్లాటలు, కుటుంబంలో బేజారెత్తించే కలహాలు, భార్యాభర్తల జగడములు, పిల్లలకు విద్య సరిగా రాకపోవడం, పిల్లలు ఎదగకపోవడం, పిల్లలు పుట్టక పోవడం, మరణించడం లేదా అంగవైకల్య జననం, రోగాలు, వ్యాపారాలు సరిగా జరగక పోవడం, పెట్టుబడిపై కనీస వడ్డీ కూడా గిట్టకపోవడం, మానసిక వ్యాకులత, భాగస్థుల సమస్యలు, వ్యవహారాలు, భయంకరమైన రోగాలు, అనారోగ్యాలు, క్యాన్సరు, ఎయిడ్స్, పక్షవాతం, గుండె పోటు, రక్తహీనత, భయం భయంగా ఉండడం, అవమానాలు, వికారి కావడం, సన్యాసం పుచ్చుకోవడం, పిచ్చి పట్టడం, కాని పనుల కోసం పోరాడటం, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం, తప్పుడు పనులు చేయడం, దొరికి పోవడం, వ్యభిచరించడం,

ఇతర స్త్రీలపై విపరీతమైన కామ ప్రకోపాలు, ఇంటి ఇల్లాలిపై విసుగు - కోపం, అసహ్యం, కుటుంబ సభ్యుల మధ్యలో ఒకరిపై ఒకరు కీడు చేసుకోవాలని తలచడం, దాడులు చేసుకోవడం, చంపుకోవడాలు, హత్య కావింప బడటం, హత్యలు చేయడం.

దొంగతనాలు, అగ్ని ప్రమాదాలు, అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు, చర్మ వ్యాధులు, ఉద్యోగం లభించకపోవడం, విదేశాలకు వెళ్ళాలన్నా వెళ్ళలేక పోవడం, ఇతరత్రా.

**ఆడపిల్లల విషయంలో :** ఇతరులను ప్రేమించడం, లేచిపోవడం, పెళ్ళి అయిన తరువాత పూర్వ ప్రేమికునితో కులకడం, పుట్టింటికి చేరుకోవడం, పుట్టింటి వారికి బరువు కావడం, మెట్టినింట కష్టాలు ఎదుర్కొని, భర్త బలవంతంచే పుట్టినింటివారిని పీడించడం.

పై దోషాలను వాస్తురీత్యా సవరించుకోవచ్చు.

నమ్మండి నమ్మకపోండి, ఇలాంటివి ప్రపంచంలో జరుగుతాయా అనే సంఘటనలు కూడా నా అనుభవములో చూడటమైనది. అక్షర రూపంగా వాటిని వ్రాయలేను. అసహ్య కరమైన సంఘటనలను వ్రాయడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో అక్షర రూపం చేయలేదు. అయితే వారింట వాస్తు దోషాలు సవరించిన తరువాత అటువంటివి భవిష్యత్తులో జరుగకపోవడం నిజంగా వాస్తు గొప్పతనమే. భగవంతుడు మనకిచ్చిన ఈ వాస్తు సవరణల అవకాశానికి మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

రెండవది పరిశోధనలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారాలు సూచించిన వాస్తు శాస్త్రవేత్తలకు కూడా మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. ఈ పరిశోధనలు ఇంతటితో ఆగక బాగా ఎక్కువగా చేసి ప్రజలకు వాటి ఫలములను ఇంతకు ముందులాగే అందించాల్సిందిగా నా హృదయ పూర్వక ప్రార్థన.

ప్రజలకు ఓ ముఖ్య గమనిక ఏమంటే వాస్తు పనిచేస్తుందా లేదా అనే విషయం ప్రక్కన పెట్టి ఏ నిర్మాణమునైనా వాస్తురీత్యా నిర్మించుకోవాలని, తద్వారా అందరూ ఆనందంగా ఉండాలని నా హృదయపూర్వక అభిమతము.

## దిక్కులు ఎలా తెలుసుకోవాలి

వాస్తు శాస్త్రంలో అత్యంత ప్రాధాన్యత సంపాదించుకున్నవి దిక్కులు. దిక్కులు నాలుగు.

1. తూర్పు 2. పడమర 3. ఉత్తరం 4. దక్షిణము

తూర్పును ఎలా కనుక్కోవాలి. ఈ దిక్కులు కనుక్కోవడం చాలా సులభం. సూర్యునికి ఎదురుగా నిలబడండి. మీరు చూస్తున్నది తూర్పు. మీ వీపు భాగము పశ్చిమము లేదా పడమర. మీ ఎడమచేతి భాగము వైపు ఉన్న దిక్కు ఉత్తరం. మీ కుడిచేతి వైపు ఉన్న దిక్కు దక్షిణం. సాధారణంగా ఐదు, ఆరవ తరగతులలోనే పిల్లలకు గురువులు పాఠశాల యందు బోధిస్తారు. కాబట్టి ఈ దిక్కులు కనుక్కోవడం సాధారణంగా అందరికీ తెలిసే ఉంటుంది.

ప్రతి ఒక చిన్న విషయాన్ని వివరముగా చెప్పడానికి కారణమేమంటే వాస్తు గురించి ఏ మాత్రమూ పరిచయం లేనివారు కూడా ఈ పుస్తకం చదివిన తరువాత ఇతర గృహాలకు వాస్తు చూసేంత జ్ఞానమును

కలిగి ఉంటారు. అందువలననే ప్రత్యేకించి వాస్తు తెలియని వారికి మరియు స్త్రీలకు కూడా ప్రతి ఒక్క విషయం అర్థం కావాలనే సంకల్పంతో చిన్న విషయాలను కూడా జాగ్రత్తగా వివరాతి వివరముగా తెలపడమైనది.

## దిక్కులు, వీటి వివరములు

దిక్కుల గురించి దిక్కులను ఎలా కనుక్కోవాలి అనే విషయం ఇంతకు ముందే మనము తెలుసుకున్నాము. సూర్యోదయం సమయంలో సూర్యునికి మనం ఎదురుగా నిలబడి అనగా మనము సూర్యుణ్ణి చూస్తుండాలి. అప్పుడు మనము చూస్తునది తూర్పుదిక్కు. అనగా సూర్యుడుదయించు స్థానాన్ని తూర్పు దిక్కుగా భావించుకోవాలి. మన వీపు భాగాన్ని అనగా మన వెనుక భాగాన్ని పశ్చిమ దిక్కుగా భావించాలి. మన ఎడమచేతివైపు భాగాన్ని ఉత్తర దిక్కు, కుడి చేతి భాగాన్ని దక్షిణ దిక్కుగా భావించాలి.

ఈశాన్య మూల ఉత్తరము మరియు తూర్పు రెండూ కలిసిన ప్రాంతం.

ఆగ్నేయ మూల తూర్పు, దక్షిణ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం.

వాయువ్య మూల ఉత్తర, పశ్చిమ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం.

నైఋతి మూల పశ్చిమ, దక్షిణ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం.

చాలామంది అష్టదిక్కులను (8 దిక్కులు) మాత్రమే గుర్తిస్తారు. అయితే ఇక రెండు దిక్కులు ఉన్నాయి. దశదిశలు అంటారు. అవియే ఆకాశం, క్రింది భాగం భూమి.

ఆకాశం మరియు భూమి ఇవి రెండు దిక్కులు. మొత్తం పది దిక్కులు. **దశదిశలు**. అనగా ఈశాన్యం, తూర్పు, ఆగ్నేయం, దక్షిణం, నైఋతి, పడమర (పశ్చిమం) , వాయువ్యం, ఉత్తరం, భూమి, ఆకాశం.

ఒక్కొక్క దిక్కును మరియు ఒక్కొక్క మూలను ఒక్కొక్క గ్రహము ఆక్రమిస్తుంది. మరియు ఆ గ్రహ ప్రభావము ఆ దిక్కుపై ఉంటుంది. నలు దిక్కులు, నాలుగు మూలలు కలిపి 8, అయితే గ్రహాలు 9. 1 గ్రహం మిగిలిపోవును. అదియే కేతువు. ఇది గురుగ్రహముతో పాటుగా ఈశాన్య భాగమునందు నిలుచును. అందుకే జ్యోతిష శాస్త్రరీత్యా కూడా ఈశాన్యమును పెంచమని తెలుపుతారు. గురువుతోపాటు కేతువు వున్నందువల్ల ఈశాన్యము పెంచవలెనని జ్యోతిష శాస్త్రములో వున్నది.

అలాగే వాస్తు శాస్త్రరీత్యా కూడా ఈశాన్యము తప్పనిసరిగా పెరగడం చాలా మంచిది.


విద్యార్థులు అనగానే మన విద్యా జీవితం గుర్తుకు వస్తుంది. అప్పుడు మనం చేసిన అల్లరి, కష్టపడి చదివిన చదువు, మన తల్లిదండ్రులు మనల్ని ప్రోత్సహించిన విధానము గుర్తుకు రాక తప్పదు. అన్నీ సరే, కానీ ఆనాడు వాస్తు శాస్త్రమును పాటించి విద్యను కొనసాగించి ఉంటే ఎంతటి అద్భుతమైన ఫలితములను పొందేవారము కదా. గతం గతః. ఇక జరుగబోయే భవిష్యత్తు మనకు ముఖ్యము. మనకు వాస్తు శాస్త్రము ఆనాడు అందుబాటులో లేకపోయినా నేడు కనీసం మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అయినా వాస్తు శాస్త్రమును పాటించడం వల్ల వారు అతి గొప్ప విజయాలను పొంది సమాజంలో మనకు గుర్తింపును తీసుకురాగలరు. అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా విద్యార్థుల కోసం వెలువరించిన **"విద్యార్థులు – వాస్తు"** *e-book* ను సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరకు విడుదల చేయడమైనది.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

# వాస్తు జనరల్ పాయింట్స్

ముందుగా గృహము కొనడానికి మీరు ప్రయత్నము చేసినప్పుడు అనుభవజ్ఞుడు అయిన ఓ వాస్తు శాస్త్రవేత్తచే కొనబోయే గృహమును పరిశీలన చేయించుకొని ఆయన సలహాను పాటించినచో మీ జీవనము మధురంగా గడుస్తుంది. మిడిమిడి వాస్తు జ్ఞానము కలిగి ఏ మాత్రము అనుభవము లేని వారిచే కొనబోయే గ్రహమును పరిశీలింపచేయిస్తే అందుగల దోషములను ఆయన పూర్తిగా మీకు తెలుపకుండా చేసినచో జీవితాంతము మీరు ఎన్నో కష్టాలను అనుభవించవలసి వుంటుంది. విజ్ఞులు, బుద్ధిమంతులు, తెలివైనవారు ఎప్పటికి అనుభవజ్ఞుడు అయిన శాస్త్రవేత్త సలహాలను పొంది మాత్రమే గృహాలను కాని, స్థలాలను కాని కొంటారు. అందుకే వారు, వారితదనంతరం వారి పిల్లలు సంతోషంగా వుంటారు.

మీకు అందుబాటులో అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త లేకపోతే మీలాంటి వారిని దృష్టిలో వుంచుకొని సులభతరమైన రీతిలో ఈ వాస్తు జనరల్ పాయింట్స్ గ్రంధమును మీకు అందించడం జరిగినది.

1. మొట్ట మొదటి సూచనగా మీరు కొనబోయే గృహమునకు ఈశాన్యము త్రెంపు లేకుండా చూసుకోవాలి.
2. గృహమునకు ఈశాన్య భాగంలో మెట్లు, దిబ్బలు, భారీ భవంతులు, సెల్ ఫోన్ టవర్లు తదితరములు లేకుండా చూసుకోండి. ఈశాన్యములో తొలగించుకోవడానికి వీలైన మెట్లు దిబ్బలు తదితరములను తొలగించుకొని మాత్రమే గృహమును కొనడానికి ప్రయత్నము చేయాలి. ఒకవేళ వీలు లేకపోతే గృహము కొన్న తక్షణము వాటిని తొలగించుకోవాలి.తొలగించుకోవడానికి వీలులేని నిర్మాణములు వున్నచో ఆ గృహమును మీరు కొనకపోవడమే మంచిది.
3. మీరు కొనబోయే గృహమునకు తూర్పు భాగము త్రెంపు కలిగి వుండరాదు. అలాగే తూర్పు భాగంలో ఎత్తులు గాని, భారీ భవంతులు గాని ఇతరత్ర ఇబ్బందులు కలిగించే ఆవాస్తు నిర్మాణములు వున్నచో ఆ గృహమును కొనకపోవడము మంచిది.
4. మీరు కొనబోయే గృహమునకు ఆగ్నేయ భాగం త్రెంపు కలిగివున్నచో ఏ ప్రమాదము లేదని గమనించాలి. కొన్నిసార్లు ఆగ్నేయ భాగం త్రెంపు కలిగిన స్థలాలు మరియు గృహాలు అందువుండు యజమానులను మంచి అభివృద్ధికి తీసుకు వెల్లడము జరుగుతుంది.
5. కొనబోయే గృహమునకు దక్షిణ భాగము వుచ్ఛంగా, బాగా ఎత్తుగా, మిద్రు కలిగి వున్నప్పుడు చాలా మంచిది. ఇటువంటి గృహములను కొనవచ్చు.
6. దక్షిణ భాగము పల్లము కలిగి, గుంతలు, కొలనులు, పెద్ద కాలువలు వున్నచో అటువంటి గృహములను కొనరాదు.
7. కొనబోయే గృహమునకు నైఋతి పెరిగి వున్నచో అటువంటి గృహములను వదులుకోవడం మంచిది. అనుకూలమైతే నైఋతి తొలగించికోవడానికి వీలైతే ఆ గృహమును కొనవచ్చు.
8. నైఋతి భాగంలో ఎటువంటి పరిస్థితులలోను గుంతలు, కొలనులు, పెద్ద కాలువలు, బావులు ఇతరత్ర దోషపూరితమైన గృహములను కొనరాదు.

9. నైఋతి భాగంలో కొండలు, గుట్టలు, భారీ భవంతులు, అపార్ట్‌మెంట్లు, టెలిఫోన్ టవర్లు ఇతరత్ర వున్నచో అటువంటి గృహములను నిరభ్యంతరముగా కొనగోలు చేయవచ్చు.
10. కొనబోయే గృహమునకు పశ్చిమ భాగం పల్లమైనచో ఆ గృహమును కొనరాదు.
11. పశ్చిమ భాగం మిట్ట కలిగి వున్న గృహములను కొనవచ్చు.
12. కొనబోయే గృహమునకు వాయవ్య భాగములో పల్లముగాని, గుంతలు బావులు గాని, లేకుండా చూసుకోవాలి. నైఋతి, ఆగ్నేయం కన్నా వాయువ్య భాగం మిట్టగా వుండరాదు.
13. కొనబోయే గృహమునకు ఉత్తర భాగంలో బావులు, గుంతలు, పెద్ద కాలువలు, ఇతరత్ర వున్నచో నిరభ్యంతరంగా ఆ గృహమును కొనవచ్చు.
14. కొనబోయే గృహమునకు ఉత్తర భాగంలో మెట్లు కాని, భారీ భవంతులు గాని, గుట్టలు గాని, ఇతరత్ర వున్నచో అటువంటి గృహములను కొనకపోవడము మంచిది.
15. వీధి పోట్లు విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఒక విషయము గమనించుకోవాలి. ఈశాన్య వీధిపోటు వున్న గృహములను ఎటువంటి పరిస్థితులలోను వదులుకోరాదు. ఇటువంటి గృహములను కొనే అవకాశము వచ్చినపుడు తప్పని సరిగా కొనడము చాలా మంచిది.
16. తూర్పు వీధి పోటు గల గృహము నిరభ్యంతరముగా కొనవచ్చు.
17. తూర్పు ఆగ్నేయం వీధి పోటు గల గృహము కొనరాదు.
18. ఆగ్నేయ వీధి పోటు గల గృహమును కొనరాదు.
19. దక్షిణ ఆగ్నేయ వీధి పోటు గల గృహమును అశుభమని తలచరాదు. నిరభ్యంతరముగా కొనవచ్చు.
20. దక్షిణ వీధి పోటు గల గృహమును కొనవచ్చు.
21. దక్షిణ నైఋతి వీధి పోటు గల గృహమును కొనరాదు.
22. నైఋతి వీధి పోటు గల గృహమును ఎటువంటి పరిస్థితిలోను కొనరాదు.
23. పశ్చిమ నైఋతి వీధి పోటు గల గృహమును కొనరాదు.
24. పశ్చిమ వీధి పోటు గల గృహమును కొనవచ్చు. (పూర్తి వివరాలకు శుభవాస్తు పుస్తకమును చదవండి.)
25. పశ్చిమ వాయవ్య వీధి పోటు గల గృహమును నిరభ్యంతరముగా కొనవచ్చు.
26. వాయవ్య వీధి పోటు గల గృహమును కొనరాదు.
27. ఉత్తర వాయవ్య వీధి పోటు గల గృహమును కొనరాదు.
28. ఉత్తర వీధి పోటు గల గృహమును కొనవచ్చు.
29. ఉత్తర ఈశాన్య వీధి పోటు గల గృహమును నిరభ్యంతరముగా కొనవచ్చు.
30. ఎత్తు పల్లాల విషయానికి వస్తే ఈశాన్య భాగంలో పల్లమున్న గృహమును నిరభ్యంతరముగా కొనవచ్చు. ఇది చాలా మంచిది అని గమనించాలి.
31. ఈశాన్య భాగంలో ఎత్తు గల గృహమును కొనరాదు.
32. తూర్పు భాగమున పల్లమున్న గృహమును కొనవచ్చు.
33. తూర్పు భాగమున హెచ్చు, ఎత్తు కలగి వున్న (మిట్ట) గృహమును కొనరాదు.
34. ఆగ్నేయ భాగంలో పల్లమున్న గృహమును కొనరాదు.

35. ఆగ్నేయ భాగంలో నైఋతి కన్నా ఎత్తు కలిగి వున్న గృహమును కొనరాదు.
36. దక్షిణ భాగమున ఎత్తు కలిగి వున్న గృహమును కొనడము మంచిది.
37. దక్షిణ భాగమున పల్లము కలిగి వున్న గృహమును కొనరాదు.
38. నైఋతి భాగమున ఎత్తు కలిగి వున్న గృహమును కొనవచ్చు.
39. నైఋతి భాగమున పల్లము కలిగి వున్న గృహమును కొనరాదు.
40. పశ్చిమ భాగమున ఎత్తు కలిగి వున్న గృహమును కొనవచ్చు.
41. పశ్చిమ భాగమున పల్లము కలిగి వున్న గృహమును కొనరాదు.
42. వాయవ్య భాగమున ఆగ్నేయం, నైఋతి కన్నా ఎత్తు కలిగి వున్న గృహమును కొనరాదు.
43. వాయవ్య భాగమున పల్లము కలిగి వున్న గృహమును కొనరాదు.
44. ఉత్తర భాగమున ఎత్తు కలిగి వున్న గృహమును కొనరాదు.
45. ఉత్తర భాగమున పల్లము కలిగి వున్న గృహమును కొనవచ్చు.
46. కొనబోయే గృహము గురించి అందు నివసించిన వారి గురించి, వారి పరిస్థితుల గురించి చుట్టు పక్కల వారిని అడిగి విచారించడం చాలా మంచిది.
47. కొనబోయే గృహమునకు ఎటువంటి కోర్టు వాజ్యములు లేకుండా ఇతర వ్యవహారములు లేకుండా వున్నటువంటివి మాత్రమే కొనాలి.
48. వ్యవహారములు వున్న గృహములను కొనకపోవడము చాలా మంచిది.
49. వ్యవహారములన్న గృహములను ఇతరులకు అంటగట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ఇటువంటి వారి గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
50. సాధారణంగా కొనబోయే గృహమునకు వాయవ్య, ఆగ్నేయ దోషమున్నచో వ్యవహారములు వుంటాయని గమనించాలి.
51. కొనబోయే స్థలమునకు కూడా పై పాయింట్స్‌ను గమనించి ఏ దోషములు లేకుండా వున్న స్థలములను కొనడము చాలా మంచిది.
52. ముఖ్యముగా గృహముల కన్నా స్థలముల విషయములో ఎన్నో వ్యవహారములు వుంటాయి. ఇటువంటి అన్నింటిని గమనించి తగిన జాగ్రత్తలు తీసుకొని కొనడము చాలా మంచిది.
53. ఏది ఏమయినా చుట్టు ప్రక్కల వారిని విచారించడము మంచిదనే విషయము మరొకసారి గుర్తుకు తెచ్చుకోవాలి.
54. ఒక్కో సారి స్థలముల విషయములో చుట్టు ప్రక్కల ఎవరిని విచారించడానికి అవకాశము వుండదు. కావున అనుభవజ్ఞుడైన ఓ న్యాయవాదిని సంప్రదించి తగిన జాగ్రత్తలు పాటించి స్థలములను కొనడము చేయాలి.
55. స్థలముల విషయములో దక్షిణ నైఋతి, పశ్చిమ భాగంలో బావులు, గుంతలు, పల్లము లేకుండా చూసుకోవాలి.
56. ఉత్తర, ఈశాన్య, తూర్పు భాగమున బావులు, గుంతలు, పెద్ద కాలువలు, పల్లమున్న స్థలములను వదులుకోవద్దు.
57. ఇక వీధి పోట్ల విషయములో చెడు వీధి పోట్లు గల స్థలములను కొనరాదు.
58. శుభ వీధి పోట్లు గల స్థలములను కొనడము మంచిది.
59. ఈశాన్య వీధి పోటు గల స్థలములను ఎటువంటి పరిస్థితులలోను వదులు కోవద్దు. ఏది ఏమైనా ఇటువంటి స్థలములు కొడము చాలా మంచిది.

60. పెరిగిన స్థలముల విషయమునకు వస్తే ఈశాన్యం పెరిగిన స్థలమును వెంటనే కొనండి.
61. తూర్పు పెరగడము మంచిది. కాని ఈశాన్యం కోల్పోతుంది కదా. కావున ఇటువంటి స్థలముల విషయములో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి.
62. ఆగ్నేయం పెరిగిన స్థలమును ఎటువంటి పరిస్థితులలోను కొనరాదు. దక్షిణ ఆగ్నేయం పెరిగిన స్థలమును కొనవచ్చు. అయితే ఈశాన్యములో గుంత వుండడం చాలా మంచిది.
63. దక్షిణ భాగము పెరిగిన స్థలమును కొనరాదు.
64. దక్షిణ నైఋతి పెరిగిన స్థలమును కొనరాదు.
65. నైఋతి పెరిగిన స్థలమును ఎటువంటి పరిస్థితులలోనూ కొనరాదు.
66. పశ్చిమ నైఋతి పెరిగిన స్థలమును కొనరాదు.
67. పశ్చిమము పెరిగిన స్థలమును కొనరాదు.
68. పశ్చిమ వాయవ్యం పెరిగిన స్థలమును కొనవచ్చు. ఈశాన్య భాగంలో గుంత వుండడం చాలా మంచిది.
69. వాయవ్యం పెరిగిన స్థలమును కొనరాదు.
70. ఉత్తరం పెరగడం చాలా మంచిది. అలాగని ఉత్తరం పెరిగిన స్థలమును కొన్నచో ఈశాన్య భాగమును కోల్పోతాము గదా. కావున ఇటువంటి స్థలముల విషములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
71. ఉత్తర ఈశాన్యం పెరిగిన స్థలమును నిరభ్యంతరముగా కొనవచ్చు.

ఇప్పటి వరకు మీరు కొనబోయే గృహములు మరియు స్థలముల గురించి తెలుసుకోవడం జరిగినది. ఇకపై కొన్న గృహములకు మరియు మీరు నివాసితమున్న గృహమునకు వాస్తు దోషమున్నచో వాటిని ఎలా తొలగించుకోవాలి. లేదా ఎలా వాటిని గమనించాలి మరియు దోషాన్ని ఎలా పోగొట్టాలి ఇతరత్రా విషయాలను పాయింట్స్ రూపకముగా తెలుసుకుందాము. మొదటిగా ఈశాన్య స్థలములు, గృహముల గురించి తెలుసుకుందాము.

## ఈశాన్యం :

72. దిక్కులలో ఈశాన్యం రాజు. కావున ఈశాన్య విషయమునకు వచ్చినపుడు అత్యంత జాగరూకతతో వ్యవహరించి పూర్తి జాగ్రత్తలు మెళకువతో శ్రద్ధగా ఏ మాత్రము అజాగ్రత్త లేకుండగా చూసుకోవాలి.
73. రాజు సరిగా లేకపోతే రాజ్యము పతనము అవుతుంది. అలాగే ఈశాన్యం సరిగా లేకపోతే అందుండు వారు భ్రష్టు పట్టి పోవుదురు.
74. ఒకటికి నాలుగు సార్లు ఈ విషయమును పదే పదే గుర్తుంచుకొని జాగ్రత్తలు తీసుకొన్నచో జీవనము భృహత్తరంగా గడిచి వంశం అభివృద్ధి అయ్యి సకల సౌభాగ్యాలతో సిరిసంపదలతో తులతూగుతారు.
75. గృహమునకు ఈశాన్య భాగమున మెట్లు వుండరాదు.
76. ఈశాన్య భాగమున పల్లము కలిగి వుండడం అదృష్టాన్ని కొని తెచ్చుకొన్నట్లే.
77. ఈశాన్య భాగమున అరుగులు వున్నచో వెంటనే కొట్టి వేయాలి.
78. ఈశాన్య భాగమున గుంత లేనట్లయితే వెంటనే ఓ గుండ్రటి గుంతను ఏర్పాటు చేసుకోవాలి.
79. ఈశాన్య భాగమున నడక వచ్చులాగున ద్వారములు ఏర్పాటు చేసుకోవాలి.

80. ఈశాన్య భాగమున ద్వారము వుండడం చాలా మంచిదని గమనించాలి. అది తూర్పు ఈశాన్యం కాని, లేదా ఉత్తర ఈశాన్యం కాని ఏదైనా సరే ఈశాన్య భాగములో ద్వారం వుండడం చాలా మంచిదని గమనించాలి.

81. ఈశాన్య భాగమున దిబ్బలు వుండడం జరిగితే వెంటనే తొలగించుకోవడం చాలా మంచిది, తక్షణ కార్యక్రమముగా దీనిని తొలగించుకోవడం చేయాలి.

**తూర్పు :**

82. తూర్పు బాగము పల్లము కలిగి వుండడం మంచిది.

83. తూర్పు బాగమున బావి వుండడం మంచిది. ఏ తొందర లేదు.

84. తూర్పు బాగమున అరుగులు వున్నచో, ఈ అరుగులు ఇంటి గర్భముకన్నా ఎత్తుగా వున్నచో తగ్గించుకోవడం లేదా తొలగించుకోవడం చేయాలి.

85. తూర్పు బాగమున ఇంటికి ఎదురు వచ్చునట్లుగా మెట్లు వుండడం తప్పు.

86. తూర్పు ద్వారము ఉంచుకోవడం మంచిదే. నడక శుభకరము.

**ఆగ్నేయం :**

87. ఆగ్నేయభాగము పెరిగివుండడం తప్పు. తొలగించుకోవడం వెంటనే చేయాలి.

88. ఆగ్నేయ భాగము ద్వారా నడక రావడం చాలా తప్పు. తగిన జాగ్రత్తలు తీసుకొని ఈశాన్య నడక వచ్చులాగున చేసుకొన్నచో మంచిదని గమనించాలి.

89. ఆగ్నేయ భాగములోని భూమి మట్టము నైఋతి కన్నా ఎత్తు కలిగి వుండరాదు.

**దక్షిణం :**

90. దక్షిణ భాగము పెరిగి వున్నచో తొలగించుకోవడం చేయాలి.

91. దక్షిణ భాగమున కొళాయి గుంతలు గాని, పల్లము గాని వున్నట్లయితే పూడ్చివేసి అరుగులు నిర్మాణము చేయడం చాలా మంచిది.

92. దక్షిణ భాగమున గుండా నీరు బయటికి వెళ్ళడం మంచిది కాదు. దక్షిణ ఆగ్నేయం ద్వారా నీరు బయటికి వెళ్ళడం చాలా మంచిది.

93. గృహమునకు దక్షిణ నైఋతి ద్వారమున్నచో తొలగించుకోవాలి. వెంటనే ఆలస్యము చేయక ద్వారమును పూడ్చివేసి గోడను నిర్మించుకోవాలి. ఇటువంటి పనులు చేయునపుడు ప్రయాణము చేయడం నిషిద్ధము.

94. నైఋతి భాగములో ద్వారమున్నచో తొలగించుకొని అత్య ఆవశ్యకముగా గోడ నిర్మాణము చేసుకోవాలి. ఈ సమయంలో ప్రయాణము కూడా నిషిద్ధము.

95. దక్షిణ నైఋతి, నైఋతి, పశ్చిమ నైఋతిల యందు గోడ నిర్మాణము చేయునపుడు ప్రయాణాలు చేయడం మంచిది కాదు.

96. నైఋతి పెంపు కలిగి వున్నచో చాలా చెడ్డది. పెంపు కలిగిన స్థలమును గృహమునుండి వేరు చేసుకోవడం చేయాలి.

97. పశ్చిమ భాగము పెంపు కలిగి వున్నప్పుడు దాన్ని తొలగించుకోవడానికి వీలు లేకపోతే భారీ వృక్షములను నాటుకోవడం, బలమైన రాతి అరుగుల నిర్మాణము చేయడం ఉత్తమమైన పద్ధతి.

98. వాయవ్యం విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుంది.

99. ముఖ్యముగా వ్యాపారస్థులు వాయవ్య విషయములో జాగ్రత్తలు తీసుకొనకపోతే తరువాత కాలములో అనేక బాధలకు గురి కావలసి వుంటుంది.

100. స్థిరత్వము కలిగిన గృహస్థులును అస్థిర పరిచి భ్రష్టు పట్టించే శక్తి వాయవ్య భాగమునకు కలదు.

101. సాధారణంగా ఎన్నో గృహాలకు వాయవ్యం పెరిగి వుండడం చూడవచ్చును. ఇది చాలా తప్పు. ఇటువంటి దోషాలను ఆలస్యము చేయక సరిచేయించు కోవడం చేయాలి.

**ఉత్తరము :**

102. ఉత్తరం ద్వారా నడక సాగడం అత్యుత్తమము.

103. ఉత్తరం పల్లమై వుండడం మహోత్తమము.

104. ఉత్తరం గుండా వాడుక నీరు బయటకు వెళ్ళడం అద్భుతము.

105. ఉత్తరం ద్వారం వుండడం బ్రహ్మాండము.

106. ఉత్తరం కుభేర స్థానము. ధనాదాయము, ఉత్తరం ఉత్తమం.

## విదిక్కులు

వాస్తు విషయంగా దిక్కులలో గృహమును పరిశీలించడము వేరు. విదుక్కులలో గృహమును పరిశీలించడము వేరు. చాలా మంది వాస్తు శాస్త్రవేత్తలు ఈ విదిక్కుల విషయంలో చాలా పొరపాట్లు చేస్తుంటారు. ఉదా. తూర్పు లేదా ఉత్తర ప్రాంతమును ఈశాన్యం అనుకుంటారు. అలాగే దక్షిణం లేదా పశ్చిమ భాగమును నైఋతి ప్రాంతముగా గుర్తిస్తారు. వాస్తు శాస్త్రవేత్త అంటే తప్పని సరిగా వారి దగ్గర దిక్సూచి ఉండాలి. దిక్సూచి లేని వాస్తు శాస్త్రవేత్త చేత గృహమును పరిశీలింప చేయించుకోవడం సబబు కాదు. దిక్కులను గుర్తించడం కొరకు దిక్సూచిని కనుక్కోవడం జరిగింది. దిక్కులు తెలియకుండా గృహమునకు వాస్తు శాస్త్రము బోధించడం ఎంత వరకు న్యాయము. దిక్సూచి లేకుండా ఎవరైనా వాస్తు శాస్త్రవేత్త మీ గృహమును పరిశీలించడానికి వచ్చినచో మీరు దిక్సూచి గురించి వారిని నిలదీయవచ్చును. ఇది ఒకరిని దృష్టిలో వుంచుకొని అన్నమాట కాదు. వాస్తు శాస్త్రవేత్త గృహ యజమాని క్షేమము కోరాలి. దిక్కులు సరిగా కనుక్కోలేక పోతే గృహము యందలి దోషములను ఆయన ఎలా మీకు తెలపగలరు. ఒకవేళ తెలిపినా సరైన దోషములను మీముందు ఉంచలేడు కదా.

విదిక్కులు విషయంలో నేను వ్రాసిన శుభవాస్తు గ్రంధములో కర్నూల్ జిల్లాలో జరిగిన సంఘటనను వివరించడం జరిగింది. దిక్సూచి లేకుండా వాస్తు చెప్పడం తప్పు. సరైన ఫలితములు పొందడం కష్టం.

107. దిక్సూచి లేకుండా వాస్తు శాస్త్రవేత్తను మీ గృహ పరిశీలనకు అనుమతించవద్దు.

108. దిక్కునకు విదిక్కునకు ఉన్న తేడా ఏమంటే మీరు అనుకున్న విధంగా తూర్పు భాగము తూర్పుగా ఉండదు. అలాగని దిక్కులు పొరపాటుబడ్డాయని కాదు.

109. మీరున్న స్థలము దిక్కులకు సరిగా లేకుండా పోతే అది విధిక్కు స్థలమని గమనించుకోవాలి.

110. విదిక్కు స్థలములో తూర్పు భాగము ఈశాన్యము కిందగను లేదా ఆగ్నేయ ప్రాంతముగను ఉండును. అలాగే ప్రతి ఒక దిక్కు కూడా స్థలముయందు సరిగా చూపించబడి ఉండదు.

111. స్థలము దిక్కులకు సరిగా లేనప్పుడు మాత్రమే ఇలాంటి పరిస్థతులు సంభవిస్తాయి. మన రాష్ట్రములోనే

విస్తారంగా ఎన్నో పట్టణములు, పల్లెల ప్రాంతములు ఇలాంటి విదిక్కు స్థలములను చూడవచ్చును.

112. ప్రతి ఒక వాస్తు శాస్త్రవేత్తకు ఇలాంటి విదిక్కుల స్థలములయందు గృహపరిశీలనకు కాస్త ఎక్కువ సమయము తీసుకోవడం కద్దు.

113. ప్రతి గదికి దిక్సూచిని చూడవలసిన పరిస్థితులు రావచ్చును. ఇందులో ఏ దోషము లేదు. పైగా ఇది సరైన పద్ధతే.

114. విదిక్కుల స్థలములయందు గృహములో ప్రతి గదికి దిక్సూచిని తీసుకు పోవడం, పరిశీలించడము చిన్న తనముగా భావించరాదు. మహామహులే గృహస్థుల క్షేమము కోరుతూ నిశితంగా గృహ పరిశీలనను దిక్సూచి సహాయంతో గమనిస్తారని తెలుస్తోంది.

115. పొరపాటుగా దిక్సూచి లేకుండా గృహాన్ని పరిశీలించి తూర్పు ద్వారము పెట్టడము కొరకు స్థల నిర్ణయములో పొరపాటుపడి ఆగ్నేయ ప్రాంతములో ద్వారమును ఏర్పాటు చేస్తారు.

116. ఆగ్నేయ ద్వారము మహా దోషపూరితమైనదని మీకు తెలుసు.

117. పశ్చిమమనుకొని వాయవ్య ప్రాంతములో ద్వారమును ఏర్పాటు చేస్తారు. వాయవ్య ద్వారము ఎంత దోష పూరితమైనదో మీకు అందరికి తెలుసుకదా.

118. ఇలాంటి పొరపాట్ల వల్ల గృహస్థులు దినగండము నూరెళ్ళ ఆయుష్షులా రోజులను గడపవలసిన పరిస్థితులు దాపురిస్తాయి.

119. ఇక కొళాయి గుంతల (సంపు) విషయములో ఈశాన్య ప్రాంతమనుకొని తూర్పు ప్రాంతములో లేదా ఉత్తర ప్రాంతములో గుంతలు త్రవ్వుకుంటారు.

120. ఈశాన్య ప్రాంతము గుంత లేకుండా పోతుంది.

121. తూర్పు లేదా ఉత్తర ప్రాంతములో గుంత రావడం తప్పు కాదు. అలాగని ఈశాన్య ప్రాంతములో గుంత లేకుండా పోవడం మంచిది కాదు కదా.

122. ఈశాన్య ప్రాంతములో గుంత రావడం వలన ఎన్నో దోషాలను హరిస్తూ సకల సంపదలను గృహస్థులకు అందిస్తుంది.

123. కుళాయి గుంత విషయము వదిలితే మరుగుదొడ్డి గుంత విషయములో తూర్పు లేదా ఉత్తర భాగములో మరుగుదొడ్డి గుంతను త్రవ్వుకోవడం మనకు తెలిసిందే.

124. ఈ విదిక్కు స్థలములలో మరుగుదొడ్డి గుంతల విషయములలో జరిగే మతలబు ఏమంటే తూర్పు ప్రాంతము అనుకొని ఆగ్నేయంలోనూ లేదా ఉత్తర ప్రాంతముఅనుకొని వాయవ్యంలోనూ మరుగుదొడ్డి గుంతలు త్రవ్వుకుంటారు.

125. ఆగ్నేయం, వాయవ్యంలో గుంతలు ఉండడం దోషము లేదా ఈశాన్యంలో మరుగుదొడ్డి.

126. ముఖ్యంగా ద్వారముల విషయములో విదిక్కుల స్థలములలో జరిగే పొరపాట్లు అంతా ఇంతా కాదు.

127. అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తలకు కూడా ఈ విదిక్కు స్థలములలో దోషములను పట్టుకోవడానికి కాస్త సమయము తీసుకోవడం జరుగుతుంది. అయితే వీరివలన జరిగే ప్రయోజనము ఏమంటే భవిష్యత్తులో గృహస్థులు బాధపడకుండా దోషాలను సవరించే ఉపాయాలను తెలుపగలరు.

128. దక్షిణము, పశ్చిమముల యందు బరువులను ఉంచుకోవడం చాలా మంచిది. చాలా మంది గృహస్థులు

కూడా ఈ పద్ధతులను పాటిస్తారు.

129. విదిక్కుల స్థలములలో జరిగే పొరపాట్లు ఏమంటే దక్షిణమనుకొని ఆగ్నేయ ప్రాంతములోనూ లేదా పశ్చిమమనుకొని వాయవ్య ప్రాంతములోనూ బరువులను ఉంచడం జరుగుతుంది. తద్వారా దక్షిణ, పశ్చిమ ప్రాంతములో బరువులను కోల్పోయి వ్యతిరేక ఫలితములను గృహస్థులు అనుభవించాల్సిన పరిస్థితులు రావచ్చును.

130. ఇక వాడుక నీరు బయటికి వెళ్ళే విషయంలో ఉత్తర, ఈశాన్య, తూర్పు ప్రాంతములనుకొని వాయవ్యం, ఆగ్నేయ ప్రాంతములలో వాడుక నీరు బయటికి వెళ్ళడానికి కంతలను ఏర్పాటు చేసుకుంటారు. ఇది తప్పు.

131. మెట్లను (సోపానాలు) ఆగ్నేయం లేదా వాయవ్య ప్రాంతములయందు వేసుకోవడం తెలిసినదే కదా. ఈ విదిక్కు స్థలములలో జరిగే తంతు ఏమంటే ఒక్కోసారి ఆగ్నేయమనుకొని తూర్పు ప్రాంతములో, వాయవ్యం అనుకొని ఉత్తర ప్రాంతములో మెట్లను వేసుకోవడం జరుగుతుంది.

132. అలాగే ఇంటి యందలి ఫర్నీచర్ విషయములో కూడా నైఋతి ప్రాంతములో బరువులను అధికము చేయవలసినది పోయి దక్షిణ లేక పశ్చిమ ప్రాంతములలో బరువులను అధికము చేస్తూ నైఋతి ప్రాంతమును బరువులు లేకుండగా చేయడము జరుగుతుంది. ఇది తప్పు. నైఋతిలో బరువులుండటం చాలా మంచిది.

133. ఏది ఏమయినా విదిక్కుల విషయములలో మాత్రము చిన్న పొరపాట్లు జరగడం కూడా మంచిది కాదు. ఏమాత్రము అశ్రద్ధ చేయక ఓ నమ్మకస్థుడు, అనుభవజ్ఞుడు అయిన వాస్తు శాస్త్రవేత్త చే గృహ పరిశీలన మరియు సవరణలు చేయుంచుకోవడం చాలా మంచిది.

134. ప్రహరీ విషయములో జరిగే పొరపాట్లు అంతా ఇంతా కాదు. ఈశాన్యములో ఎక్కువ స్థలము వదలవలసింది పోయి తూర్పు లేక ఉత్తరముల యందు ఎక్కువ స్థలము వదలడము జరుగుతుంది.

135. తూర్పు లేదా ఉత్తరముల యందు ఎక్కువ స్థలము వదులుకోవడం మంచిదే. అలాగని ఈశాన్యమును నిర్లక్ష్యము చేయడం ఎంత మాత్రము భావ్యము కాదు.

136. తూర్పు లేదా ఉత్తరములు అనుకొని ఆగ్నేయం లేదా వాయవ్యముల యందు ఎక్కువ స్థలమును వదులుకుంటారు.

137. ఆగ్నేయం లేకా వాయవ్యముల యందు ఎక్కువ ఖాళీ స్థలము రావడం సబబుకాదు.

138. ప్రహరీ విషయములో ఈశాన్య ప్రాంతముల యుందు ఎక్కువ ఖాళీ స్థలము రావడం చాలా ప్రాముఖ్యత కలిగినది. ఈ విషయంగా పొరపాటు చేయడం తగదు.

139. విదిక్కుల స్థలాలలో పశ్చిమము దక్షిణ ప్రాంతముల యందు ఎక్కువ ఖాళీ స్థలములు రావడం జరుగుతుంది. ఇది కూడా తప్పు.

140. ఇక చెట్ల విషయానికి వస్తే వేయవలసిన ప్రాంతములో చెట్లు వేయకుండా ఇతర ప్రాంతములలో చెట్లను వేసి మంచి స్థలములను సైతము వాటి బలమును పోగొట్టె విధంగా చేస్తున్నారు. ఇవి తెలియకుండా చేసే పొరపాట్లు.

గృహస్థులు విదిక్కు విషయాలలో పై సూచనలన్నింటిని దృష్టిలో వుంచుకొని నిర్మాణములను సాగించి క్షేమముగా ఇంటిల్లిపాది సంతోషకరముగా ఉండాలని ఆశించి మీకు తెలపడం అయ్యింది.

ఒక ప్రాముఖ్యత కలిగిన సమాచారము ఏమంటే విదిక్కు గృహములో ఈశాన్య ప్రాంతములో ద్వారము ఉంచుకొని దానికి ఎదురు అనుకొని దొడ్డి దారిగా నైఋతిలో ద్వారమును ఏర్పాటు చేస్తారు. ఇటువంటి పొరపాట్లు జరగకుండా మీరు జాగ్రత్త వహించాలి. తస్మాత్ జాగ్రత్త.

## కాంపౌండ్ వాల్ (సరిహద్దు లేక ప్రహారీ గోడ)

**శుభవాస్తు** గ్రంధములో ఈ సరిహద్దు గోడ గురించి వివరంగా వ్రాయడం జరిగినది.

141. స్థలమును కొన్న తరువాత గృహమును నిర్మించుకోవడానికి ముందు ఆ స్థలమునందు ప్రహారీ గోడను నిర్మించుకోవడం సర్వదా శుభకరము, శ్రేష్టము.

142. తూర్పు వీధి స్థలమైనచో ఈ ప్రాంతములో ప్రహారీ గోడకు తూర్పు మధ్యమునుండి ఈశాన్య ప్రాంతము వరకు గోడలు కట్టకుండా మిగిలిన అన్ని దిక్కుల యందు గోడ నిర్మాణము సాగించాలి.

143. ప్రహారీలో గృహమంతయు నిర్మితమైన తరువాత తూర్పు ఈశాన్య ప్రాంతములో ప్రహారీని గేట్లు మినహా మిగిలిన ప్రహారీని పూరించుకోవాలి.

144. ముఖ్యముగా ప్రహారీ విషయములో కొన్ని మెళకువలు జాగ్రత్తలు తీసుకుంటే అమోఘమూన ఫలితములు పొందవచ్చు.

145. పశ్చిమ, దక్షిణ ప్రాంత ప్రహారీ గోడలను చాలా ధృడముగా నిర్మించుకోవాలి.

146. దక్షిణ, పశ్చిమ గోడలను ఉత్తర, తూర్పు గోడలకన్నా చాలా ఎత్తుగా నిర్మించాలి.

147. ముఖ్య విషయము ఏమంటే దక్షిణ, పశ్చిమ ప్రహారీ గోడలు ధృడముగా వుంటే ఎన్నో విధములైన దోషములను హరిస్తాయని తెలుసుకోవాలి.

148. ప్రహారీ నిర్మాణము వల్ల పరిసర ప్రాంత వాస్తు దోషములు గృహమునకు తగలవు.

149. బలమైన పరిసర ప్రాంత అవాస్తు దోషములను నివారించుకోవడానికి ప్రహారీ గోడ నిర్మాణము ఓ చక్కటి ఉపాయమని గమనించాలి.

150. మీ గృహమునకు దక్షిణ ప్రాంతములో పల్లమున్నను, గుంతలున్నను, బావులున్నను దక్షిణ ప్రహారీ గోడను బాగా ధృడంగా, బలంగా నిర్మించుకోవడం వల్ల ఆ దోషాలను హరిస్తాయనే విషయము గమనించాలి.

151. మీ గృహమునకు పశ్చిమ ప్రాంతములో పల్లమున్నను, గుంతలున్నను, బావులున్నను పశ్చిమ ప్రహారీ గోడను బాగా ధృడంగా, బలంగా నిర్మించుకోవడం వలన ఆ దోషాలను హరిస్తాయి.

152. ఈ ప్రహారీ గోడ వల్ల జరిగే ఇంకొక సత్ఫలితము ఏమంటే ఏదైనా చెడు వీధి పోటు గృహమునకు తగులుతున్నచో ఆ దోషమును ఈ ప్రహారీ గోడ చాలా భాగము అడ్డుకుంటుంది.

153. లేకపోతే ఆ చెడు వీధి పోటుకు ఎదురుగా ఇంకొక చిన్నపాటి ప్రహారీని నిర్మించడం వల్ల చెడు వీధి పోటి ఫలితము అంతయూ ఆ రెండవ చిన్నపాటి ప్రహారీ హరిస్తుంది. తద్వారా గృహస్థులకు చెడు వీధిపోటు దోషములు తగలవు.

154. దక్షిణ మరియు పశ్చిమ ప్రాంతములో ప్రహారీని బాగా ధృడంగా ఎత్తుగా, మందంగా నిర్మించుకోవడం వల్ల గృహస్థుల జీవనము భద్రముగా వుండును.

155. ఇదే రీతిలో తూర్పు మరియు ఉత్తర ప్రహరీ గోడలను తక్కువ ఎత్తులో నిర్మించుకోవడం వల్ల మరియు ఎక్కువ ధృడము కాకుండా తక్కువ మందముతో నిర్మించుకోవడం వల్ల అధిక ధనాదాయము, కీర్తి ప్రతిష్టలు గృహస్థులకు లభించును.

156. ప్రహరీ గోడ పాతబడి కూలినచో ఏమాత్రము నిర్లక్ష్యము చేయక వెంటనే మరమ్మత్తులు చేయించుకోవడం వల్ల జీవన దోషములకు అడ్డుకట్ట వేసిన వారమవుతాము.

157. నైఋతి ప్రాంతముయందలి ప్రహరీ గోడ కూలినచో ఏమాత్రము అశ్రద్ధ చూపక ఒక్క క్షణము ఆలస్యము చేయకుండా తక్షణమే యుద్ధ ప్రాతిపదికనా ఆ కూలిన ప్రాంతమును మరమ్మత్తు చేయించుకోవాలి. ఆలస్యము చేసినచో పాము కాటుకన్నా, ఎక్కువ ప్రమాదాన్ని రుచి చూడవలసి వుంటుంది.

158. నైఋతిలో ప్రహరీ గోడ కూలడమంటూ జరుగరాదు.

159. కనీసం సంవత్సరమునకు ఒక్కసారైనా ప్రహరీ గోడను పరిశీలించడము మంచిది. తద్వారా ఏవైనా లోపములు వున్నచో బయటబడి సకాలంలో జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశము ఏర్పడును.

160. నైఋతిలో ప్రహరీ గోడ కూలినచో ఈ విషయమును అషామాషిగా తీసుకొని నిర్లక్ష్యము చేయడం జరుగరాదు.

161. గోడ కూలిన విషయము మీకు తెలిసిన తక్షణము స్పందించాలి. మీరు ఏ పని చేస్తున్నా ఆ పనిని వెంటనే ఆపి కూలిన నైఋతి ప్రాంత ప్రహరీని మరమ్మత్తు చేయించుకోవటం చాలా మంచిది.

162. నైఋతి ప్రాంత ప్రహరీని మరమ్మత్తు చేయించు సమయంలో ఇంటి యందలి ఎవ్వరు కూడాను ప్రయాణాలు చేయడం జరుగరాదు. ఈతకు వెళ్లడం చెట్లు ఎక్కడం భారీ భవంతులను ఎక్కడం తదితరములు చేయరాదు.

163. అతి వేగంగా నడవడము కూడా తప్పే. బావుల దగ్గర వున్న సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం మేలు.

164. నైఋతి ప్రాంత ప్రహరీ గోడ కూలిన విషయము ఇన్ని సార్లు చెప్పడానికి కారణం దీని ప్రాముఖ్యతే. గృహస్థులు దయచేసి ఆ విషయములో అజాగ్రత్త చేయకుండా నిర్లక్ష్యము ప్రదర్శించక తక్షణము స్పందించాల్సిందిగా కోరడమైనది.

165. కరెంటు షాకు కొడితే ఎంత వేగంగా చేతిని వెనుకకు తీసుకుంటామో ఆ వేగమును నైఋతి ప్రహరీ గోడ మరమ్మత్తు విషయములో చూపించాలి.

166. పూర్వము ప్రహరీని పునాది తీసుకొని నిర్మించేవారు. నేడు పద్ధతి మారి భూమి యందు భీమ్ వేసుకొని దాని పై ప్రహరీని నిర్మిస్తున్నారు మంచిదే.

167. ప్రహరీ ధృడంగా ఉండాలంటే ప్రతి పది అడుగులకు అర్ధఇంచు స్థలమును వదిలి నిర్మించుకోవడం మంచిది. ధనికులు నేడు పిల్లర్ సిస్టమ్‌ను పాటిస్తూ ప్రహరీని నిర్మిస్తున్నారు.

168. ప్రతి 10 అడుగులకు ఒక పిల్లర్‌ను వేసుకుంటూ మధ్యలో ప్రహరీని నిర్మించడం మంచి మార్గము. ఈ విధానం వల్ల ప్రహరీ ఎక్కువ కాలము ధృడంగా వుంటుంది. ఏదైనా ప్రకృతి విలయాలకు లేదా ఎక్కువ సంవత్సరముల సమయము గడచిన తరువాతను గోడ కూలడము అంటూ జరిగితే రెండు పిల్లర్ల్ మధ్య భాగము మాత్రమే గోడ కూలడము జరుగుతుంది. తద్వారా మరమ్మత్తు చేయించుకోవడం సులభము పైగా ఖర్చు చాలా తక్కువ అవుతుంది.

169. ప్రహరీని గృహములో ద్వారములకన్నను ఎత్తు రాకుండగా నిర్మించుకొవడం మంచిది. అనగా గృహ ముఖ్యద్వార యందు నిలబడినచో ప్రహరీ బయట భాగము కనిపించాలి. ఈ విధానము తూర్పు మరియు

ఉత్తర వీధుల గృహములకు సరిపోవును.

170. దక్షిణ మరియు పశ్చిమ వీధుల గృహములకు ప్రహారీని గృహ ముఖ్య ద్వారము కన్నను సమంగా లేదా ఎత్తు నిర్మించుకున్నచో దోషములేదని గమనించాలి.

171. ప్రహారీ యందు గృహమును నైఋతి ప్రాంతములో నిర్మించడం ఉత్తమం. గృహం దక్షిణ మరియు పశ్చిమ ప్రాంతమునకు ప్రహారీ దగ్గరగా వుంటుంది. గృహ తూర్పు మరియు ఉత్తర ప్రాంతమునకు ప్రహారీ దూరంగా వుంటుంది. తద్వారా ప్రహారీలో గృహమునకు దక్షిణ మరియు పశ్చిమ ప్రాంతముల యందు తక్కువ స్థలమును, తూర్పు మరియు ఉత్తర ప్రాంతముల యందు ఎక్కువ స్థలము రావడం జరుగుతుంది. ఇది సరియైన విధానము.

## ప్రహారీ గేట్లు

**తూర్పు వీధి గృహమునకు :**

172. ప్రహారీ యందలి గృహము ముఖద్వారమునకు ఎదురుగా ప్రహారీకి గేటు వుండవలెను.

173. గృహమునకు ఉత్తర ప్రాంతములో ఎక్కువ ఖాళీ స్థలము వున్నప్పుడు గృహ ముఖద్వారమునకు ఎదురుగా ప్రహారీకి గేటు రావడం వల్ల ఆ గేటు నీచమగును.

174. ఉత్తర ప్రాంతము ఎక్కువ ఖాళీ స్థలము వున్నచో తూర్పు వీధి గృహస్థులు ప్రహారీకి ఈశాన్య ప్రాంతములో గేటు వుంచుకోవడం శుభకరము.

175. ఉత్తర ప్రాంతము ఎక్కువ ఖాళీ స్థలము లేనివారు గృహ ముఖ ద్వారమునకు ఎదురుగా ప్రహారీకి గేటు వుంచినను ప్రహారీలో ఈశాన్య ప్రాంతమున రెండవ పెద్ద గేటును ఏర్పాటు చేసుకోవడం మంచిదని గమనించాలి.

176. ప్రహారీ గేటుకు రేకును బిగించకుండా గేటును ఉంచుకోవడం మంచిది.

177. అవసరమనుకుంటే క్రింది అర్ధ భాగము ఇనుప రేకును వేసుకోవచ్చు.

178. ప్రహారీకు సమానంగా అయినను లేదా ఒకటి రెండించులు తక్కువ అయినను గేటు వుండవచ్చును.

179. ప్రహారీ ఎత్తుకన్నను గేటు ఎత్తును పెంచుకోవడం వద్దు.

180. ఒకవేళ ఏదైనా డిజైన్ రూపకంగా ఎత్తును పెంచుకొదలిస్తే గేటు మధ్య భాగములో ఎత్తు వుండవచ్చును.

181. ప్రహారీ గోడ మందమునకు మధ్యలో గేటు రావడం ఉత్తమము.

182. ప్రహారీ గోడ లోపలనే గేటు బిగించుకోవడం అంత సబబు కాదు. ఇలా బిగిస్తే గేటు మందము గల తూర్పు ఈశాన్యమును మనము పోగొట్టుకున్న వారము అవుతాము. ఇది ప్రమాదకరము కాకపోయినను చిన్న పాటిగా ప్రభావము చూపించే అవకాశం మెండు.

**దక్షిణ వీధి గృహమునకు :**

183. దక్షిణ వీధి గృహమునకు ప్రహారీలో గేటును ఉంచు సమయంలో చాలా మంది కొన్ని పొరపాట్లు చేస్తారు. అది ఏమంటే దక్షిణ ఆగ్నేయంలో గేటును ఉంచిన చాలని గృహము యందలి దక్షిణ ఆగ్నేయ ముఖ ద్వారమునకు ఎదురుగా ప్రహారీలో గేటును ఉంచరు. ఇది సరియైన విధానము కాదు.

184. గృహ ముఖద్వారమునకు ఎదురుగా ప్రహారీలో గేటు ఉంచక కేవలం దక్షిణ ఆగ్నేయ ప్రాంతములో ప్రహారీకి

గేటును ఉంచినచో ఆ గేటు ద్వారా నడుస్తూ గృహము యందలి ముఖ ద్వారమునకు చేరుకుంటాము కదా. తద్వారా ఆగ్నేయ వాయవ్య నడక ఓం ప్రధమములోనే ఏర్పడును.

185. ఆగ్నేయ వాయవ్య నడకలు శుభకము కాదు. దీనిని నివారించుకోవడానికి గృహ ముఖద్వారమునకు ఎదురుగా ప్రహారీకి గేటు ఉంచుకోవడం వల్ల ఈ దోషము పరిహారము అగును.

186. గృహము యందలి దక్షిణ ప్రాంతములో పెద్ద కాలువలు ఉన్నప్పుడు గృహమును కాలువ హద్దుకు అనుకొని ప్రక్కనే నిర్మంచుకోవడం వల్ల దక్షిణ ప్రాంతము పల్లమై అనేక రకాల ఇబ్బందులు గృహస్థులు అనుభవించవలసి వుంటుంది. కావున గృహమునకు ప్రహారీ నిర్మాణము అత్యావశ్యకము.

***దక్షిణ వీధి గృహమునకు ముఖ ద్వారమునకు ఎదురుగా ప్రహారీకి గేటు వుంచినపుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవి ఏమంటే***

187. ప్రహారీ ఎత్తుకు సరిసమానంగా గేటు కూడా వుండాలి.

188. గేటును బాగా మందంగా చేయించుకోవాలి.

189. గేటుకు ఐరన్ కడ్డీలతో పాటుగా ఒక ఇనుప రేకును కూడా బిగించుకోవడం వల్ల మంచి ఫలితాలు వుంటాయి.

190. ప్రహారీ గోడకు మధ్యమములో గేటును వుంచుకోవడం మంచిది.

191. గోడ మందము చాలా తక్కువగా వున్నప్పుడు గేటును ప్రహారీ గోడకు లోపలి భాగము యందు వేసుకోవచ్చు. అయితే గోడ పారును తప్పి గేటు బయటకు రాకూడదు. గోడ మందమునకు సరిసమానంగా వుండాలి.

192. గేటును ఎంత మందముగా చేయించుకుంటే అంత మంచిది అని గమనించాలి. అలాగని గేటును తీయడానికి ఎక్కువ తినే పని పెట్టుకొనరాదు.

193. గేటు ఎత్తు ప్రహారీ కన్నా ఎత్తుగా వున్నను ఏ దోషము లేదు. అయితే ఈ ఎత్తు అనేది రెండించులు లేదా మూడించులు దాటరాదు.

194. ప్రహారీ ఎత్తు కన్నా గేటు తక్కువ ఎత్తులో వుండరాదు. ప్రహారీకి సమానంగా గేటు రావడం మంచిది.

195. ఒకవేళ గేటుకు పూర్తిగా రేకును బిగించడానికి అనుకూలము లేకపోతే, లేక పూర్తి రేకును వేయడానికి మనసు అంగీకరించకపోతే కనీసం గేటులో అర్ధభాగము అయిననూ క్రింది పక్క భాగంలో రేకును బిగించుకోవడం మంచిది.

**పశ్చిమ ప్రాంత గృహమునకు :**

196. గృహము యందలి ముఖద్వారమునకు ఎదురుగా ప్రహారీలో గేటు వుంచుకోవడం వల్ల చాలా మంచిది.

197. పశ్చిమ వాయవ్యం యందు గేటు వుంది కదా అని గృహము ముఖద్వారము నకు ఎదురుగా ప్రహారీలో గేటు వుంచుకోకపోవడం తప్పు.

198. తప్పని సరిగా ప్రహారీకి గృహ ముఖద్వారమునకు ఎదురుగా గేటు ఉంచుకోవడం మంచిది.

199. పశ్చిమ వాయవ్యం యందు గేటు వుందని, అలాగే వదిలితే అనేక విధాలైన సమస్యలు వచ్చే అవకాశము వున్నది.

200. పశ్చిమ వీధి గృహమునకు ముఖ ద్వారమునకు ఎదురుగా ప్రహారీకి గేటు వుంచినపుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవి ఏమంటే

201. ప్రహారీ ఎత్తుకు సరిసమానంగా గేటు కూడా వుండాలి.

202. గేటును బాగా మందంగా చేయించుకోవాలి.

203. గేటుకు ఐరన్ కడ్డీలతో పాటుగా ఒక ఇనుప రేకును కూడా బిగించుకోవడం వల్ల మంచి ఫలితాలు వుంటాయి.

204. ప్రహారీ గోడకు మధ్యమములో గేటును వుంచుకోవడం మంచిది.

205. గోడ మందము చాలా తక్కువగా వున్నప్పుడు గేటును ప్రహారీ గోడకు లోపలి భాగము యందు వేసుకోవచ్చు. అయితే గోడ పారును తప్పి గేటు బయటకు రాకూడదు. గోడ మందమునకు సరిసమానంగా వుండాలి.

206. గేటును ఎంత మందముగా చేయించుకుంటే అంత మంచిది అని గమనించాలి.

207. గేటు ఎత్తు ప్రహారీ కన్నా ఎత్తుగా వున్నను ఏ దోషము లేదు. అయితే ఈ ఎత్తు అనేది రెండించులు లేదా మూడించులు దాటరాదు.

208. ప్రహారీ ఎత్తు కన్నా గేటు తక్కువ ఎత్తులో వుండరాదు. ప్రహారీకి సమానంగా గేటు రావడం మంచిది.

209. ఒకవేళ గేటుకు పూర్తిగా రేకును బిగించడానికి అనుకూలము లేకపోతే, లేక పూర్తి రేకును వేయడానికి మనసు అంగీకరించకపోతే కనీసం గేటులో అర్థభాగము అయిననూ క్రింది పక్క అర్ధ భాగములో రేకును బిగించుకోవడం మంచిది.

**ఉత్తర వీధి గృహమునకు :**

210. ప్రహారీ గేటుకు రేకును బిగించకుండా గేటును ఉంచుకోవడం మంచిది.

211. అవసరమనుకుంటే క్రింది అర్ధ భాగము ఇనుప రేకును వేసుకోవచ్చు.

212. ప్రహారీకు సమానంగా అయినను లేదా ఒకటి రెండించులు తక్కువ అయినను గేటు వుండవచ్చును.

213. ప్రహారీ ఎత్తుకన్నను గేటు ఎత్తును పెంచుకోవడం వద్దు.

214. ఒకవేళ ఏదైనా డిజైన్ రూపకంగా ఎత్తును పెంచుకొదలిస్తే గేటు మధ్య భాగములో ఎత్తు వుండవచ్చును.

215. ప్రహారీ గోడ మందమునకు మధ్యలో గేటు రావడం ఉత్తమము.

216. ప్రహారీ గోడ లోపలనే గేటు బిగించుకోవడం అంత సబబు కాదు. ఇలా బిగిస్తే గేటు మందము గల ఉత్తర ఈశాన్యమును మనము పోగొట్టుకున్న వారము అవుతాము. ఇది ప్రమాదకరము కాకపోయిననూ చిన్న పాటిగా ప్రభావము చూపించే అవకాశం ఎక్కువ.

## పెద్ద గేటులో చిన్న గేటు

217. నేడు చాలా గృహాలకు ఒకటే గేటును బిగించుకోవడం జరుగుతున్నది.

218. ఈ ఒకటే గేటు అనునది ఉత్తర వీధి మరియు తూర్పు వారికి చక్కగా సరిపోతుంది. ఏ తొందర లేదు. అయితే పశ్చిమ మరియు దక్షిణ వీధి గృహమునకు ఒకటే గేటు మంచిది కాదని పైన చెప్పుకున్నాము కదా.

220. ఏ వీధి గృహమునకైననూ పెద్ద గేటులో చిన్న గేటును ఉంచాల్సిన అవసరము వచ్చినప్పుడు చిన్న గేటు అనునది ఉచ్ఛభాగములో వుండవలెను.

221. తూర్పు వీధి గృహమునకు పెద్ద గేటును తూర్పు ఈశాన్యములో బిగించుకుంటారు కదా.

222. పెద్ద గేటులో చిన్న గేటును బిగించాల్సిన అవసరము వచ్చినప్పుడు రెండు రెక్కల గేటులో ఉత్తర భాగమునకున్న గేటుకు మధ్య భాగములో లేదా రెండవ గేటుకు దగ్గర భాగములో అనగా దక్షిణ భాగము రెక్కకు పక్కకు బిగించుకోవడం చేయవచ్చును.

223. ఒకవేళ ఉత్తర ప్రాంతము పక్కకు రెండవ గేటును బిగించుకోవడానికి టెక్నికల్‌గా కొన్ని ఇబ్బందులు రావచ్చును. ఇటువంటి ఇబ్బందులు లేకపోతే నిరభ్యంతరముగా ఉత్తర భాగము పక్కకు బిగించుకోవచ్చును.

224. గెడి లేదా చిలుకును ఉత్తర భాగము పక్కకు బిగించుకోవడం మంచిది. ఇరుసు మాత్రము దక్షిణ భాగము పక్కకు వుంటుంది. అనగా గేటును తెరిచి గృహస్థులు లోనికి వెళ్ళునప్పుడు వారికి గేటు ఎడమచేతి వైపు ఉండును.

**దక్షిణ వీధి గృహము వారికి :**

225. దక్షిణ ఆగ్నేయంలో పెద్ద గేటును ఏర్పాటు చేసుకోవడం తెలిసినదే. ఈ పెద్ద గేటులో చిన్న గేటును తూర్పు ప్రాంతము రెక్కలో ఎక్కడైననూ బిగించుకోవచ్చును.

226. గెడి లేదా చిలుకును తూర్పు భాగము పక్కకు బిగించుకోవడం మంచిది. ఇరుసు మాత్రము పశ్చిమ భాగము పక్కకు వుంటుంది.

**పశ్చిమ వీధి గృహమువారికి :**

227. పశ్చిమ వాయవ్యంలో పెద్ద గేటును ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఈ పెద్ద గేటులో చిన్న గేటును ఉత్తర ప్రాంతము రెక్కకు బిగించుకోవడం చాలా మంచిది.

228. ఉత్తర ప్రాంతము రెక్కలో ఎక్కడైననూ చిన్న గేటును ఏర్పాటు చేసుకోవచ్చు.

229. గెడి లేదా చిలుకును ఉత్తర భాగము పక్కకు బిగించుకోవడం మంచిది. ఇరుసు మాత్రము దక్షిణ భాగము పక్కకు వుంటుంది.

**ఉత్తర వీధి గృహమువారికి :**

230. ఉత్తర వీధి గృహమునకు పెద్ద గేటును ఉత్తర ఈశాన్యములో బిగించుకుంటారు కదా.

231. ఈ పెద్ద గేటులో చిన్న గేటును బిగించాల్సిన అవసరము వచ్చినప్పుడు రెండు రెక్కల గేటులో తూర్పు భాగమునకున్న రెక్కకు మధ్య భాగములో లేదా రెండవ రెక్కకు దగ్గర భాగములో అనగా పశ్చిమ భాగము పక్కకు బిగించుకోవడం చేయవచ్చును.

వాస్తుశాస్త్రంపై ఎన్నో విషయాలను పొందికగా తయారుచేసి అందించినటువంటి **"వాస్తు విశేషాలు"** *e-book* ను కొనండి. అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో అతి స్వల్ప ధరకే అందజేయడమైనది. అతి ముఖ్యమైన విషయాలను పుస్తక రూపకంగా తయారుచేసి అందించినటువంటిది. వాస్తు శాస్త్రంలో ఎన్నో విషయాలను క్లుప్తంగా వివరించి వెలువరించిన పుస్తకం. - రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

232. ఒకవేళ తూర్పు ప్రాంతము పక్కకు రెండవ గేటును బిగించుకోవడానికి టెక్నికల్‌గా కొన్ని ఇబ్బందులు రావచ్చును. ఇటువంటి ఇబ్బందులు లేకపోతే నిరభ్యంతరముగా తూర్పు భాగము పక్కకు చిన్న గేటును బిగించుకోవచ్చును.

233. గెడి లేదా చిలుకును తూర్పు భాగము పక్కకు బిగించుకోవడం మంచిది. ఇరుసు మాత్రము పశ్చిమ భాగము పక్కకు వుంటుంది.

## ద్వారములు

వాస్తులో గృహముయందు ద్వారములకున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. ఎందుకనగా నడక అనునది ఈ ద్వారముల గుండానే కదా వుండేది. నడకనే వాస్తుగా కూడా చెప్పుకోవచ్చును. మొట్టమొదటిగా వాస్తు శాస్త్రవేత్త మీ గృహాన్ని పరిశీలించడానికి వచ్చినప్పుడు ద్వారములు ఉచ్ఛములోనా లేక నీచములో వున్నాయా అని గమనిస్తాడు. దీనిని బట్టి ద్వారములకున్న ప్రాధాన్యతను మనము అర్థము చేసుకోవచ్చు.

**తూర్పు వీధి గృహముల వారికి :**

234. తూర్పు వీధి గృహముల వారు ద్వారములను తూర్పు ఈశాన్యములో ఉంచడము వల్ల అనేక సత్ఫలితాలను పొందగలరు.

235. ఒకవేళ తూర్పు ఈశాన్యములో ద్వారములను ఉంచడానికి అనుకూలము లేకపోతే తూర్పు మధ్యము తప్పించి ఈశాన్యము పక్కకు వేసుకోవడము చేయాలి. ఒకవేళ ఇలా కూడా ద్వారములను ఉంచడానికి అనుకూలము లేకపోతే తూర్పు భాగములో ద్వారమును ఏర్పాటు చేసుకోవాలి.

236. అట్లు కాదని దక్షిణ ప్రాంతమునకు వెళ్ళ కొలది ద్వారము నీచమగును. అత్యంత భయానకంగా జీవనము గడుస్తుంది. తూర్పు ఆగ్నేయ ద్వారము మంచిది కాదు. చాలా చెడ్డది.

237. ద్వారములను బాగా విశాలంగా పెద్దగా వచ్చులాగునా ఏర్పాటు చేసుకోవడం ఉత్తమము.

238. గృహమునకు బిగించు ముఖ్య ద్వారమునకు గడప రావటము మంచిది.

239. పూర్వకాలము ప్రతి గృహము యొక్క ముఖద్వారమునకు గడప తప్పని సరిగా వుంటూ గడపకు పసుసు రాయడం జరిగేది. అంతెందుకు ఈనాడు పల్లెల యందు పద్ధతి ప్రకారము గడపకు పసుపు రాయడం గమనించవచ్చు.

240. పసుపు వల్ల ఎన్నో మంచి ఫలితాలు వున్నాయి. పసుపు యాంటీబయాటిక్.

241. గడపకు పసుపు రాయడం వల్ల విష కీటకములు, క్రిములు ఇత్యాది జీవులు గృహములోనికి ప్రవేశించవు.

242. కాలము మారుకొద్ది పద్ధతులు మారుతూ గడప కూడా మాయమవుతున్నది.

243. ముఖద్వారము ఎంత పెద్దగా, ఎంత ఎత్తుగా వుంటే అంత మంచిది.

244. ముఖద్వారమునకు ఉత్తరము ప్రక్కగా కిటికీ రావడం మంచిది.

245. ముఖద్వారమునకు దక్షిణ ప్రక్కగా కిటికీ రావడం దోషముకాదు.

246. ద్వారమునకు బిగించు తలుపులు ఇంటిలోపలికి తెరుచుకొనే విధంగా వుండడము మంచిది.

247. ఈ ద్వారమును తెరవడము అనేది ఉత్తరము ప్రక్కగా ఉన్న గడిని తీసి తలుపును తెరవాలి. ఇరుసు దక్షిణముకు ఉంటుంది. అనగా ద్వారమునకున్న దక్షిణ భాగము చెక్కకు తలుపును బిగించివుంటాము.

248. ద్వారమునకు ఒక తలుపును బిగిస్తే పై పద్ధతిని పాటించవచ్చును. అనగా ఒక రెక్క అని అర్థము.

249. ద్వారమునకు రెండు రెక్కలు ఏర్పాటు చేసుకొనేవారికి గడి లేదా చిలుకును దక్షిణము రెక్కకు వుంటూ దాని రింగ్ ఉత్తరం రెక్కకు వుండాలి. ఈ విధానములో దక్షిణము నుంచి గడిని (చిలుకు) ఉత్తరము ప్రక్కగా జరుపుతాము.

250. లోపల ప్రక్కకూడా తలుపు ఎదురుగా తలుపు రావడం శుభకరము. అప్పుడు లోపలి గదులకు తూర్పు ఈశాన్యము నందే (ఉచ్ఛస్థలము) ద్వారములు వుంటాయి.

251. ముఖద్వారము బాగా ఎత్తుగా బలంగా వుందని లోపలి ద్వారమును కూడా అంత ఎత్తుగా, వెడల్పుగా ఉండవలసిన అవసరము లేదు. తప్పని సరి మాత్రము కాదు.

252. ప్రతి గదికి ద్వారములను తప్పని సరిగా ఉచ్ఛస్థానములోనే ఏర్పాటు చేసుకోవాలి.

253. చాలా మంది గృహములో మూడు వాకిల్లు, ఐదు తలుపులు. ఏడు వాకిల్లు ఇత్యాది బేసి సంఖ్యలో తలుపులు ఉండడము మంచిదికాదని తెలుపుతారు. అయితే వీటి వల్ల ఏదోషము లేదని గమనించాలి.

254. ఉన్న ద్వారములన్నియు ఉచ్ఛ స్థానములో వుండడం ముఖ్యం. అంతేకాని బేసి సంఖ్యలో వున్నాయా, సరిసంఖ్యలో వున్నాయా అనునది అనవసర గందరగోళ విషయము.

255. ముఖ్యద్వారమునకు రెండు ప్రక్కలా కిటికీలు రావడం తప్పని కొందరు తెలుపు తుంటారు. కాని ఇది ఏమాత్రము తప్పుకాదు. రెండు కిటికీలను లక్షణంగా వుంచుకోవచ్చును.

256. గృహములో ఒక ద్వారమునకు ఇంకొక ద్వారము పోటు తగలరాదు. (పూర్తి వివరములకు **శుభవాస్తు** పుస్తకమును చదవగలరు)

257. ముఖద్వారము బేసి మట్టము లోపలి ద్వారముల బేసి మట్టముకన్నా పల్లముగా వుండడము మంచిది. అప్పుడు ముఖద్వారము గల గది పల్లమైనట్లే కదా!

258. తూర్పున వీధి గృహమువారికి తూర్పు గది లేదా ఈశాన్యము గది పల్లముగా వుండటము చాలా మంచిది.

**దక్షిణ వీధి గృహమునకు :**

259. ముఖద్వారము ఎత్తుగా, పెద్దగా ఉండరాదని కొందరు తెలుపుతారు. ఏలనగా దక్షిణ గోడకు పెద్ద ద్వారము ఏర్పాటు చేసుకున్నప్పుడు ఆడవారు అనారోగ్యాలతో బాదపడతారని ధనము నిలబడదని తెలుపుతారు. కాని ఇది అవాస్తవము.

260. దక్షిణ గృహమునకు దక్షిణ ఆగ్నేయములో ఏర్పాటయిన ద్వారము పెద్దగా ఎత్తుగా వుండడము వల్ల ఏదోషము లేదని గమనించాలి.

261. ఏ వీధి ముఖద్వారము గృహమునకు అయినను ముఖద్వారము బాగా పెద్దగా ఎత్తుగా, దృడంగా బలంగా వుండవచ్చును.

262. దక్షిణ వీధి గృహము వారికి దక్షిణ ఆగ్నేయంలో వచ్చిన ద్వారమునకు పశ్చిమ వైపున కిటికీ లేకపోవడము మంచిదే. ద్వారమునకు తూర్పు వైపున కిటికీ రావచ్చును.

263. ఉత్తర ఈశాన్యములో ద్వారము రావడం చాలా మంచిదని గ్రహించాలి.

264. దక్షిణ వీధి గృహస్తులు కొందరు ఉత్తర ఈశాన్యములో ద్వారము వుంచక కేవలం కిటికీలు వుంచి తృప్తి

పడుతారు.

265. ఇతర కారణాల వల్లనైతే అనగా కొన్ని ప్రాంతాలలో భద్రతారీత్యా చెప్పలేము కాని ఉత్తర ద్వారము వల్ల విశేష ప్రయోజనము వుంది.

266. సాధ్యమైనంతవరకు ఉత్తర భాగమున కిటికి కన్నా తలుపు బిగించుకోవడానికే ప్రాధాన్యత ఇవ్వండి.

267. గృహము లోపలద్వారములన్నియు వాస్తు రీత్యా ఏర్పాటు చేసుకున్నచో గృహము బాగా యోగించును.

268. గృహస్థులు ఉచ్ఛ నడకవల్ల భధ్రతా బావము కలిగి ధనము బాగా కూడి ఆరోగ్యము చక్కగా వుండి ఆనందంగా జీవనము గడుపుదురు.

269. ముఖద్వారము ఒక్కటి వాస్తురీత్యా బాగుందనుకోని తృప్తిపడి ఇతర ద్వారములను అశ్రద్ధ చేయకుండా వాస్తుకు సరిపోయే లాగున మాత్రమే ప్రతి ద్వారమును ఉచ్ఛ ప్రాంతములో మాత్రమే ఏర్పాటుచేసుకోవాలి.

270. ముఖద్వారమునకు గడప రావడం చాలా మంచిదని గమనించాలి.

271. ఉత్తర ఈశాన్యములో బిగించిన తలుపు ముఖద్వారమంత పెద్దగా లేకపోయినను ఫరవాలేదు, ద్వారము వస్తే చాలును, అదే పదివేలు.త

272. గృహము యందలి ప్రతి ఒక ద్వారమును పద్ధతి ప్రకారము వాస్తు రీత్యా ఉచ్ఛస్థానములో ఏర్పాటు చేసుకోవాలి.

**పశ్చిమ వీధి గృహములకు :**

273. ముఖద్వారము ఎత్తుగా, పెద్దగా ఉండరాదని కొందరు తెలుపుతారు. ఏలనగా పశ్చిమ గోడకు పెద్ద ద్వారము ఏర్పాటు చేసుకున్నప్పుడు మగవారు అనారోగ్యాలతో బాదపడతారని కీర్త దెబ్బ తింటుందని తెలుపుతారు. కాని ఇది అవాస్తవము.

274. పశ్చిమ గృహమునకు పశ్చిమ వాయవ్యంలో ఏర్పాటయిన ద్వారము పెద్దగా ఎత్తుగా వుండడము వల్ల ఏదోషము లేదని గమనించాలి.

275. ఏ వీధి ముఖద్వారము గృహమునకు అయినను ముఖద్వారము బాగా పెద్దగా ఎత్తుగా, దృఢంగా బలంగా వుండవచ్చును.

276. పశ్చిమ వీధి గృహము వారికి పశ్చిమ వాయవ్యంలో వచ్చిన ద్వారమునకు పశ్చిమ వైపున కిటికీ లేకపోవడము మంచిదే. ద్వారమునకు తూర్పు వైపున కిటికీ రావచ్చును.

**ఉత్తర వీధి గృహముల వారికి :**

277. ఉత్తర ఈశాన్యములో ద్వారము రావడం చాలా మంచిదని గ్రహించాలి.

278. దక్షిణ వీధి గృహస్తులు కొందరు ఉత్తర ఈశాన్యములో ద్వారము వుంచక కేవలం కిటికీలు వుంచి తృప్తి పడుతారు.

279. ఇతర కారణాల వల్లనైతే అనగా కొన్ని ప్రాంతాలలో భద్రతారీత్యా చెప్పలేము కాని ఉత్తర ద్వారము వల్ల విశేష ప్రయోజనము వుంది.

280. సాధ్యమైనంతవరకు ఉత్తర భాగమున కిటికి కన్నా తలుపు బిగించుకోవడానికే ప్రాధాన్యత ఇవ్వండి.

281. గృహము లోపలద్వారములన్నియు వాస్తు రీత్యా ఏర్పాటు చేసుకున్నచో గృహము బాగా యోగించును.

282. గృహస్థులు ఉచ్ఛ నడకవల్ల భద్రతా బావము కలిగి ధనము బాగా కూడి ఆరోగ్యము చక్కగా వుండి ఆనందంగా జీవనము గడుపుదురు.

283. ముఖద్వారము ఒక్కటి వాస్తురీత్యా బాగుందనుకోని తృప్తిపడి ఇతర ద్వారములను అశ్రద్ధ చేయకుండా వాస్తుకు సరిపోయే లాగున మాత్రమే ప్రతి ద్వారమును ఉచ్ఛ ప్రాంతములో మాత్రమే ఏర్పాటుచేసుకోవాలి.

284. ముఖద్వారమునకు గడప రావడం చాలా మంచిదని గమనించాలి.

285. ఉత్తర ఈశాన్యములో బిగించిన తలుపు ముఖద్వారమంత పెద్దగా లేకపోయినను ఫరవాలేదు, ద్వారము వస్తే చాలును.

286. గృహము యందలి ప్రతి ఒక ద్వారమును పద్ధతి ప్రకారము వాస్తు రీత్యా ఉచ్ఛస్థానములో ఏర్పాటు చేసుకోవాలి.

## నడకలు

గృహములో వచ్చు నడకలు వాస్తులో అత్యంత ముఖ్యమైనది. ద్వారములు వచ్చినప్పుడే నడకలు వస్తాయి. ద్వారములు వున్నప్పుడు మాత్రమే నడకలు వస్తాయి అని అనుకోకుండా రహస్య వాస్తులోని ఒక భాగంగా గృహము యందు కూడా ద్వారములు లేకుండుగా కూడా కొన్ని నడకలు ఏర్పడుతుంటాయి. ఇటువంటి నడకలు చెడు ఫలితములను, లేదా తలపోటులాంటి వ్యవహారాలను మోసుకువస్తాయి. ఒకటి రెండు వ్యవహారాలతో మనము వేగ వచ్చు. ఇటువంటి వ్యవహారములు. పదేపదే ఎక్కువ అయినపుడు మానవునికి అసాధ్యము అను రీతిన యోచన చేయవలసిన పరిస్థితులు వచ్చే అవకాశము ఎక్కువ.

నడకలు ఏమి చేస్తాయిలే అని అనుకోరాదు. ఒక్క చీమ ఏమీ చేయలేకపోవచ్చు అదే కొన్ని చీమలు కలిస్తే సర్పాన్ని చంపుతాయనే విషయము మనము చిన్నప్పుడు చదువుకున్నాము. అశ్రద్ధ చేయక ప్రతి ఒక విషయము నందు జాగ్రత్తలు తీసుకున్నచో నిత్యానందముగా గృహము గడుస్తుంది. కావున ప్రతి ఒకరు నడకల విషయములో జాగ్రత్తలు వహించాలి.

287. ఒక ద్వారము గుండా మాత్రమే కాకుండా నడకలు ఎన్నోవిధాలు అనే విషయము గమనించాలి.

288. ఫర్నీచర్ విషయముగా నడకలు మారుతాయి.

289. సాధ్యమైనంతవరకు గృహములో ఈశాన్యమును దృష్టిలో వుంచుకొని నడక సాగించడం యోగకరమైనది.

290. ప్రతి గదికి ఈశాన్య భాగముయందు ఏ బరువులు ఉంచకుండా ఖాళీగా ఉంచడము ప్రసస్తమైనది.

291. సాధ్యమైనంతవరకు మన నడక ఈశాన్యమునకు సాగులాగున ప్లాన్ చేసుకోవాలి.

292. ప్రతి గదికి ద్వారమును ఈశాన్య భాగములో వుంచడం వల్ల తప్పని సరిగా నడక ఈశాన్యమునకు సాగుతుంది.

293. ప్రతి గది యందు ఫర్నీచర్‌ను లేదా ఇతర బరువైన వస్తువులను తూర్పు మరియు ఉత్తర గోడలకు ఆనించకుండా వుంచుకోవడం శుభము.

294. ఫర్నీచర్‌ను ప్రతిగది యందు పశ్చిమ, నైఋతి, నైఋతి, దక్షిణము యందు ఉండులాగున ఏర్పాటు చేసుకోవాలి.

295. గృహము యందలి ఈశాన్య గది విషయములో జాగ్రత్తలు బాగా తీసుకొన్న గృహస్థులు మంచి భవిష్యత్తును పొందగలరు.

296. గృహముయందు గల ఈశాన్య గదిలో ఫర్నీచర్‌ను వేసుకోవాల్సిన అవసరము వుంటుంది. ముఖ్యముగా తూర్పు మరియు ఉత్తర గృహములకు ఈశాన్యము గదిని ఆఫీసు రూమ్‌గాను, సిట్టింగ్ రూమ్‌గాను, హాల్ గాను ఏర్పాటు చేసుకొని వుంటారు. ఇటువంటి వారు తప్పని సరిగా ఆ గదిలో ఫర్నీచర్‌ను వేసి వుంటారు. వీరికి ముఖ్య గమనిక ఏమంటే ఫర్నీచర్‌ను ఎటువంటి పరిస్థితులోను తూర్పు మరియు ఉత్తర గోడలకు తగలకుండా వేసుకోవడం చాలా మంచిదని గమనించాలి.

297. గృహమునకు ఈశాన్యము గది ఎంతో ముఖ్యమైనది.

298. ఈ గది యందు ఎక్కువ బరువులు గల వస్తువులను ఉంచడము చేయరాదు. ఇలా చేసినచో ఈశాన్యముభారమై ఇబ్బందులను సృష్టించ బడతాయి. ఈ విషయములో ఏమైనా అనుమానాలుంటే మీకు అందుబాటులో గల ఓ ప్రముఖ వాస్తు శాస్త్రవేత్తను సంప్రదించి సలహాను పొంది మంచి ఫలితాలను పొందండి.

299. ప్రతి గదికి తూర్పు మరియు ఉత్తర గోడలకు బరువైన వస్తువులను ఆనించకుండా ఉంచుకోవడం చాలా మంచిది. ప్రతి ఒక బరువైన వస్తువులను దక్షిణ మరియు పశ్చిమ గోడలకు ఆనించి ఉంచుకోవడం వల్ల మంచిది.

300. గృహములో నైఋతి యందు స్టోర్ రూమ్ వచ్చినవారు నైఋతి గది యందలి స్టోర్ రూమ్‌కు కూడాపై జాగ్రత్తలు తీసుకోవడం మంచిదే.

301. స్టోర్ రూముకు కూడా పై జాగ్రత్తలు తీసుకుంటే మంచిదే.

302. గృహముయందు ఫర్నీచర్ వలన చెడు నడకలు రాకుండా చూసుకోవాలి.

303. ఫర్నీచర్ విషయము వదిలేస్తే గృహము యందు ఈ క్రింది నడకలు శుభఫలితములు ఇస్తాయి.

304. తూర్పు ఈశాన్యము నుంచి దక్షిణ ఆగ్నేయ నడక

305. తూర్పు ఈశాన్యము నుంచి పశ్చిమ వాయవ్య నడక

306. తూర్పు ఈశాన్యము నుంచి ఉత్తర ఈశాన్య నడక

307. తూర్పు ఈశాన్యము నుంచి దక్షిణ నడక

308. తూర్పు ఈశాన్యము నుంచి పశ్చిమ నడక

309. తూర్పు ఈశాన్యము నుంచి ఉత్తర నడక

310. దక్షిణ ఆగ్నేయము నుంచి ఉత్తర ఈశాన్య నడక

311. దక్షిణ ఆగ్నేయము నుంచి తూర్పు ఈశాన్య నడక

312. దక్షిణ ఆగ్నేయము నుంచి ఉత్తర నడక

313. దక్షిణ ఆగ్నేయము నుంచి తూర్పు నడక

314. పశ్చిమ వాయవ్యం నుంచి ఉత్తర ఈశాన్య నడక

315. పశ్చిమ వాయవ్యం నుంచి తూర్పు ఈశాన్య నడక

316. పశ్చిమ వాయవ్యం నుంచి ఉత్తర నడక

317. పశ్చిమ వాయవ్యం నుంచి తూర్పు నడక

318. ఉత్తర ఈశాన్యము నుంచి తూర్పు ఈశాన్య నడక

319. ఉత్తర ఈశాన్యము నుంచి దక్షిణ ఆగ్నేయ నడక

320. ఉత్తర ఈశాన్యము నుంచి పశ్చిమ వాయవ్య నడక

321. ఉత్తర ఈశాన్యము నుంచి తూర్పు నడక

322. ఉత్తర ఈశాన్యము నుంచి దక్షిణ నడక

323. ఉత్తర ఈశాన్యము నుంచి పశ్చిమ నడక

324. తూర్పు నుంచి దక్షిణ ఈశాన్యము నడక

325. తూర్పు నుంచి దక్షిణ నడక

326. తూర్పు నుంచి పశ్చిమ నడక

327. తూర్పు నుంచి పశ్చిమ వాయవ్య నడక

328. తూర్పు నుంచి ఉత్తర నడక

329. తూర్పు నుంచి ఉత్తర ఈశాన్య నడక

330. దక్షిణం నుంచి ఉత్తర నడక

331. దక్షిణం నుంచి ఉత్తర ఈశాన్య నడక

332. దక్షిణం నుంచి తూర్పు ఈశాన్య నడక

333. దక్షిణం నుంచి తూర్పు నడక

334. పశ్చిమము నుంచి ఉత్తర నడక

335. పశ్చిమము నుంచి ఉత్తర ఈశాన్య నడక

336. పశ్చిమము నుంచి తూర్పు ఈశాన్య నడక

337. పశ్చిమము నుంచి తూర్పు నడక

338. ఉత్తరము నుంచి తూర్పు ఈశాన్య నడక

339. ఉత్తరము నుంచి తూర్పు నడక

340. ఉత్తరము నుంచి దక్షిణ ఆగ్నేయ నడక

341. ఉత్తరము నుంచి దక్షిణ నడక

342. ఉత్తరము నుంచి పశ్చిమ నడక

343. ఉత్తరము నుంచి పశ్చిమ వాయవ్య నడక

**చెడు నడకలు :**

344. తూర్పు ఆగ్నేయము నడక

345. దక్షిణ నైఋతి నడక

346. పశ్చిమ నైఋతి నడక

347. ఉత్తర వాయవ్య నడక

**చెడు ఫలితాలను ఇచ్చే మరికొన్ని నడకలు :**

348. తూర్పు ఆగ్నేయము నుంచి దక్షిణ నైఋతి నడక
349. తూర్పు ఆగ్నేయము నుంచి పశ్చిమ నైఋతి నడక
350. తూర్పు ఆగ్నేయము నుంచి ఉత్తర వాయవ్య నడక
351. దక్షిణ నైఋతి నుంచి పశ్చిమ నైఋతి నడక
352. దక్షిణ నైఋతి నుంచి ఉత్తర వాయవ్య నడక
353. దక్షిణ నైఋతి నుంచి తూర్పు ఆగ్నేయ నడక
354. పశ్చిమ నైఋతి నుంచి ఉత్తర వాయవ్య నడక
355. పశ్చిమ నైఋతి నుంచి తూర్పు ఆగ్నేయ నడక
356. పశ్చిమ నైఋతి నుంచి దక్షిణ నైఋతి నడక

**చిన్న పాటిగా వ్యవహారాలు కలిగించే కొన్ని నడకలు :**

357. దక్షిణ ఆగ్నేయము నుంచి పశ్చిమ వాయవ్య నడక
358. దక్షిణ ఆగ్నేయము నుంచి పశ్చిమ నడక
359. దక్షిణము నుంచి పశ్చిమ వాయవ్య నడక
360. దక్షిణము నుంచి పశ్చిమ నడక
361. పశ్చిమ వాయవ్యం నుంచి దక్షిణ ఆగ్నేయ నడక
362. పశ్చిమ వాయవ్యం నుంచి దక్షిణ నడక
363. పశ్చిమం నుంచి దక్షిణ ఆగ్నేయ నడక
364. పశ్చిమం నుంచి దక్షిణ నడక

పై విధంగా చిన్న పాటి వ్యవహారాలు కలిగించే కొన్ని నడకలు వచ్చినపుడు వీటికి పరిష్కారముగా గృహ పరిశీలనను బట్టి ఉత్తర ఈశాన్యము నడక లేక తూర్పు ఈశాన్య నడక వచ్చులాగున ఏర్పాటు చేసుకుంటే సమస్య పరిష్కారము అవుతుందని గమనించాలి. సాధ్యమైనంతవరకు దక్షిణ, పశ్చిమ నడకలను లేకుండా చూసుకోండి.

పైన దక్షిణము మరియు పశ్చిమము గురించి వివరంగా వ్రాయడానికి కారణమేమంటే దక్షిణ గృహము వారికి వారి గృహముకు సంబంధించిన సమాచారాన్ని శ్రద్ధగా తెలుసుకుంటారు. వీరికి పశ్చిమము గురించి వ్రాసినపుడు దాన్ని చదవాలంటే కొద్దిగా బేజారు అవుతుంది. కాని పశ్చిమ గృహముల వారిని దృష్టిలో వుంచుకొని వివరంగా వ్రాయడము జరిగిందని గమనించాలి.

పుస్తకము అన్న తరువాత ప్రతి ఒక విషయాన్ని మరియు అందరిని దృష్టిలో వుంచుకొని వ్రాయవలసి వుంటుంది.

సాధారణంగా మనకు వాస్తుశాస్త్రంపై అనేక ప్రశ్నలు ఉదయిస్తుంటాయి. **"వాస్తు ప్రశ్నలు – సమాధానములు"** పుస్తకములో వాస్తు శాస్త్రంపై గల ప్రశ్నలను మరియు వాటికి సమాధానములను తెలియజేయడమైనది. అన్నిటికన్నా ముఖ్యంగా ఈ పుస్తకంలో వాడినటువంటి థీమ్ అందరినీ అలరింపజేసినది. వాస్తు శాస్త్ర ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ఆహ్లాద పూరితంగా పుస్తక రచనను స్వంతం చేసుకున్న **"వాస్తు ప్రశ్నలు – సమాధానములు"** *e-book* పుస్తకమును అతి తక్కువ ధరకు మీకు అందుబాటులో ఉంచడమైనది.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

## గృహము

మనము ఎక్కడ తిరిగి ఏ పని చేసిన ఎన్ని వ్యవహారములు ఆడనా చివరకు గృహమునకు చేరుకుంటాము. కావున గృహమును తప్పని సరిగా వాస్తు రీత్యా నిర్మాణము కావించుకున్నచో మంచి ఫలితములను గృహస్థులు మరియు వారి వంశోద్ధారకులు అలాగే గృహము ఉన్నంతకాలము వారి పిల్లలు క్షేమముగా వుందురు. చిన్న పాటి మొత్తాలకు ఆశపడి వాస్తు అంటే సరిగా తెలియని వారిని గృహమునకు పిలిపించుకొని వచ్చి గృహ పరిశీలన కావించడం వారితో సవరణలు చెప్పించు కోవటం మరియు వాటిని పాటించడం చెడు ఫలితాలను పొందడంలాంటి వ్యవహారములను ఎన్నింటినో ఎందరో చూసివుంటారు. ఒక చిన్న ఉదాహరణ చదవండి.

గుంటూరు జిల్లాలో ఇరవై ఐదు లక్షలు ఖర్చుపెట్టి గృహమును నిర్మించుకోవడానికి ఒక ఆసామి సిద్ధమైయ్యారు. వాస్తు చూపించుకోవడానికి దాదాపుగా నలుగురు ప్రముఖ వాస్తు శాస్త్రవేత్తలను విచారించడం జరిగింది. ఐదు వేలనుంచి పదివేల వరకు వారి వారి ఫీజులు గురించి చెప్పారు. అంతివ్వడానికి ఆయనకు మనస్కరించక రెండువందలా యాభై రూపాయలు ఇచ్చి ఒక వాస్తు శాస్త్రవేత్త అని చెప్పుకుంటున్న వ్యక్తిచే స్థల పరిశీలన గృహము ప్లాన్ పొంది గృహనిర్మాణము కావించాడు. అనతి కాలములోనే అద్భుతమైప చెడు ఫలితాలను చక్కగా పొందాడు. ప్లాన్ ఇచ్చిన వాస్తు శాస్త్రవేత్తను నిలదీసాడు. నీ టైమ్ బాగుగాలేదని అందుకు చెడు ఫలితాలు వస్తున్నాయని నాలుగు సంవత్సరములు ఆగితే మంచి ఫలితాలు వస్తాయని చావు కబురు చల్లగా చెప్పాడు. వ్యాపారములో వస్తున్న భారీ నష్టాలను తట్టుకోలేక ఒక ఆప్త మిత్రుడు ఇచ్చిన సలహా మేరకు ఒక ప్రముఖ వాస్తు శాస్త్రవేత్తను భారీగా ధనము వెచ్చించి చూపించుకోవాలని యోచన చేసాడు. కాని మనసు అంగీరించక ఈసారి ఐదువందలు రూపాయలు ఇచ్చి పక్క జిల్లా నుంచి ఇంకొక శాస్త్రవేత్తను పిలిపించుకున్నాడు. ఆయన కర్మమో ఏమో తెలియదు కాని సవరణలు పాటించాక అనతికాలములోనే అంతా ఆహుతి అయ్యింది. అయితే వేదాంతదోరణిలో ఆయన చెప్పేదేమంటే ఎంత నష్టపోయిన ఫరవాలేదు కాని వాస్తుకు ఐదువేలు పదివేలు ఉత్తపుణ్యానికి ఇయ్యమంటారా!

చూసారా! కాస్త మొత్తానికి కక్కుర్తి పడి ఉన్న సొమ్మును పోగొట్టుకున్నాడు. అదే ముందు జాగ్రత్త తీసుకొని ఒక ప్రముఖ వాస్తు శాస్త్రవేత్తను పిలిపించుకొని వుంటే ఎంతో బాగుండేది కదా!వారి తలరాతలు అలా వున్నప్పుడే ఎవరు కలుగ చేసుకోవడానికి సాధ్యము కాదు.కాని కనీస జాగ్రత్తలు తీసుకోవడం మన చేతిలో వుంది కదా!

365. గృహనిర్మాణమునకు ముందు స్థలాన్ని బాగా శుద్ధి చేసుకోవాలి.
366. పిచ్చి మొక్కలు రాళ్ళను ఏరివేయాలి.
367. దక్షిణ పశ్చిమ నైఋతిల యందు ఉన్న భారీ వృక్షాలను ఎటువంటి పరిస్థితులలో కొట్టి వేయరాదు.
368. ఉన్నమాట చెప్పుకొవడమంటే స్థలములో వున్న ఏ చెట్టును కొట్టివేయడం బావ్యము కాదు.
369. ఒక వేళ ఈశాన్య భాగములో చెట్టు వున్నచో ఎవరైన ఆ చెట్టును కొట్టి వేయాలని సలహా ఇచ్చినప్పుడు వారి సలహాను పాటించవద్దు.
370. పై సమస్యకు పరిష్కారముగా నైఋతిలో ఒక భారీ వృక్షమును వేసుకోవడం లేదా ఒక ఉపగృహమును నిర్మించుకోవడం చేయాలి.

371. శుభవాస్తు పుస్తకములో ఈ వృక్షాల వల్ల ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వాటి వ్యవహారాలు పరిష్కరించుకోవడానికి సూచనలు ఇవ్వడమైనది.

372. వాస్తు పేరు చెప్పి చెట్లు కొట్టుకుంటూపోతే ఎంత ప్రమాదమో ఊహించండి.

373. చెట్టు వల్ల కలిగే లాభాలు అంతాఇంతా కాదు.

374. ఆప్త మిత్రునిలా. పిలిస్తే పలికే దైవంలా వనదేవతైన ఆ వృక్షరాజము మిమ్మల్ని సదా కాపాడుతుంది. చిన్న పాటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల చెట్లు మిమ్మల్ని ఎన్నోవిధాల రక్షిస్తాయి.

375. నిర్మాణము సాగించే స్థలముయందు ప్రహరీ గోడను బాగా ధృడంగా నిర్మించాలి.

376. స్థలమునకు దక్షిణ పశ్చిమముల యందు బావులు, గోతులు, కుంటలు, సరస్సులు తదితరములు ఉండరాదు.

377. గృహము యందు నైఋతిలో ఉపగృహమును నిర్మించడము చాలా మంచిది.

378. ఉపగృహము గుంఢ్రముగా నిర్మించుకోవడం ప్రసస్తము.

379. గృహమునకు నాలుగు వైపులా ఖాళీ స్థలము రావడం చాలా మంచిది.

**సిట్టింగ్ రూము :**

380. గృహములో సిట్టింగ్ రూముకు ఒక ప్రత్యేకత ఉన్నది. వ్యవహారములు అడువారికి మరియు వచ్చిన వారితో పంచాయితీలు గట్ర ఉన్నవారికి వాస్తు బలం తోడైనప్పుడు వ్యవహారములు తెగి మనశ్శాంతి ఏర్పడును, అయితే గృహముయందు సిట్టింగ్ రూమును వాస్తు రీత్యా నిర్మాణము చేసుకొవడము చాలా ప్రాముఖ్యత కలిగినది.

381. అవాస్తురీత్యా సిట్టింగ్‌రూము ఉన్నచో వ్యవహారము తెగకుండా ఇంకాస్త ఎక్కువై కొట్లాటలకు దారి తీయును. కావున గృహస్థులు సిట్టింగ్ రూమును వాస్తు రీత్యా నిర్మించుకోవాల్సి వుంటుంది.

382. వ్యవహారములు లేనివారు కూడా సిట్టింగ్ రూము విషయంలో వాస్తు రీత్యా జాగ్రత్తలు తీసుకొన్నచో మంచి జరుగును.

383. తూర్పు వీధి గృహస్థులు సాధారణంగా సిట్టింగ్ రూమును ఈశాన్య భాగమునందు ఏర్పాటు చేసుకొంటారు. వీరు ఫర్నీచర్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకొన్నచో శుభ పరిమాణాలు జరుగును.

384. సిట్టింగ్ రూములో ఫర్నీచర్ విషయంగా అశ్రద్ధ చేయరాదు.

385. యజమాని తూర్పును చూస్తూ సిట్టింగ్‌రూములో కూర్చోడము చాలా మంచిది.

386. వచ్చినవారిని పడమర, దక్షిణం చూస్తూ కూర్చోపెట్టడం వల్ల గృహస్థులకు మంచి జరుగుతుంది.

387. సిట్టింగ్ రూములయందు బరువైన ఫర్నీచర్‌ను ఏర్పాటు చేసుకొనే సమయంలో ఎక్కువ బరువు గల ఫర్నీచర్‌ను పశ్చిమ గోడకు అనించి ఏర్పాటు చేసుకోవడం మంచిది.

388. సాధ్యమైనంతవరకు గృహస్థుడు పశ్చిమ గోడకు అనించిన ఫర్నీచర్‌లో నైరుతి భాగము యందు కూర్చొవడం శుభకరము. అలా కాదని అదే ఫర్నీచర్‌లో కాస్త ఉత్తరం ప్రక్కకు జరిగి కూర్చొన్న ఏ తొందరాలేదు అని గమనించాలి.

389. టీపాయిని బరువైన ఫర్నీచర్‌కు ముందుభాగంలో వేసుకొవచ్చును.

390. ఫోనును దక్షిణం గోడకు అనించి చిన్న కుర్చీపై లేదా బల్లపై ఉంచుకోవచ్చు.

391. ఒకవేళ టి.వి.ని సిట్టింగ్ రూములో ఉంచుకోదలిస్తే ఒక్క నైరుతి మరియు పశ్చిమ భాగములయందు వదలి ఇతర ఏ స్థలముయందునైనా ఉంచుకోవచ్చు, అయితే ఉత్తర మరియు తూర్పు గోడలకు అనించి ఉంచుకోరాదు. కనీసం ఒక ఆరు ఇంచుల స్థలమైననూ ఖాళీగా వుంచి టి.వి.ని ఉంచుకోవడం మంచిది.

392. చెప్పులను సిట్టింగ్ రూములో దక్షిణ ఆగ్నేయమందు ఉంచుకోవచ్చు.

393. సిట్టింగ్ రూము యందు ఎయిర్ కూలర్‌ను ఉంచుకోవాల్సిన అవసరం ఏర్పడినప్పుడు దక్షిణ గోడకు దగ్గరగా లేక ఆనించి ఉంచుకోవచ్చు. ఒకవేళ ఉత్తర మరియు తూర్పు భాగములయందు ఉంచుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడితే కనీసం అర అడుగు లేక ఒక అడుగు ఖాళీ స్థలం వదిలి ఉంచుకోవడం మంచిది.

**దక్షిణ వీధి గృహస్థులకు:**

394. సాధారణంగా దక్షిణ వీధి గృహస్థులు సిట్టింగ్ రూములో దక్షిణ ఆగ్నేయం గది యందు ఏర్పాటు చేసుకొంటారు. ఇంకొందరు దక్షిణ నైరుతి గది యందు సిట్టంగ్ రూమును ఏర్పాటు చేసుకొంటారు. మరి కొందరు మొత్తం దక్షిణ గదిని సిట్టంగ్ రూముగా తయారు చేసుకొని వాడుకలో ఉంచుకొంటారు.

395. దక్షిణ ఆగ్నేయము యందు సిట్టంగ్ రూము ఉన్నవారు బరువైన ఫర్నీచర్‌ను దక్షిణ గోడకు ఆనించి యజమాని ఉత్తరమునకు చూస్తూ కూర్చోవడం చాలా మంచిది. ఈ పద్ధతి మంచి ఫలితములను ఇస్తుంది.

396. ఒకవేళ టి.వి.ని సిట్టంగ్ రూములో ఉంచుకోవడానికి ఇష్టపడే వారు దక్షిణం గోడకు ఆనించి టి.వి.ని ఉంచుకోవడం చాలా తప్పు అలాగే నైరుతి యందు మరియు పశ్చిమం యందు టి.వి.ని ఉంచుకోరాదు.

397. దక్షిణ వీధి గృహస్థులు టి.వి.ని సిట్టంగ్ రూములో ఉత్తర గోడకు తగులకుండా ఏర్పాటు చేసుకోవడము చాలా మంచిదని గమనించాలి.

398. చెప్పులను సిట్టంగ్ రూములోనికి వచ్చిన తరువాత ఎడమ ప్రక్క భాగము యందు అనగా దక్షిణ గోడకు ఆనించి చెప్పులను వదులుకోవడం మంచిది.

399. ఎయిర్‌కూలర్‌ను సిట్టంగ్ రూములో వుంచుకోదలిస్తే నైరుతిలో ఉంచడం మంచిది

400. పద్ధతి ప్రకారం సిట్టంగ్ రూము యందు కిటికీలను ఉంచుకోవడం శుభము.

401. ఎలాపడితే అలాగ ఎక్కువ కిటికీలను సిట్టింగ్ రూములో ఏర్పాటు చేసుకోవడం వద్దు.

402. ఒకవేళ వెలుతురు ఎక్కువ కావాల్సివస్తే తూర్పు ఆగ్నేయం గోడకు ఎక్కువ కిటికీలను ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే గృహముయందలి ఈశాన్యము గదిలో తూర్పు భాగము యందు ఇంకాస్త ఎక్కువ కిటికీలను ఏర్పాటు చేసుకోవడం శుభము.

403. సిట్టింగ్ రూముకు మూడు ద్వారాలు ఉండవచ్చును.

404. సిట్టింగ్ రూముకు నాలుగు ద్వారములు ఉండరాదు.

405. నేల భాగము ఎత్తుగా ఉండవచ్చును, అయితే నైరుతి గది నేల భాగము ఇంకాస్త ఎత్తుగా ఉండాలి.

**పశ్చిమ వీధి గృహస్థులకు :**

406. సాధారణంగా పశ్చిమ వీధి గృహస్థులు సిట్టింగ్ రూమును వాయవ్యంనందు ఏర్పాటు చేసుకొంటారు.

407. బలమైన ఫర్నీచర్‌ను పశ్చిమ గోడకు ఆనించి గృహస్థుడు తూర్పును చూస్తూ కూర్చోవడం శుభకరము.

408. ఎయిర్‌కూలర్‌ను సిట్టింగ్ రూములో నైరుతి భాగముయందు ఉంచుకోవాలి. ఒకవేళ ఉత్తరము గోడ దగ్గర ఉంచుకోవాల్సివస్తే కనీసం ఒక అడుగు అయినా ఖాళీ వదిలి ఉంచుకోవడం మంచిది.

409. చెప్పులను సిట్టింగ్ రూములోకి వచ్చిన తరువాత కుడి ప్రక్క వదులుకోవడం మంచిది అనగా పశ్చిమ గోడకు అనుకొని చెప్పుల స్టాండును ఏర్పాటు చేసుకొవచ్చును.

410. టి.వి.ని నైరుతి భాగముయందు ఉంచుకోరాదు.

411. తూర్పు గోడకు ఆనుకోకుండా కనీసం ఆరు అంగుళాల స్థలం ఖాళీ వదిలి టి.వి.ని ఉంచుకోవచ్చు.

**ఉత్తర వీధి గృహస్థులకు :**

412. సాధారణంగా ఉత్తర వీధి గృహస్థులు సిట్టింగ్ రూమును ఈశాన్యము నందు ఏర్పాటు చేసుకొంటారు.

413. బలమైన ఫర్నీచర్‌ను దక్షిణ గోడకు ఆనించి గృహస్థుడు ఉత్తరమును చూస్తూ కూర్చోవడం శుభకరము.

414. ఎయిర్‌కూలర్‌ను సిట్టింగ్ రూములో నైరుతి భాగముయందు ఉంచుకోవాలి. ఒకవేళ ఉత్తరము గోడ దగ్గర ఉంచుకోవాల్సివస్తే కనీసం ఒక అడుగు అయినా ఖాళీ వదిలి ఉంచుకోవడం మంచిది.

415. చెప్పులను సిట్టింగ్ రూములోకి వచ్చిన తరువాత కుడి ప్రక్క వదులుకోవడం మంచిది అనగా ఉత్తరము గోడకు అనుకోకుండా చెప్పుల స్టాండును ఏర్పాటు చేసుకొవచ్చును.

416. టి.వి.ని నైరుతి భాగముయందు ఉంచుకోరాదు.

417. ఉత్తరం గోడకు ఆనుకోకుండా కనీసం ఆరు అంగుళాల స్థలం ఖాళీ వదిలి టి.వి.ని ఉంచుకోవచ్చు.

418. తూర్పు గోడకు కూడా ఆనుకోకుండా కనీసం 6 అంగుళాల స్థలమును వదిలి టీ.వి.ని ఉంచుకోవాలి.

419. ఈశాన్య భాగములో కూడా టీ.వి.ని ఉంచకుండా చూసుకోవాలి.

420. సిట్టింగ్ రూముయందలి ఫ్లోరింగ్ గృహము యందలి ఫ్లోరింగ్ లెవల్ కన్నా పల్లముగా ఉండాలి.

**డైనింగ్ రూము :**

421. వంటగదిని గృహముయందు ఆగ్నేయ భాగములో ఏర్పాటు చేసుకొన్నవారు డైనింగ్ రూమును వంటగదికి పశ్చిమ భాగంలో లేదా ఉత్తర భాగంలోనైనా ఏర్పాటు చేసుకోవచ్చు.

422. యజమాని తూర్పును చూస్తూ డైనింగ్ టేబుల్ యందు కుర్చీలో కూర్చొని ఆహారం తీసుకోవడం మంచిది.

423. ఏది ఏమైనా ఆహారం తీసుకొను సమయంలో ఎక్కువ గాలి,వెలుతురు ఉండటం మంచిది.

**కిచన్ రూమ్ (వంటగది) :**

424. వంటగదికి మరియు డైనింగ్ రూముకు మధ్యలో ద్వారం ఉన్నవారు తప్పని సరిగా ఒక జాగ్రత్త తీసుకోవలెను. ఆగ్నేయము యందు వంటగది ఉన్నవారు తప్పని సరిగా వంటగదికి ఉత్తర ఈశాన్యంలో ద్వారము ఏర్పాటు చేసుకోవాలి.

425. వాయవ్యం యందు వంటగది ఏర్పాటు చేసుకొన్నవారు వంటగదికి తూర్పు ఈశాన్యంలో ద్వారము ఉంచుకోవాలి.

426. వంటగదిలో ఎక్కువ వెలుతురు ఉండడం మంచిది.

427. వంటగదిలో తాజా గాలి తగులుతుండాలి అప్పుడే ఆహారం అమృతం అవుతుంది.

428. ఆగ్నేయము యందు గల వంటగదిలో ప్లాటుఫారమును దక్షిణ ఆగ్నేయము యందు ఉండకుండా చూసుకోవాలి. (పూర్తి వివరాకు "శుభవాస్తు" పుస్తకం చదవండి)

429. ఆగ్నేయము యందు గల వంటగదిలో ఉత్తర, దక్షిణములు ఎక్కువ వైశాల్యము వచ్చులాగున మరియు

తూర్పు పడమరలు తక్కువ వైశాల్యము ఉండులాగున చూసుకోవాలి.

430. వాయవ్యం యందు గల వంటగదిలో తూర్పు పడమరలు ఎక్కువ వైశాల్యము వచ్చులాగున ఉత్తర దక్షిణములు తక్కువ వైశాల్యము ఉండులాగున చూసుకోవాలి.

431. పూర్వకాలం యందు వంట చేయు పొయ్యికి మరియు రుబ్బురోలుకు మధ్య నడక వుండరాదని పెద్దలు తెలుపుతారు. కారణమేమంటే వీటి రెంటికి మధ్యలో నడక వస్తే కాలి దుమ్ము రుబ్బురోలు యందు పడే అవకాశము ఉంటుంది. కావున నడక లేకుండా ఏర్పాటు చేసుకుంటే మంచిదని అప్పటి పెద్దల ఆలోచన.

432. నేడు రుబ్బురోళ్ళు మాయమై గ్రైండర్ మిషన్లు వచ్చాయి. కాబట్టి చాలామంది నేడు రుబ్బురోలు వేయించుకోవడం కన్నా గ్రైండర్ కొనడానికే ఎక్కువ మక్కువ చూపుతున్నారు.

**దేవుని గది (పూజ గది):**

433. ఇంటి యందు దేవుడి గదిని ఒక్క నైరుతిగదిలో తప్ప ఎక్కడైననూ ఉంచుకోవచ్చును.

434. పూర్వకాలము నుండి దేవుని గదిని గృహములో ఈశాన్యము భాగము యందే ఏర్పాటు చేసుకొంటుంటారు. (శుభవాస్తు పుస్తకంలో ఈశాన్యములో దేవునిగదిని ఉంచుకోవడంపై ప్రత్యేకంగా వ్యాసం వ్రాయడమైనది.)

435. సూర్యోదయపూర్వమే దేవుని పూజ అయిపోవడం చాలా మంచిది.

436. దేవుడి గదిలోనికి వెళ్ళేముందే శిరస్సును నేలకు తాకి లోనకి వెళ్ళడం మంచిది లేదా చేతులతో నేలను కళ్ళకు అద్దుకొని దేవుని గదిలోనికి ప్రవేశించడము శుభము.

437. తూర్పు ఉత్తరముల యందు దేవుని గదిని ఏర్పాటు చేసుకొన్నవారు ద్వారమును పశ్చిమ మరియు దక్షిణముల యందు ఏర్పాటు చేసుకోవడం మంచిది.

438. గృహములో దేవుని గది నైరుతిలో తప్ప ఎక్కడున్ననూ దేవుని గది యందలి తూర్పు గోడకు అరుగును నిర్మించి దేవుడిని వుంచి ప్రార్థించడము వద్దు.

439. దేవుడి గదిలో పశ్చిమము గోడకు ఆనించి అరుగు నిర్మాణము చేసుకొని అందుపై దేవుని విగ్రహాలు వుంచి ప్రార్థించడం మంచిది.

440. దేవుని గదిలో తూర్పుభాగము యందు మందహాసములో దేవుని విగ్రహాలను వుంచి దేవుని పూజించడం చాలా మంచిది.

441. కొన్ని గృహముల యందు ఉత్తరం ప్రక్కకు మరియు దక్షిణం ప్రక్కకు తిరిగి దేవుని పూజించడం జరగుతుంటుంది.

442. దక్షిణం ప్రక్కకు దేవుని ఉంచి పూజించ వద్దు అనగా దేవుడు ఇక్కడ ఉత్తరమును చూస్తూ ఉంటాడు.

443. గృహములో దేవుని గది చుట్టూ ప్రదక్షిణ వచ్చులాగున నిర్మాణం చేసుకోవడం మహాప్రశస్తము.

444. నాలుగు ద్వారముల ఏర్పాటునే శ్రీ పదము అంటారు.

445. కొందరు గృహముయందలి ఈశాన్యములో శ్రీ పదము ఏర్పాటు చేసుకొంటారు ఏ తప్పులేదు. అయితే ఈ శ్రీ పదము ఈశాన్యము గది చిన్నగా ఉన్నప్పుడు బాగా అనుకూలము అవుతుంది.

446. పెద్ద ఈశాన్యము గదులు ఉన్న గృహములకు శ్రీ పదమును ఏర్పాటు చేసుకోవడం వద్దు.

447. పెద్ద గృహము, ఎక్కువ గదులు ఉన్న గృహస్థులు విశాలమైన ఈశాన్యము గదికి శ్రీ పదమును ఏర్పాటు చేసుకోవడము వద్దు.

448. దేవునిగదిలో పశ్చిమం యందు దేవుని వుంచి పూజించుకోవడం చాలా మంచిది. సూర్యోదయము కిరణాలు దేవుని పాదాలపై పడటం వల్ల గృహము మంచి వెలుగు వెలుగుతుంది. గృహస్థుల భవిష్యత్తు బాగుంటుంది.

449. దేవుని గదిలో ప్రముఖంగా మీ ఇంటిదేవుణ్ణి ఉంచుకోవడం తరువాత మీ కులదైవమును ఉంచుకోవడం ప్రశస్తము తరువాతనే ఏ దేవుని విగ్రహాన్నైనా ఉంచుకోవచ్చును. ఈ విషయముగా మీ ఇష్టదైవమును పెద్దగా ఉంచుకొని మీ ఇంటిదైవమును చిన్న ఉంచుకోవడం వల్ల ఏ ప్రమాదము లేదు. అయితే ప్రాముఖ్యత అనేది ఏవరి విషయములోనైనా ఒక్కటే అనే ఆలోచన వస్తుంది కదా. నేడు చాలామంది శ్రీ షిరిడి సాయినాథుని ఉంచుకొని కొలుస్తుంటారు తప్పులేదని గమనించాలి. భగవంతుని పై దృష్టి వుంచడము ప్రాముఖ్యత గలదు. శ్రద్ధ లేకుండా భగవంతున్ని కొలవడం వల్ల ఏ ప్రయోజనం లేదు.

450. ప్రతి దినము మీ గృహముయందు గల దైవమునకు తప్పని సరిగా నైవేద్యమును ఏర్పాటు చేయండి.

451. నైవేద్యముగా మీరు తీసుకొనే ఆహారము చాలును లేదా పాలలోకి చక్కెర వేసి దేవునికి సమర్పించుకోవడం చేయాలి. కాసేపు అయిన తరువాత లేదా సాయంత్రం అయినను ఆ పాలను సేవించడము శుభకరము. ఈ క్షీరము ప్రసాదసమము.

452. పాలు, చక్కెర సమర్పించుకునే స్తోమత లేనివారు కనీసం ఒక గ్లాసు నీళ్ళలోకి కాసింత చక్కెరను వేసి నైవేద్యంగా ఉంచాలి. లేదా నీళ్ళలోకి కాసింత బెల్లపు వడకలు వేసి భగవంతునికి వినయవిధేయలతో, ఎంతో ఆప్యాయతతో సమర్పించుకోవడం ఊహించరాని శుభ పరిణామాలకు తొలిమెట్టు.

453. దేవుడా మాకు అది ఇవ్వు, ఇది ఇవ్వు అని ప్రార్థించడం కన్నా ఆయనకు మనం ఆప్యాయతతో ఏదైనా ఒకటి సమర్పించుకోవడం శ్రేష్ఠము. మనకు ఏమి ఇవ్వాలో ఆయనకు బాగా తెలుసు.

454. అనాథరక్షకుడు, ఆపద్బాంధవుడు, అయిన సర్వేశ్వరుని ప్రార్థించడం శుభము.దేవుడు ఎవరు అనేది ముఖ్యముకాదు. మీ ప్రార్థన ఎంత ప్రశాంతతగా, మలినంలేని బుద్ధితో ప్రార్థించడం ముఖ్యము.

455. ప్రతి క్షణము అది ప్రసాదించు, ఇది ప్రసాదించు అని ప్రార్థించడం వద్దు.

456. నిష్కల్మషమైన, నిర్మలమైన హృదయముతో, ప్రశాంత చిత్తముతో కనీసం దినమునకు రెండు నిమిషాలు అయినా భగవంతునికి కేటాయించండి. ఆ రెండు నిమిషాల సమయంలో ఏ ఇతర ఆలోచనలు లేకుండా చూసుకొండి.

457. ప్రతిదినము దీపము వెలిగించడము తప్పని సరి.

458. ఐదు రకాలు లేక కనీసం మూడు రకాలు అయినా నూనెను కలుపుకొని ఒక సీసాలో వుంచుకొని లేదా స్టీలు డబ్బాలో వుంచుకొని దీపము కొరకు ఈ నూనెను వాడుకోవడము ఉత్తమము.

459. భగవంతునికి శ్రద్ధతో పూలు మరియు పండ్లు సమర్పించుకోవడం మహోత్తమము.

460. దేవునికి రెండు దీపాలు వెలిగించి దూపము వేసి పూలు, పండ్లు సమర్పించి నైవేద్యము ఏర్పాటు చేసి భక్తితో ప్రార్థన చేయడము సర్వోత్తమము.

461. దైవము తలిస్తే ఏదైనా జరుగుతుందనేది ఎప్పుడూ ఊహలో ఉంచుకోవడం మంచిది.

462. సర్వశక్తిమంతుడు, ఆజేయుడు, నిత్యానందుడు, విశ్వపాలకుడే భగవంతుడు. వీరిని ప్రార్థించడము వలన సకల శుభములు కలిగి మనశ్శాంతి జీవనము ప్రసాదితము కాగలదు.

463. గృహముయందలి అన్ని గదులయందు సాంబ్రాణి పొగను వేయడం ప్రశస్థము అనాదిగా ఈ ఆచారము వస్తున్నది. అయితే నేడు వెయ్యికి ఒక్కరు సాంబ్రాణి పొగను వేస్తూండవచ్చును.

464. సినిమాలు చూడటానికి సమయం ఉంటుంది, టి.వి.ని వీక్షించడానికి, స్నేహితులతో సవాళ్ళు కొట్టడానికి, అనవసరంగా సమయం వ్యర్థం చేసుకోవడానికి మనసు అంగీకరిస్తూంటుంది. అయితే దేవుని విషయములో సమయము చిక్కదు. ఇక్కడ సమయము చిక్కదు అనేది లేదు. మనకు శ్రద్ధ లేదు అనేది ఒప్పుకోవాలి.

465. ప్రతివారము సాధ్యమైనంతవరకు శనివారము లేదా మీకు ఇష్టమైన రోజు దేవుని విగ్రహాలను కడగడం చాలా మంచిది. కొందరు ప్రతి దినము దేవుని విగ్రహాలను కడిగి పూజలు చేస్తూంటారు. వీరికి మహా పుణ్యం సంప్రాప్తిస్తుంది.

**బెడ్ రూమ్ :**

దినములో ఒక వ్యక్తి ఎక్కడ తిరిగిననూ చిట్టచివరికి ఇంటికి చేరుకుంటాడు. దినమునకు 24 గంటలు అందులో పగలు 12 గంటలు తీసివేస్తే రాత్రికి 12 గంటలు ఉంటుంది. రాత్రి మనిషి తప్పనిసరిగా నిద్ర రూపంలో విశ్రాంతి తీసుకుంటాడు. సాధారణంగా ఒక వ్యక్తి 7 గంటల నుండి 9 గంటల వరకు నిద్రకు కేటాయిస్తాడు. కొందరు, కష్టపడే వ్యక్తిత్వం గలవారు ఒకరోజుకు 6 గంటల నుండి 7 గంటలు మాత్రమే నిద్రకు కేటాయిస్తాడు.

మన పూజ్య బాపూజీ (మహాత్మా గాంధీ) దినమునకు కేవలం 4 గంటలు మాత్రమే నిద్రకు కేటాయించేవారట.

ఒక వ్యక్తి ఒక దినములో ఎక్కువ సమయం ఎక్కడ ఉండునో ఆ స్థలం యొక్క వాస్తు ప్రభావం అతనిపై ఉండును. సాధారణంగా ప్రతి ఒక్కరూ ఎక్కువ సమయం పడకగదిలోనే గడుపుతారు. కావున పడకగదిని వాస్తు శాస్త్రరీత్యా చక్కగా నిర్మించుకొని ఏర్పాటు చేసుకోవాలి. ఆ తరువాత గృహములో ఎక్కువ సమయం పడక గదిలో కాక, వేరే గదిలో ఉండేట్లయితే ఆ గదిని కూడా వాస్తుశాస్త్రరీత్యా చక్కగా నిర్మించుకున్నచో అద్భుతమైన ఫలితములను త్వరగా పొందవచ్చును. కొన్ని నిర్మాణములు వాస్తుశాస్త్రరీత్యా సరిగా లేకపోయిననూ పడకగది వాస్తుశాస్త్రరీత్యా ఉన్నట్లయినచో వారికి చెడు ఫలితములు తప్పి మంచి ఫలితములు వచ్చే అవకాశం ఉంటుంది. అయినా మొత్తం నిర్మాణమంతయూ వాస్తుశాస్త్రరీత్యా ఉన్నట్లయితే ఎక్కువ కాలము మంచి ఫలితాలు సంపూర్ణంగా పొందే అవకాశం మెండు.

**"శుభవాస్తు"** సంపూర్ణవాస్తు పుస్తకంలో ఈ పడక గదుల గురించి చాలా వివరంగా పొందుపరచడం జరిగినది.

466. గృహముయందలి పడకగదిని నైఋతి భాగంలో నిర్మించుకోవడం శ్రేయస్కరము.

467. గృహ యజమాని ఎల్లప్పుడూ నైఋతి గదియందు విశ్రమించడం వల్ల శుభములు జరుగును. బయటకు వెళ్ళాలన్న, ఈశాన్యం నడక వచ్చి మంచి ఫలితములు త్వరగా వచ్చును.

468. గృహ యజమాని నైఋతి భాగంలో విశ్రమించాలి. వీరి కుమారులు నైఋతిగదికి ఆనుకొని వున్న, వాయవ్యపు దిక్కుగా గల గదిలో మరియు నైఋతి గదికి ఆనుకొని వున్న ఆగ్నేయపు దిక్కుగా గల గదిలో విశ్రమించాలి.

469. కొందరు నైఋతి భాగమున స్టోర్‌రూంను ఏర్పాటు చేసుకొని, ఈ స్టోర్ రూంకు ఉత్తర భాగముయందు లేదా తూర్పు భాగం యందు గల గదిలో పడక గదిని నిర్మాణం చేసుకొని విశ్రమిస్తారు. ఈ పద్ధతి ప్రశస్తమైనది. ఒకవేళ మీకు గృహంయందు ఇటువంటి అనుకూలత ఉంటే ఈ విధానమునే పాటించండి.

470. నైఋతి భాగంలో గల పడకగది ఫ్లోరింగ్‌లెవల్‌ను బాగా ఎత్తుగా చేసుకోవడం చాలా మంచిది.

471. ఈ ఫ్లోరింగ్ లెవల్ అనునది మిగిలిన గృహం యందలి ఫ్లోరింగ్ లెవల్ కన్నా 6 ఇంచుల పై మేరకు ఎత్తు ఉండడం ప్రశస్తము.

472. ముఖ్యంగా పడకగదిలో ఈశాన్యము పెరుగులాగున నిర్మాణం వున్నచో అన్నీ శుభములే జరుగును.

473. పడక గదిలో ఏ మాత్రం వాస్తుశాస్త్రరీత్యా చిన్న తప్పు వున్ననూ ఆ ప్రభావము ఆ గృహస్థులపై చూపించడం జరుగును.

బెడ్‌రూంలు రెండు రకాలు.

1) అటాచ్‌డ్ బెడ్‌రూం

2) నాన్‌అటాచ్‌డ్ బెడ్‌రూం

అటాచ్‌డ్ బెడ్‌రూం అనగా పడకగదిలోనే బాత్‌రూం వుండడాన్ని అటాచ్‌డ్ బెడ్‌రూం లేదా మాస్టర్ బెడ్‌రూం అని అంటారు.

474. అటాచ్‌డ్ బెడ్‌రూం విషయంలో గృహస్థులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిచో చిన్న పొరపాటుకుగాను ఎక్కువ నష్టాన్ని చూడవలసి ఉంటుంది.

475. పడకగదిలో ఈశాన్యము పెరగడాన్ని ఈ బాత్‌రూంల ఏర్పాటు వల్ల బాగా చేసుకోవచ్చు. గృహస్తులకు ఇది మంచి అవకాశము.

(**"శుభవాస్తు"** పుస్తకములో ఈ బెడ్‌రూంలో బాత్‌రూంలను ఎక్కడ, ఏవిధంగా, ఎలా ఏర్పాటు చేసుకోవాలో చక్కగా నమూనా పటములతో సహా వివరించడం జరిగినది. అన్ని ప్రముఖ పుస్తకాల షాపులయందు మరియు బస్టాండ్‌ల యందలి పుస్తకముల షాపులయందు ఈ **"శుభవాస్తు"** పుస్తకం లభించును.)

476. నాన్‌అటాచ్‌డ్ బెడ్‌రూంలకు ద్వారమును ఈశాన్య భాగంలో ఏర్పాటు చేసుకోవడం వల్ల శుభకరమైన ఈశాన్య నడక ఫలితమును గృహస్తులు పొందగలరు. అదే అటాచ్‌డ్ బెడ్‌రూంలలో పడకగదినుండి బయటకు వెళ్ళుటకు ద్వారమును ఈశాన్య భాగంలో ఏర్పాటు చేసుకున్ననూ ఈ బాత్‌రూంల వల్ల శుభము, అశుభము జరిగే అవకాశము ఎక్కువ. కావున పడక గదిలో బాత్‌రూంను వాస్తుశాస్త్రరీత్యా సరైన విధానముగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే గృహస్తులకు వాస్తు శాస్త్ర శుభఫలితములు పొంది అభివృద్ధిని, విజయాన్ని సాధించుకోగలరు.

477. గృహముయందు పడకగది నైఋతి భాగంలో ఏర్పాటు చేసుకుంటాము. ఈ పడక గదికి బాత్‌రూంను ఇంటి పారును తప్పి బయటకు వేసుకోవడం వల్ల చాలా నష్టాలను గృహస్తులు చూడవలసి ఉంటుంది. నిర్మాణమునకు ముందే ఓ అనుభవజ్ఞుడైన వాస్తుశాస్త్రవేత్తచే తగిన సలహాను పొందడం వల్ల జీవనము సుఖవంతమగును.

478. చిన్న పొరపాటు పెద్దదై మనశ్శాంతిని నశింపచేయును.

479. ఎక్కువ సమయము మానవులు పడకగదిలో ఉందురు. కావున వాస్తుశాస్త్ర రీత్యా పడకగదిని సరైన విధానములో

నిర్మించుకొని అద్భుతమైన ఫలితాలను పొందుదురని ఆశిస్తాను.

### స్టోర్‌రూం :

480. స్టోర్‌రూంలను సామాన్లగది అని పిలుచుకోవడం తెలిసినదే కదా!
481. స్టోర్ అనగానే నైఋతి భాగములో ఏర్పాటు చేసుకోవడం మంచిది అని తెలుసుకోవాలి.
482. మీ గృహములో స్టోర్‌రూంను నైఋతి భాగములో ఏర్పాటు చేసుకొనేట్లయితే ఫ్లోరింగ్ లెవల్‌ను కనీసం 6 ఇంచులైననూ పెంచి లేదా ఒక అడుగు పెంచుకున్ననూ చాలా మంచిదని గమనించాలి.
483. స్టోర్‌రూంలో చిన్నపాటి కిటికీ ఏర్పాటు చాలును.
484. కొద్దిగైనా గాలి, స్టోర్‌రూంలోనికి వచ్చిపోవడం మంచిది.
485. చిన్నపాటి కిటికీ వల్ల వెలుతురు కూడా వస్తుంది.
486. నైఋతి గదియందు గల స్టోర్‌రూంలో పెద్ద కిటికీలను ఏర్పాటు చేసుకోరాదు.
487. స్టోర్‌రూంను కొలతలతో నిమిత్తం లేకుండా నిర్మించుకోవచ్చును.
488. స్టోర్‌రూం వల్ల నైఋతి భారమై గృహస్తునికి భద్రతగల జీవనము లభించును.
489. సాధ్యమైనంతవరకు స్టోర్‌రూంలో ఎలక్ట్రికల్ వర్క్ చేయించకపోవడమే మంచిది.
490. ఒక లైటు మాత్రం ఉండులాగున వైరింగ్ ఏర్పాటు చేసుకోవాలి. అవసరమనుకుంటే రెండు లైట్లు ఏర్పాటు చేసుకోవచ్చు.
491. స్టోర్‌రూంలో అటకలు నిర్మించడం చాలా మంచిది.
492. స్టోర్‌రూంలో పెద్ద అటకను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమము.
493. అటకలను దక్షిణ, పశ్చిమ, నైఋతి భాగములలో వేసుకోవడం ప్రశస్తము.
494. ఒకవేళ తూర్పు గోడకు మరియు ఉత్తరము గోడకు అటక వేసుకున్ననూ పెను ప్రమాదము ఏమియూ రాదు. ఎందుకనగా స్టోర్‌రూం ఉన్నదే నైఋతిభాగంలో కదా.
495. స్టోర్‌రూం నిండుగా షెల్ఫ్‌లను ఏర్పాటు చేసుకోవడం ప్రశస్తము.
496. ఈ షెల్ఫ్‌లను పశ్చిమ, దక్షిణ గోడకు ఆనించి నిర్మించుకోవాలి.
497. స్టోర్‌రూంకు ద్వారమును ఉత్తర ఈశాన్యము లేదా తూర్పు ఈశాన్యములో ఏర్పాటు చేసుకోవడం బాగు.
498. ఒక వేళ అనుకూలము లేకపోయినచో తూర్పు భాగము లేదా ఉత్తర భాగములో ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చు.
499. స్టోర్‌రూంను గృహముయందు నైఋతి భాగములో ఏర్పాటు చేసుకోవడానికి అనుకూలం లేకపోతే లేదా ఇష్టం లేకపోతే, సాధ్యమైనంత వరకు గృహముయందలి దక్షిణ భాగం యందు లేదా పశ్చిమ భాగము యందు నిర్మించుకోవడం మంచిది.
500. ఎటువంటి పరిస్థితులలోనూ స్టోర్‌రూంను ఉత్తర, తూర్పు, ఈశాన్య భాగముల యందు ఏర్పాటు చేసుకోరాదు.
501. ఒకవేళ ఉత్తర, తూర్పు, ఈశాన్య భాగములలో స్టోర్‌రూంను ఎక్కడైనా ఏర్పాటు చేసుకున్నట్లయితే ఆలస్యం చేయక వెంటనే తొలగించుకోవాలి.

### అండర్‌గ్రౌండ్ :

502. అండర్‌గ్రౌండ్‌ను గృహములో ఈశాన్య భాగములో మాత్రమే వేసుకున్నచో వాస్తురీత్యా అనుకూలములు పొందవచ్చును.
503. ఇప్పటివరకు నేను ఒక్క గృహస్థునికి మాత్రమే అండర్‌గ్రౌండ్ ప్లానును ఇవ్వడమైనది.
504. వెయ్యి గృహాలకైననూ ఒక్క గృహముయందు కూడా అండర్‌గ్రౌండ్ కావాలని గృహస్థులు అడగడం లేదు.
505. మొత్తం గృహమును నాలుగు భాగాలుగా ఊహించుకొని విభజించుకున్నచో ఈశాన్య భాగములో మాత్రమే ఈ అండర్‌గ్రౌండ్‌ను ఏర్పాటు చేసుకోవాలి.
506. ఆగ్నేయ భాగము, వాయవ్య భాగము మరియు నైఋతి భాగములలో ఈ అండర్‌గ్రౌండ్‌ను ఏర్పాటు చేసుకోరాదు.
507. దక్షిణ, పశ్చిమ, నైఋతి భాగములయందు అండర్‌గ్రౌండ్‌ను వేసుకోరాదు.
508. ఒకవేళ అండర్‌గ్రౌండ్‌ను ఈశాన్య భాగములో నిర్మించుకున్ననూ, గృహము నకు తూర్పు మరియు ఉత్తర స్థలములు కొన్నా, వాటిని గృహములోకి కలుపరాదు. ఇలా కలిపితే మొత్తం ప్రహారీకంతయూ ఈశాన్యం భాగములో వేసుకున్నాము అని అనుకున్న అండర్‌గ్రౌండ్ నైఋతికి వెళ్ళే అవకాశం ఉంటుంది. చెడు ఫలితాలను చూడవలసి ఉంటుంది.
509. గృహములో తూర్పు మరియు ఉత్తర ప్రాంతము బాగా ఎక్కువగా ఉన్నచో, గృహములో అండర్‌గ్రౌండ్‌ను ఏర్పాటు చేయకపోవడం చాలా మంచిది.
510. గృహమునకు తూర్పు మరియు ఉత్తర ప్రాంతము తక్కువగా ఉన్నచో అప్పుడు అవసరమనుకుంటే అండర్‌గ్రౌండ్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు.
511. ఒకవేళ గృహమునకు ప్రహారీ స్థలము అనేదే లేకపోతే గృహ సరిహద్దుల తరువాత ఇతరుల గృహములు ఉన్నట్లయితే ఈశాన్య భాగములో అండర్‌గ్రౌండ్ నిర్మించుకున్నట్లయితే ఊహించని శుభ ఫలితములు గృహస్తులు పొందెదరు.

### గృహములో హెచ్చు తగ్గులు :

512. గ్రామములలో గృహములో హెచ్చు తగ్గులను గమనించవచ్చును.
513. పట్టణాలలో గృహముయందు ఫ్లోరింగ్‌ను ఒకటే లెవల్‌లో కట్టుకుందురు.
514. ఈనాడు పట్టణాలలో కూడా వాస్తు పుణ్యమాని గృహముయందు దక్షిణ, పశ్చిమ, నైఋతి భాగములయందు ఫ్లోరింగ్ లెవల్‌ను ఎత్తుగా నిర్మించుకుంటున్నారు. ఇది చాలా మంచి పద్ధతి.
515. గృహముయందు దక్షిణ, పశ్చిమ, నైఋతి భాగములు ఎత్తుగా ఉండడం వలన భద్రత గల జీవనం, ఆరోగ్యము బాగుండడం, ధనం నిల్వ ఉండడం, ఇతరత్రా శుభకరమైన పరిమాణములను అందుకోవచ్చును.
516. గృహములో ఉత్తర, తూర్పు మరియు ఈశాన్య భాగములో ఎత్తు ప్రదేశము ఉన్నచో జీవనము భారమగును. అసంతృప్తి కరమైన జీవనము గృహస్తులు అనుభవించెదరు.

### గృహములో టి.వి.ని ఎక్కడ ఉంచుకోవాలి ?

517. "శుభవాస్తు" పుస్తకములో టి.వి.ని ఎక్కడ ఉంచుకోవాలి? అనే విషయమై ఎక్కువగా చర్చ జరిగినది. ఈ రచన చాలా నవ్వు తెప్పించిందని ఎక్కువ మంది పాఠకులు నన్ను అభినందించారు. స్పష్టమైన మీ ఆలోచనను అభినందిస్తున్నామని తెలిపినారు. మీ అందరికీ నా ధన్యవాదములు. కర్నూలు నగరం యందలి ఒక హిందీ లెక్చరర్ మాత్రం రచన చాలా బాగుందనియూ, అయితే టి.వి.ని ఎక్కడ ఉంచాలి అనే విషయం చివరిలో తెలపలేకపోయారు, ఇది మాత్రం నన్ను కాస్త అసంతృప్తికి గురిచేసిందని మేడం గారు తెలిపారు. నా ఉద్దేశ్యం ఒక్కటే. టి.వి.ని ఎక్కువ సమయం చూస్తూ గడపడం ప్రమాదం. విజ్ఞాన విషయంగా టి.వి.ని వీక్షించండి. ఈ పుస్తకములో మాత్రం టి.వి.ని ఎక్కడ ఉంచాలో తెలుపుతాను.

518. టి.వి. స్టాండ్‌పై టి.వి.ని ఉంచి హాలులో ఉత్తరము, తూర్పు భాగములయందు టీ.వి.ను ఉంచడం మంచిది.

519. హాలులో గృహస్తులు దక్షిణ, పశ్చిమ లేదా నైఋతి భాగములయందు కూర్చొని టీ.వి.ని వీక్షించడం మంచిది.

520. టీ.వి.ని నైఋతి భాగంలో ఉంచడం వల్ల గృహస్తులు దీనికి వ్యతిరేక దిశలో కూర్చొని నైఋతి భాగమును ఎక్కువగా చూచెదరు. ఇది అంత మంచి పద్ధతి కాదు.

521. నైఋతి భాగము యందు టీ.వి.ని ఉంచుకున్నచో దీనికి వ్యతిరేక దిశలైన ఈశాన్య భాగములో ఫర్నీచరును ఉంచి గృహస్తులు నైఋతిని ఎక్కువగా చూస్తారు. గృహస్తులు ఎప్పటికీ దక్షిణ, పశ్చిమ, నైఋతి భాగములయందు ఆశీనులు కావడం శ్రేయస్కరం.

### నగదు బీరువాలు :

522. నగదు బీరువాలనే సేఫ్ అని కూడా అందురు. ఇనప్పెట్టె అనికూడా చాలా ప్రాంతాలలో వాడుకలో ఉంది.

523. తప్పనిసరిగా సేఫ్‌ను నైఋతి గదియందలి నైఋతి భాగంలోనే ఉంచాలి. ఒకవేళ ఇంకొక గదిలో ఉంచుకోవలసి వస్తే ఆ గదియందు కూడా సేఫ్‌ను నైఋతి భాగములో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి.

524. సేఫ్‌ను ఉత్తర ముఖంగాగానీ లేదా తూర్పు ముఖంగా గానీ ఉంచుకోవాలి. అప్పుడు సేఫ్‌ను తెరుచునప్పుడు గృహస్తుడు దక్షిణము లేదా పశ్చిమ వైపును చూస్తాడు.

525. చిన్నపాటి అరుగును కట్టి లేదా బలమైన చెక్కను ఉంచి దానిపై సేఫ్‌ను ఉంచుకోవడం చాలా మంచిది.

526. సేఫ్‌ను సాధ్యమైనంతవరకు తూర్పు, ఉత్తర మరియు ఈశాన్య గదులలో ఉంచుకోకుండా చూసుకోవాలి.

527. సాధ్యమైనంతవరకు సేఫ్‌ను దక్షిణ పశ్చిమ నైఋతి గదులయందు మాత్రమే ఉంచుకోవడం మంచిది.

### అటకలు :

528. అటకలనే కప్‌బోర్డ్స్ అని కూడా అంటారు.

529. ఈశాన్యం గదిలో తప్పించి గృహములో ఏ గదిలోనైననూ అటకలను వేసుకోవచ్చును.

530. తప్పనిసరిగా ఈశాన్యం గదిలో అటకలను వేసుకోవలసిన పరిస్థితులు వస్తే దక్షిణము మరియు పశ్చిమ గోడలకు మాత్రమే అటకలను వేసుకోవాలి.

531. సాధ్యమైనంతవరకు ఈశాన్య భాగములో అటకలను వేసుకోకుండా చూసుకోవడం మంచిది.

532. ఇతర ఏ గదిలో అటకలను వేసుకున్ననూ తూర్పు మరియు ఉత్తర గోడలను వదిలి నిర్మించుకోవచ్చు.

533. దక్షిణ మరియు పశ్చిమ గోడలకు ఆనించి వేసుకొన్న అటకలు తూర్పు మరియు ఉత్తర గోడలకు తగలకుండా వేసుకోవడం చాలా మంచిది.

534. నైఋతి గదిలో అటకలు తప్పనిసరి.

### కిటికీలు (విండోలు)

535. కిటికీలను ఒక్క నైఋతి గదిలో తప్ప ఇతర ఏ గదిలోనైనా అతి జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం లేదు.

536. కొన్ని పరిస్థితులలో మాత్రం ప్రతి ఒక్క కిటికీని వాస్తు శాస్త్రరీత్యా జాగ్రత్తలు తీసుకోల్సిన అవసరం ఉంటుంది.

537. నైఋతి గదిలో ఎక్కువ కిటికీలు రాకుండా చూసుకోవాలి.

538. నైఋతి గదిలో ఒక కిటికీని ఏర్పాటు చేసుకోవచ్చు. అవసరం అనుకుంటే, తప్పదనిపిస్తే రెండు కిటికీలను ఏర్పాటుచేసుకోండి. ఇంతకుమించి ఎక్కువ కిటికీలను నైఋతి గదిలో ఏర్పాటు చేసుకోవడం మంచిది కాదు.

539. ఈశాన్యం గదిలో ఎన్ని కిటికీలు ఉంటే అంత మంచిదని గమనించాలి.

540. గృహములో కిటికీలు ఉంచేందుకు వాస్తు శాస్త్రరీత్యా ఒక విధానం ఉన్నది.

541. ప్రతి గదికి ద్వారమును ఈశాన్యములో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. అది తూర్పు ఈశాన్యంగాని లేదా ఉత్తర ఈశాన్యం కానీ కావచ్చును.

542. ఈశాన్యములో వచ్చిన ద్వారములకు ఎదురుగా గోడలకు కిటికీలను ఉంచుకోవడం సరైన విధానము.

543. గృహములో గల కిటికీలకు ఒక లెక్క అంటూ ఏమీ లేదు. మొత్తం గృహమునకు ఒక కిటికీ వచ్చినా లేదా 30 కిటికీలు వచ్చిననూ ఏమీలేదు. ఇన్ని కిటికీలు మాత్రమే ఉంచుకోవాలి అనునది సరికాదు.

544. వాకిలికి, కిటికీ పంచ పోటు వచ్చు లాగున సాధ్యమైనంత వరకు కిటికీలను ఏర్పాటు చేసుకోవద్దు.

545. ఈశాన్యము గదిలో కిటికీలు ఎంత పెద్దగా ఉంటే అంత మంచిది.

546. దక్షిణ, పశ్చిమ గదులలో చిన్నసైజు కిటికీలను బిగించుకోవాలి.

547. దక్షిణ, పశ్చిమ గదులలో ఎంత తక్కువ కిటికీలు వుంటే అంత మంచిది.

548. ఉత్తర, తూర్పు గదులలో పెద్దసైజు కిటికీలను బిగించుకోవాలి.

549. ఉత్తర, తూర్పు గదులలో ఎంత ఎక్కువ కిటికీలు వుంటే అంత మంచిది.

550. నైఋతిలో గల కిటికీలు ఎంత చిన్నగా ఉంటే అంత మంచిదని గమనించాలి.

551. ఏ గదికైననూ నైఋతి భాగములో కిటికీలు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి.

552. ఉదాహరణకు పశ్చిమ గది, వాయువ్య గది, దక్షిణపు గది లేదా ఆగ్నేయము గది.

553. కిటికీలకు ఊచలను ఎలాగైనా బిగించుకోవచ్చు. ఊచలను ఎలా బిగించుకున్నా ఒక్కటే. దొంగలు లోపలికి రాకుండా జాగ్రత్తగా బిగించుకోండి.

**మరుగుదొడ్లు మరియు గుంతలు :**

554. గృహము యందు కాక గృహము బయట మరుగుదొడ్డి నిర్మాణం ఉత్తమమైనది.

555. నేటి సమాజ పరిస్థితుల దృష్ట్యా స్థలాభావము రీత్యా అధిక జనాభా పోటు మూలకంగా స్థలము చాలా కుదించుకొని గృహమును నిర్మించుకోవలసిన పరిస్థితులు దాపురించాయి. కావున గృహము యందే మరుగుదొడ్లను నిర్మించుకోవడం జరుగుతున్నది.

556. మరుగుదొడ్డిలో కృత్యము తీర్చుకొను సమయంలో తూర్పు మరియు పశ్చిమ ముఖంగా కూర్చోకుండా లెట్రిన్ బేసిన్‌ను ముందుగానే జాగ్రత్తలు తీసుకొని దక్షిణము లేదా ఉత్తర ముఖంగా కూర్చొను విధంగా ఏర్పాటు చేసుకోవాలి.

557. ఇంటిలో పిల్లలు కలవారు ప్రతి పది దినములకు ఒకసారి మరుగుదొడ్డిని శుభ్రము చేయించుకోవడం ఆరోగ్యరీత్యా క్షేమకరం.

558. మరుగుదొడ్లను వాయవ్యములోను లేదా ఆగ్నేయములోను ఏర్పాటు చేసుకోవచ్చు.

559. వాయవ్యములో ఏర్పాటు చేసుకొను మరుగుదొడ్డి విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

560. మరుగుదొడ్డి గది, గృహము యొక్క ఉత్తరముగోడ మరియు ఇంటి ఉత్తరపు ప్రహారీ గోడను తాకకుండా చూసుకోవాలి.

561. వాయవ్యములో ఏర్పాటు చేసుకొనే మరుగుదొడ్డి గది (లెట్రిన్) విషయంలో ఇంకొక జాగ్రత్త కూడా తీసుకోవాలి. అదేమంటే ముఖ్య గృహమునకు మరియు ఇంటి ప్రహారీకి ఈ మరుగుదొడ్డి గది తగులరాదు. అనగా ఆనుకొని నిర్మాణం చేయరాదు.

562. గృహముకు మరియు మరుగుదొడ్డి గదికి మధ్య ఎంత ఖాళీ స్థలము వచ్చునో చూసుకొని అంతకన్నా ఎక్కువ ఖాళీ స్థలమును మరుగుదొడ్డి గదికి మరియు ఇంటి ఉత్తర ప్రహారీకి మధ్యలో ఉండులాగున జాగ్రత్తలు తీసుకోవాలి.

563. ఆగ్నేయములో ఏర్పాటు చేసుకొను మరుగుదొడ్డి గది విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. మరుగుదొడ్డి గది, గృహం యొక్క తూర్పు గోడ మరియు ఇంటి తూర్పు ప్రహారీ గోడను తాకకుండా చూసుకోవాలి.

564. మరుగుదొడ్డి గది, గృహము యొక్క తూర్పు గోడ మరియు ఇంటి తూర్పు ప్రహారీ గోడను తాకకుండా చూసుకోవాలి.

565. ఆగ్నేయములో ఏర్పాటు చేసుకొనే మరుగుదొడ్డి గది (లెట్రిన్) విషయంలో ఇంకొక జాగ్రత్త కూడా తీసుకోవాలి. అదేమంటే ముఖ్య గృహమునకు మరియు ఇంటి ప్రహారీకి ఈ మరుగుదొడ్డి గది తగులరాదు. అనగా ఆనుకొని నిర్మాణం చేయరాదు.

566. గృహముకు మరియు మరుగుదొడ్డి గదికి మధ్య ఎంత ఖాళీ స్థలము వచ్చునో చూసుకొని అంతకన్నా ఎక్కువ ఖాళీ స్థలమును మరుగుదొడ్డి గదికి మరియు ఇంటి తూర్పు ప్రహారీకి మధ్యలో ఉండులాగున జాగ్రత్తలు తీసుకోవాలి.

567. మరుగుదొడ్డి గదికి ద్వారము మాత్రము ఈశాన్యములోనే ఉండాలి.

568. నైఋతి భాగంలో సాధ్యమైనంతవరకు మరుగుదొడ్డిని ఏర్పాటు చేసుకోవద్దు.

569. ఒకవేళ నైఋతి భాగములో మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకోవలసి వస్తే ఇంటి

**వసారాలు (వరండాలు) :**

570. ఇప్పుడంటే వసారాలను వాస్తురీత్యా సరిగా నిర్మించుకోవడం జరుగుతున్నది. అదే పూర్వకాలమైతే ఎటుపడితే అటు వసారాలను బిగించుకొనేవారు. (వేసుకొనేవారు). తూర్పు ఈశాన్యము మరియు ఉత్తర ఈశాన్యములో వేసుకొనే వాలు వసారాల వల్ల ఊహించని శుభఫలితములను గృహస్థులు రుచిచూడగలరు.

571. తూర్పు ఈశాన్యములో వాలు వసారా వేసుకొనే సమయంలో ఈశాన్య భాగము కోత పడకుండా వాలు వసారా బిగించుకోవాలి. (వేసుకోవాలి)

572. ఉత్తర ఈశాన్యములో వాలు వసారా వేసుకొనే సమయంలో ఈశాన్య భాగము కోత పడరాదు.

573. గృహమునకు తూర్పు ఈశాన్యము, ఉత్తర ఈశాన్యము ఖాళీ ఉన్నప్పుడు, తూర్పు మరియు ఉత్తరములలో ఈశాన్యము తెగకుండా వాలువసారా వేసుకోవడం వల్ల అనేక శుభఫలితములు ఇచ్చును.

574. తూర్పు మరియు ఉత్తరము వాలు వసారాలను ఈశాన్యమును కవర్ చేయకుండా వేసుకున్నట్లయితే దుష్ఫలితములను ఎదుర్కోవలసి ఉంటుంది.

575. వాలు వసారాను ఎప్పటికీ దక్షిణము మరియు పశ్చిమ భాగములలో వేసుకోరాదు.

576. దక్షిణము మరియు పశ్చిమ భాగములలో ఎత్తువసారాను వేసుకొనే సమయంలో జాగ్రత్తలు తీసుకోవలెను.

577. దక్షిణము మరియు పశ్చిమ భాగములలో ఎత్తువసారాలను ఏర్పాటు విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి.

578. దక్షిణ భాగ గృహమునకు వాలు వసారాను గృహము కన్నా ఎత్తు ఉండునటుల మరియు దీనిపై పడు నీరు గృహము మీదుగా పారునట్లు బిగించుకోవలెను.

579. పశ్చిమ భాగ గృహమునకు ఎత్తు వసారాను గృహము కన్నా ఎత్తు ఉండు నటుల మరియు దీనిపై పడు నీరు గృహము మీదుగా పారునట్లు బిగించుకోవలెను.

580. ప్రహరీలో ఈశాన్య భాగము భూమి మట్టము ఎత్తుగా ఉన్న గృహస్తులు, ఆ ఎత్తు ప్రాంతమును తొలగించడానికి అనుకూలం లేకపోయినచో తూర్పు మరియు ఉత్తరముల యందు ఈశాన్యము తెంపు లేకుండా ఈ వాలు వసారాలను వేసుకున్నట్లయితే ఎత్తైన ఈ ఈశాన్య భాగ దోషబలము కాస్త తగ్గించుకున్నట్లవుతుంది.

581. పై విధానముగానే పశ్చిమ భాగములో కొద్దిగా మాత్రమే పల్లమైనట్లయితే ఆ పల్లమును ఎత్తు చేసుకోవడానికి అనుకూలం లేకపోయినట్లయితే తూర్పు యందు ఈశాన్యము తెంపు పడకుండా వాలు వరండాను బిగించుకున్నట్లయితే పల్లమైన పశ్చిమ భాగ దోషబలమును కొద్దిగా తగ్గించుకున్నట్లవుతుంది.

582. పశ్చిమ భాగమున ఎత్తు వసారాను ఏర్పాటు చేసుకున్నట్లయితే పై దోషము కూడా కాస్త హరించును.

583. ఏది ఏమైననూ పశ్చిమ భాగములో పల్లముండడం ప్రమాదం. ఆలస్యం చేయక పల్లమును ఎత్తు చేసుకోవాలి. గృహముయందలి భూమి మట్టముకన్నా ఎత్తుగా వుండునటుల పశ్చిమ భాగములో మట్టి పోసుకొని గానీ, బండలు పరుచుకొని గానీ ఇతరత్రా పద్ధతుల ద్వారా పశ్చిమమును ఎత్తు చేసుకోవడం శుభకరము.

584. ఒకవేళ పశ్చిమముయందు కల పల్లమును ఎత్తు చేసుకోవడానికి అనుకూలం లేకపోయినట్లయితే ఈ దోష పరిహారంగా పశ్చిమ ప్రాంతంలో ఎత్తు వరండాను వేసుకోవాలని తెలపడమైనది.

585. వాలు వరండాల వల్ల సత్ఫలితాలు అనేకము. తూర్పు వాలు వరండా వల్ల కీర్తి ప్రతిష్ఠలు, ఆరోగ్యము, ఆనందము, మనశ్శాంతి, మాటా పలుకుబడి, సంఘములో గౌరవము ఇతర వాస్తు అనుకూలతలు తోడైతే దూర ప్రాంత ప్రయాణాలు మరియు అందులో ఊహించని విధమైన లాభములు, కొండకచో విదేశీ ప్రయాణం కద్దు, ఇతరములు.

586. ఉత్తర వాలు వరండాల వల్ల ధనము, ఆరోగ్యము, మానసిక ఆనందము, తదితరములు.

587. గృహమునకు తూర్పులో వరండాను వాలుగా కాక ఎత్తు వరండాగా నిర్మించుకున్నట్లయితే అనేక నష్టములు సంభవించును. సంఘములో పేరు పోవడం, అప్రతిష్ఠ, దురలవాట్లు, పక్షవాతం, రోగాలు, ఇతరులచే మాటపడటం, అవిద్య తదితరములు.

588. ఉత్తరములో వరండాను వాలుగా కాక ఎత్తు వరండాగా బిగించుకుంటే ధన నాశనం, సరిగా జరగని వ్యాపారంతో మానసిక అశాంతి, వ్యాధులు, గలాటాలు, చర్మవ్యాధులు, సుఖము లేని జీవితం, ఇత్యాది.

589. దక్షిణ భాగములో వరండాను ఎత్తుగా కాక వాలుగా బిగించుకున్నట్లయితే ధన నష్టము, అనారోగ్యము, వ్యాధులతో స్త్రీ బాధింపపడటం, స్త్రీ నిందలపాలవడం, నిలకడ లేని మనసు, అభద్రతా భావం, ఫైనాన్స్ సంస్థలచే ఋణ వసూళ్ళకు వత్తిళ్ళకు లోనుకావడం, తదితరములు.

590. పశ్చిమ భాగములో వరండాను ఎత్తుగా కాక, వాలుగా బిగించుకున్నట్లయితే అభద్రతా భావం, ఆక్సిడెంట్లు, పక్షవాతం, తగాదాలు, పెద్దరికం నిలబడకపోవడం, స్పష్టత లేని మాటలు, బిత్తర చూపులు, సహాయం కోసం ఇతరులను ఆశ్రయించడం, స్వశక్తి నశించిపోవడం, ఇతరత్రా.

### ఉపగృహాలు :

591. ఉపగృహాల వల్ల జరిగే మంచి, చెడ్డ అంతా ఇంతా కాదు.

592. ఉపగృహము నైఋతి ఉన్నట్లయితే అది చేసే మంచిని టన్నులతో కొలవ వలసి ఉంటుంది.

593. ఉపగృహము ఈశాన్యములో ఉన్నట్లయితే కే.జీ. రాళ్ళను కూడా ఎత్తలేని పరిస్థితులు ఎదురవుతాయి.

594. సాధ్యమైనంతవరకు నైఋతి భాగములో ఉపగృహము వచ్చు లాగున ప్లాన్ వేసుకోండి.

595. ఉపగృహము ముఖ్య గృహము యొక్క రూఫ్ (పైకప్పు) కన్నా ఎత్తు ఉండాల్సిన అవసరం లేదు.

596. కానీ ముఖ్య గృహము యొక్క ఫ్లోరింగ్ లెవల్ కన్నా ఉపగృహము యొక్క ఫ్లోరింగ్ లెవల్ ఎత్తుగా ఉండడం శ్రేష్ఠమని గమనించాలి.

597. ఉపగృహము వేసుకోవడం వల్ల గృహము బయట నైఋతి భాగ దోషములను తొలగించుకున్న వారమవుతాము.

598. నైఋతి భాగ ఉపగృహము వల్ల ముఖ్య గృహంయొక్క గృహస్థుడికి భద్రత కల్గిన జీవనమును ప్రసాదిస్తుంది. అకస్మాత్ జరిగే సంఘటనలనుంచి యజమానిని రక్షిస్తుంది.

599. గృహమును బట్టి ప్రహరీలో వాయవ్యంలో మరియు ఆగ్నేయభాగంలో ఉపగృహమును నిర్మించుకోవచ్చు. అయితే ఇక్కడ కొన్ని జాగ్రత్తలను తీసుకోవల్సి ఉంటుంది.

600. వాయవ్య భాగంలో ఉప గృహమును నిర్మించుకునే సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు ఏమనగా ముఖ్య గృహమునకు మరియు ఉపగృహమునకు మధ్య ఎంత ఖాళీ స్థలము ఉండునో ఇంత కన్నా ఎక్కువ ఖాళీ స్థలమును ఉపగృహమునకు మరియు ఉత్తర వాయవ్య ప్రహరీ గోడకు వదలవలసి ఉంటుంది.

601. ఆగ్నేయ భాగంలో ఉప గృహమును నిర్మించుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమనగా ముఖ్య గృహమునకు మరియు ఉపగృహమునకు మధ్య ఎంత ఖాళీ స్థలము ఉండునో ఇంత కన్నా ఎక్కువ ఖాళీ స్థలమును ఉపగృహమునకు మరియు తూర్పు ఆగ్నేయ ప్రహరీ గోడకు వదలవలసి ఉంటుంది.

602. ప్రహరీలో ఉపగృహమును ఈశాన్యంలో మినహా ఎక్కడ వేసుకున్ననూ ద్వారమును మాత్రం తప్పనిసరిగా తూర్పు ఈశాన్యంలో కాని ఉత్తర ఈశాన్యంలో గాని ఏర్పాటు చేసుకొనవలెను.

603. వాయవ్యంలో వున్న ఉపగృహం ఫ్లోరింగులెవల్ ముఖ్య గృహం ఫ్లోరింగ్ లెవల్ కన్నా కాస్త తక్కువగా ఉండవలెను.

604. ఆగ్నేయంలో వున్న ఉపగృహం ఫ్లోరింగులెవల్ కూడా ముఖ్య గృహం ఫ్లోరింగ్ లెవల్ కన్నా కాస్త తక్కువగా ఉండవలెను.

605. ఈశాన్యభాగంలో ఉపగృహంను వేసుకోరాదు. ఈశాన్య ఉపగృహం నిషిద్ధం.

606. ఉపగృహమునకు ఒక్క నైఋతి తప్ప ఎక్కడైననూ కిటికీలను ఏర్పాటు చేసుకోవచ్చు.

607. ఉపగృహములో మరీ ఎక్కువగా కిటికీలు వేసుకోవడం అవసరంలేదు.

608. ముఖ్యగృహము పైకప్పు కన్నా నైఋతియందు ఉపగృహము యొక్క పైకప్పు ఎత్తుగా ఉండటం మంచిదే. దీనివల్ల ఏ దోషంలేదు.

## ఓవర్ హెడ్ టాంక్

609. జనాభా పెరుగుతున్న కొద్దీ నీటి వాడకం పెరుగుతున్నది. నీరు చాలా అవసరం కాబట్టి నీటిని నిలువ చేసుకొని జాగ్రత్తగా వాడుకోవలసిన పరిస్థితులు వచ్చాయి. అదియేకాక ఓవర్‌హెడ్ ట్యాంక్ వల్ల కింద గృహములో నీరు ఎక్కడ కావాలంటే అక్కడ అనుకూలమైన ప్రాంతములలో నీరు వచ్చులాగున పైపులు బిగించుకొని వాడుకోవచ్చును. అదే ఓవర్ హెడ్ ట్యాంక్ లేకపోయినట్లయితే మనమే నీటిని కావలసిన స్థలాలకన్నింటి దగ్గరికి మోసుకుపోవాల్సి వుంటుంది.

610. సాధ్యమైనంతవరకు మేడపైన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నైఋతి భాగములో మాత్రమే బిగించుకోండి.

611. ఒకవేళ మేడపైన నైఋతి భాగములో ఓవర్‌హెడ్ ట్యాంక్ బిగించుకోవడానికి వీలుకానట్లయితే మరియు ఇతరత్రా కారణాల వల్ల వద్దనిపిస్తే కొద్దిగా నైఋతి నుండి దక్షిణము పక్కకు గానీ, లేదా నైఋతి నుండి పశ్చిమ దిశకు గానీ ఓవర్ హెడ్ ట్యాంక్‌ను బిగించుకోవాలి.

612. మేడపైన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను బిగించుకొను సమయంలో నైఋతి భాగంలో బిగించు స్థలముకు చుట్టూ కాస్త తిరగడ ఉండాలి.

613. తూర్పు, పడమర దీర్ఘచతురస్రాకారము గల గృహముల వారు ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను మేడపైన పశ్చిమ భాగములో వేసుకోవచ్చును.

614. ఉత్తర, దక్షిణ దీర్ఘచతురస్రాకారము గల గృహముల వారు ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను మేడపైన దక్షిణ భాగములో వేసుకోవచ్చు.

615. నీళ్ళ ట్యాంకును ప్లాస్టిక్ ట్యాంకులు గాను, లేదా వరలు వేసుకొని గానీ, లేదా సిమెంటు తొట్టిగా గానీ ఇతరత్రా నిలువ వుండు మార్గముల ద్వారా నీటిని మేడపై నిలువ వుంచుకోవచ్చును.

616. మేడపైన ఈశాన్య భాగములో ఓవర్‌హెడ్ ట్యాంకును వేసుకోరాదు.

**బాల్కనీ :**

617. చాలామంది దక్షిణ వీధి గృహస్థులు, పశ్చిమవీధి గృహస్థులు, మెట్లను దక్షిణ నైఋతి మరియు పశ్చిమ నైఋతిల యందు వేసుకుంటారు.

618. మెట్లు నైఋతి భాగములో వచ్చు సమయములో దక్షిణ భాగ గృహస్థులు, దక్షిణము మరియు దక్షిణ ఆగ్నేయం నందు బాల్కనీని వేసుకుంటారు. వీరు పొరపాటుగా ఉత్తరము, ఉత్తర ఈశాన్యము నందు బాల్కనీని వేసుకోవడం మరతురు. ఇది తప్పు.

619. మెట్లు నైఋతి భాగములో వచ్చు సమయములో పశ్చిమము భాగ గృహస్థులు, పశ్చిమము మరియు పశ్చిమ వాయవ్యము నందు బాల్కనీని వేసుకుంటారు. వీరు పొరపాటుగా తూర్పు మరియు తూర్పు ఈశాన్యము నందు బాల్కనీని వేసుకోవడం మరతురు. ఇది తప్పు.

620. ప్రహరీలో ఈశాన్య భాగములో ఎలా అయితే ఖాళీగా ఉంచుకుంటామో, ఈశాన్య నడకకు ఎంత ప్రాముఖ్యత ఇస్తామో అదే విధంగా మేడపైన కూడా ఈశాన్యమును సృష్టించుకోవలసి ఉంటుంది.

621. దక్షిణము లేదా పశ్చిమముల యందు బాల్కనీ వచ్చినప్పుడు తప్పనిసరిగా ఉత్తర ఈశ్యాములో లేదా తూర్పు ఈశాన్యములో బాల్కనీ రావలసి ఉంటుంది.

**బావులు, గుంతలు :**

622. జనాభా ఎక్కువైంది. నీటి అవసరం పెరిగింది. ప్రతి ఒక ఇంటికి బోరు వేసుకోవలసిన పరిస్థితులు వచ్చాయి.

623. బావులు గానీ, గుంతలు గానీ, బోరు గానీ, కుంట గానీ, కొళాయి గుంత గానీ ఏదైనా ఈశాన్య భాగములోనే రావలసి ఉంటుంది.

624. ఈశాన్య భాగంలో బావులు గానీ, కొళాయి గుంతలు గానీ, బోరు గానీ వేసుకొనేందుకు ఎటువంటి పరిస్థితులలోను అనుకూలం లేకపోతే తూర్పున గానీ, లేదా ఉత్తరమున గానీ బావులు, కొళాయి గుంతలు, బోరు వేసుకోవచ్చును.

625. తూర్పున గానీ లేదా ఉత్తరమున గానీ బావులు, కొళాయి గుంతలు, బోర్లు ఇతరములు వేసుకొనేవారు,

626. తూర్పు భాగమున వేసుకొనేవారు ఆగ్నేయ దిక్కుగా జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఉత్తర భాగమున వేసుకొనే వారు వాయవ్య దిక్కుగా జరుగకుండా జాగ్రత్తను పాటించాలి.

627. కచ్చితంగా తూర్పున బావులు గానీ, కొళాయి గుంతలు గానీ, బోరు గానీ వేసుకొనే వారు ఒక ఇంచు స్థలమైననూ ఈశాన్యము దిక్కుకు జరుగులాగున జాగ్రత్తలు తీసుకొనవలెను.

628. ఉత్తరమున బావులు, కొళాయి గుంతలు, బోరు గానీ వేసుకొనే వారు ఒక ఇంచు స్థలమైననూ ఈశాన్యము దిక్కుకు జరుగులాగున జాగ్రత్తలు తీసుకొనవలెను.

629. వెనకాముందు చూసుకోకుండా స్థలములో ఎక్కడ పడితే అక్కడ బావులు, కొళాయి గుంతలు, బోరు వేసుకున్నచో అనేక రీతుల ఇక్కట్లకు గురికావలసి వుంటుంది.

630. అవాస్తురీత్యా బావులు, కొళాయి గుంతలు, బోరు నిర్మించుకుంటే భవిష్యత్తులో జరుగబోయే కీడును గృహస్తులే అనుభవించవలసి ఉంటుంది. ఎలాగూ వేస్తున్నారు, వేసేదేదో ఈశాన్యములోనే వేసుకోండి. అనేక రీతులా మిమ్ములను ఇవి ఆదుకుంటాయి.

631. పూర్వము స్థలము ఎక్కువ ఉండేది. అనగా జనాభా తక్కువ. నేడు జనాభా చీమల పుట్టల వలె పెరుగుతూ స్థలములు తగ్గుతూ, పూర్వము ఒక ఇంటిలో నివసించే స్థలములో నేడు నాలుగు కుటుంబాలు కాపురముంటున్నాయి.

632. నేటి కొళాయి వ్యవస్థ ఆనాడు లేదు. కావున ఆనాడు ఇంటికి బావులు తవ్వుకొనేవారు. లేదా ఊరిలో అందరికీ కలిపి ఒకటి రెండు బావులు ఉండేవి. వాటినుండి నీటిని చేదుకొని, అవసరాలు తీర్చుకొనేవారు. ఆనాడు స్థలం ఎక్కువ కాబట్టి బావులు తవ్వుకోవడానికి అనుకూలం ఉండేది. కాని నేడు పదివేల ఇళ్ళకు గాను ఒక ఇంటికి ఏమైనా బావిని తవ్వుకోవచ్చునేమో. అయితే ఈ శాతం అనునది పల్లెలలో (గ్రామములలో) సరితూగదు. నేటికీ కొన్ని గ్రామములయందు కొన్ని ఇళ్ళలో బావులు తవ్వుకుంటున్నారు.

633. బావి నీరు ఎంతో ప్రశస్థమైనది. బోరు నీటితో పోలిస్తే బావి నీరు చాలా చాలా మంచిది.

634. భూమిలో నీటితో పాటుగా విషవాయువులు ఎన్నో ఉంటాయి. రకరకాల రసాయన చర్యలు జరిగి విషతుల్యమైన గాలి వెలువడుతూ ఉంటుంది.

635. బోరు నుండి మనం నీరు తీసుకున్నప్పుడు అందునుండి ఆ విషవాయువు కూడా ప్రయాణమవుతుంది. ఎంత కాదనకున్నా ఇది మనిషి ప్రాణానికి కొద్దిగా ప్రమాదమేనని చెప్పవలసి ఉంటుంది.

636. బావి త్రవ్వినప్పుడు విశాలమైన వైశాల్యము గుండా విషవాయువులు బయటకు వెళ్ళిపోతాయి. స్వచ్ఛమైన నీటిని పొందే అవకాశము ఎక్కువ.

637. మన హిందూ ధార్మిక మఠములలో, మఠాధిపతులు ఎందరో బావి నీటిని వాడడానికే ఎక్కువ శ్రద్ధను కనబరుస్తారు.

638. దక్షిణ భారత దేశంలో కేవలం బావి నీటితోనే స్నాన పానాదులు ఆచరించే మఠాధిపతులు, పీఠాధిపతులు ఉన్నారు. వీరు దేశ సంచారమునకు వెళ్ళినప్పుడు ఎక్కడ స్నానం చెయ్యాలన్నా తప్పని సరిగా బావి నీరు మాత్రమే ఉపయోగిస్తారు.

ఉదాహరణకు : కర్ణాటక రాష్ట్ర రాజధాని అయిన బెంగుళూరు నగరం ప్రధాన ఆఫీసుగా గల ఉత్తరాది మఠ పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ 1008 శ్రీ సత్యాత్మ తీర్థరు. నేటికీ స్నాన పానాదులకు కేవలం బావి నీటిని మాత్రమే ఉపయోగించడం జరుగుతున్నది. బావి నీటి ఉపయోగించు ఆచారము పారంపర్యంగా ఈ మఠములో ఒక పద్ధతిగా వస్తూనే ఉన్నది. అందుకేనేమో సాక్షాత్తూ శ్రీరాముని అవతారంగా మనం స్వాముల వారిని చెప్పుకోవచ్చును. మహా మేధస్సు కలిగిన స్వాముల వారి దర్శనము మహాభాగ్యము.

639. పెద్దలు ఆచారాలను ఊరకనే తెలపరు. మానసికంగా, శారీరకంగా, ఆరోగ్య రీత్యా అన్ని విధాలా బాగుండాలని తలచి ఎన్నో ఆనవాయితీలు, కట్టడలు, నమ్మకాలు ఏర్పాటు చేశారు.

640. స్వయంగా బావి నీటిని చేదుకొని స్నానమాచరించడం, ఆహారమును తయారు చేయడానికి నీటిని వాడడం, నీటి సేవనము ఇతరత్రా మనము కొద్ది కాలం ఆచరించినచో రుగ్మతలు, చర్మ వ్యాధులు నశించును. మనస్సు ఉల్లాసమగును.

641. బావి తూర్పు భాగములో వచ్చిననూ ఏ తొందరా లేదు.

642. బావి ఉత్తర భాగములో వచ్చిననూ ఏ భయమూ అక్కరలేదు.

643. ప్రతి ఒక గృహమునకు కొళాయి గుంతగానీ, నీటిగుంత గానీ, లేదా బావిగానీ, ఏదో ఒకటి తప్పనిసరిగా ఈశాన్య భాగములో వేసుకోవడం శుభకరము.

644. ఈశాన్యములో పై గుంతలవల్ల పల్లమై అనేక విధాల గృహస్థులు క్షేమముగా, ఆనందముగా ఉందురు.

645. ఒకవేళ మీ స్థలములలో ఈశాన్య భాగములో గుంతలు లేనట్లయితే ఏదో ఒక గుంతను (అలాగని లెట్రీన్ గుంతను వేసుకోరాదు) ఏర్పాటు చేసుకోవడం శుభకరము. మహాశ్రేష్ఠము.

646. బావులు, గుంతలు ఈశాన్య భాగములో మాత్రమే ఉండవలెను.

647. బావులు, గుంతలు ఎట్టి పరిస్థితులలోనూ నైఋతి భాగములో ఉండరాదు.

648. పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయ, వాయవ్యములందు గుంతలు, బావులు ఉండరాదు.

649. మీ స్థలముయందు ఈశాన్య భాగములో బావి ఉన్నట్లయితే అందు తాబేలును వదలండి. ఇంటియందలి బావిలో తాబేలు ఉండడం మంచిది.

_సత్ఫలితాలు :_

650. తూర్పు ఈశాన్యములో బావి, గుంత ఉన్నట్లయితే కీర్తి ప్రతిష్ఠలు, ఐశ్వర్యము, నిండుకుండవలె జీవనము నింపాదిగా ముందుకు సాగడం, పిల్లలకు విద్య బాగా ప్రాప్తించడం, భద్రతా భావం, ముఖ్యంగా స్థిరత్వం, అనుకున్నపనులు బాగా జరిగి, మనశ్శాంతి ఏర్పడడం, భాగ్యం, సిరిసంపదలు ఇతరత్రా.

651. ఉత్తర ఈశాన్య భాగములో బావి, గుంత తవ్వుకోవడం వలన స్త్రీల ఆరోగ్యం బాగుండును, ఇంట ధనం నిండును. శుభకార్యములు బాగా జరుగును.

652. తూర్పు ఈశాన్యము నందు గానీ, ఉత్తర ఈశాన్యము నందు గానీ, తరాల కొద్దీ బావిని అలాగే ఉంచి, వాడుతున్నట్లయితే వంశము బాగా వృద్ధి చెంది భోగ భాగ్యాలతో, సిరిసంపదలతో, కీర్తి ప్రతిష్ఠలతో కుటుంబము సంఘము యందు పేరు తెచ్చుకొనును.

_దుష్ఫలితములు :_

653. నైఋతిలో బావి ఉన్నట్లయితే ఆర్థికపతనం, అనారోగ్యాలు, మరణాలు, పెద్ద కుమారుల మరణాలు, ఆక్సిడెంట్లు కావడం, అకస్మాత్తుగా జరిగే సంఘటనలకు కుటుంబం తల్లడిల్లిపోవడం, మాంసాహారం ఎక్కువగా భుజించడం, అభద్రతా భావం, పక్షవాతం ఇతరత్రా.

654. ఆగ్నేయములో బావి లేదా గుంత ఉన్నట్లయితే ఇతర స్త్రీలపై మోజు కలగడం, మోసం చేయడం, లేదా మోసగింపబడడం, దుష్ట మార్గం వైపు వెళ్ళడం, మోస గాళ్ళచే సులభ పద్ధతుల ద్వారా మోసపోయి పదే పదే

సమగ్ర వాస్తు సారాంశ గ్రంథం, నవీన వాస్తు శాస్త్ర రహస్యాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, కుటుంబ సభ్యుల మధ్య ఐక్యత ఇత్యాది ఎన్నో విషయాలు పొందుపరచిన **"శుభవాస్తు"** పుస్తకమును చదివారా! మేధావులను సైతం ఆలోచింపజేసినటువంటిది ఈ పుస్తకం. వాస్తు శాస్త్ర పుస్తక ప్రపంచంలోనే ఎన్నో సంవత్సరాల తరువాత విడుదలైననూ తలమానికంగా నిలిచి ఊహించని అమ్మకాలను తన స్వంతం చేసుకొని, రికార్డు బ్రద్దలు కొట్టిన **"శుభవాస్తు"** పుస్తకమును ఆలస్యం చేయక ఈ దినమే కొనండి. అతి స్వల్పమైన ధరకే *e-book* ను మీకు అందుబాటులో ఉంచడమైనది. - రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

వీటి గురించి ఆలోచన చేసి మనశ్శాంతిని నాశనం చేసుకుందురు. ఆక్సిడెంట్లు కావడం, చోరభయం, కొత్త బూతులు కనుక్కొని ఎదుటివాళ్ళని ఎగ్గూ, సిగ్గూ లేకుండా తిట్టడం, భార్యను ముప్పు తిప్పలు పెట్టి వీపును చదరం చేయడం ఇత్యాది.

655. వాయవ్యములో బావి గానీ లేదా గుంత గానీ ఉన్నట్లయితే కష్టపడి సంపాదించిన సొమ్మును చేసిన చిన్న పొరపాట్ల వల్ల పోగొట్టుకోవడం, చేతిలో ఏదీ నిలువకుండా పోవడం, ఐ.పి. పెట్టడం, అప్పు కోసమై వెంపర్లాడటం, అప్పుల వారిచే చీవాట్లు తినడం, దివాళా కోరు అని సంఘంలో పేరు తెచ్చుకోవడం, బాగా జరిగే వ్యాపారమును సర్వనాశనం చేసుకోవడం, స్నేహితులను దూరం చేసుకోవడం, ఏదో తెలియని భయంచే పీడింప బడడం, ఇతరత్రా.

## ఇంటిబయట హెచ్చు తగ్గులు

గృహం బయటి హెచ్చు తగ్గులు కదా అని సులభతరంగా కొట్టివేయరాదు. ఇంటి బయట వున్న ఎత్తు పల్లాలకు జీవితాలను మార్చే శక్తి కొద్దిగా ఉంటుంది.

**ఈశాన్య భాగములో హెచ్చు తగ్గులు - శుభాశుభములు :**

656. ఇంటి బయటి ఈశాన్య భాగములో గుంత వున్నట్లయితే తరగని సిరులతో ఇంటివారు అలరారుదురు.

657. ఇదే ఈశాన్యములో ఏదైనా గుట్ట ఉన్నట్లయితే అనేక విధాలా కష్ట నష్టాలకు గురై క్షోభను అనుభవింతురు.

658. ఇంటి బయట హెచ్చు తగ్గులను అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త చక్కగా పట్టుకొని దోష పరిహారమును చేయడానికి అనుకూలము ఉన్నట్లయితే తగిన సవరణలను సూచించగలడు.

659. ఇంటి వాస్తు బాగుండి ఏమాత్రమూ శుభఫలితములను అనుభవించని వారు ఇంటి బయటి అశుభ వాస్తుచే పీడింపబడుతూ ఉండవచ్చు. ఇటువంటివారు బాగా వాస్తు పట్లు తెలిసిన అనుభజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తచే గృహ పరిశీలన మరియు పరిసర వాస్తు పరిశీలన చేయించి తగిన సవరణలను మరియు సూచనలను పొందగలరు. లేనిచో వీటి బలము దినదినమునకూ పెరిగి అనేక ఇక్కట్లకు గురి కావలసి ఉంటుంది.

**తూర్పు భాగములో హెచ్చు తగ్గులు - శుభాశుభములు:**

660. గృహం బయట తూర్పుభాగంలో పల్లము ఉండటం, బావి ఉండటం, గోతులు ఉండటం, చిన్న పాటి కొలను తదితరములు ఉన్నచో ఆ ఇంట వారికి సంఘములో రాజభోగం, కీర్తిప్రతిష్ఠలు, మాటకు గుర్తింపు, ప్రతిష్ఠ, చేయుచున్న వ్యాపారంలో అభివృద్ధి, మంచి పనులు చేసి పెద్ద వారిచే మన్ననలు పొందడం, తదితరములు.

661. గృహమునకు తూర్పు భాగమున ఎత్తైన అంతస్తులు గానీ, కొండలు గానీ, గుట్టలు గానీ ఏవైనా ఎత్తుగా వున్నచో అనేక బాధలతో మనశ్శాంతి లేకపోవడం, ధననష్టం, సంఘంలో అవమానం పడటం, రోగం, అవిద్య, చికాకులు, ఎప్పుడూ టెన్షన్లతో టైంపాస్ కావడం, అనవసరంగా సమయ వ్యర్థం, కాని పనులకోసం పరుగెత్తడం, సమయాన్ని పూర్తిగా పోగొట్టుకోవడం, ఇత్యాది.

ఆగ్నేయ భాగములో హెచ్చు తగ్గులు - శుభాశుభములు :

**గృహం బయట ఆగ్నేయ భాగములో గుంతలు, బావులు, పల్లము, కొలనులు వున్నచో :**

662. ఈశాన్యము బాగుండే ఇటువంటి గృహస్థులు ఇతరులను మోసం చేయడం ద్వారా సంపాదన చేస్తారు. పరాయి స్త్రీలపై మోజు అధికంగా వుంటుంది.

663. ఉత్తర వాయవ్య దోషాలు కూడా కలిసినచో తిన్నింటివాసాలు లెక్కపెడుతూ అఘాయిత్యాలకు పాల్పడడం, పని చూపించిన వారికే మోసం చేయడం, వారి కీడును ఎల్లవేళలా కోరడం, యజమాని భార్యను అనుభవించాలని దృష్టి అందుపై వుంచడం, అవకాశం వస్తే పనిచేసే చోటే వారిని ముంచాలని ప్రయత్నించడం, గోవు ఆకారాన్ని కప్పుకొని తోడేలులా ప్రవర్తించడం, బాగా అనుకూలంగా వుండి నమ్మించి, మోసం చేస్తున్నారు అని తెలియకుండా కప్పి పుచ్చుతూ మోసగించడం, అమాయకుడిలా నటిస్తూ ఎంతో కష్టాల్లో ఆదుకున్నవాడిలా అభినయిస్తూ, వెనుక గోతులు తీయడం, వెన్నుపోటు పొడవడం ఇతరత్రా.

664. అందాన్ని ఆస్వాదించడం వేరు, అనుభవించాలనుకోవడం వేరు. వీరు అనుభవించే రకం, అదీ మోసం చేస్తూ.

665. ఇదే గృహస్థులకు ఈశాన్యం బాగులేకపోతే మోసగింపబడడం, చిట్టచివరికి పరాయి ఆడవారిచే కూడా మోసగింపబడడం, చెంప దెబ్బలు తినడం, పరాయి స్త్రీలపై విపరీతమైన కామవాంచలు ఏర్పడడం (ఉత్తర వాయవ్య దోషములు కూడా కలిసినచో), సాధారణంగా వీరు చేస్తున్న తప్పుడు పనులకు దొరికిపోవడం జరుగుతుంది. అవమానాలు కావడం, తల ఎత్తుకోలేనటువంటి పరిస్థితులు ఏర్పడడం, స్వయంగా వెళ్ళి జుట్టు ఎదుటి వారిచేతిలో పెట్టడం, దాన్ని పీక్కోలేక తల్లడిల్లి వారి గొంతెమ్మ కోరికలు తీర్చలేక ఇతర చెడుపనులు చేయడానికి సైతం సిద్ధపడుతూ, అందుకూడా బయటపడి అవమానాలు జరగడం.

666. అవిద్య, ఇతర దోషాలు కలిసినచో విద్యను కొనుక్కోవడం కూడా జరుగవచ్చు.

667. మద్యం సేవించడం, మాంసాహారం భుజించడం, ఒక్కోసారి వ్యభిచార గృహాలకు కూడా వెళ్ళడం జరుగుతుంది.

668. భార్యచే వీపు పగులగొట్టించుకోవడం, అవమానింపబడడం, కుటుంబ సభ్యులచే ఇతరుల మధ్యలో అవమానింపబడడం.

669. అగ్ని ప్రమాదాలు, ఆక్సిడెంట్లు, విపరీతంగా ఆకలి కావడం, దొరికందల్లా తినడం, అందుబాటులో వున్న ఆహారం మంచిదా చెడ్డదా అని చూడకుండా కడుపులోకి వేసుకోవడం, అజీర్తి, అనారోగ్యాలు, ఉదరమునకు సంబంధించిన బాధలు, పంటి నొప్పులు, కాళ్ళ నొప్పులు ఇతరత్రా.

670. బొజ్జపడడం కూడా జరుగుతుంది.

**ఇంటి వెలుపల ఆగ్నేయ భాగములో గుట్టలు, ఎత్తైన భవనములు, కొండలు, ఎత్తుగా ఉన్నచో :**

671. దరిద్రము అధికం కావడం,

672. ధననష్టం ఏర్పడి మానసిక వ్యాకులత చెందడం, తద్వారా అప్పులు అభివృద్ధి కావడం,

673. అనారోగ్యాలు, డాక్టర్ల చుట్టూ తిరగడాలు,

674. డబ్బంతా నాశనమైపోవడం, డబ్బున్న కాలాన్ని జ్ఞాపకం చేసుకుంటూ క్షోభకు గురికావడం,

675. పెద్దరికము నశించే పరిస్థితులు ఎదురుకావడం,

676. పెద్దలకు పిల్లలు ఎదురు తిరిగి, నీవెంత అంటే నీవెంత అని మాట్లాడడం,

677. క్షోభ, వ్యధ, బాధ, వెలితి, వ్యాకులత, మనశ్శాంతి నశించడం,

678. ఏం జరిగినా కాస్త చిన్నగనే జరుగుతాయి. హై పిచ్ అనడం ఉండకపోవచ్చు.

**దక్షిణ భాగములో హెచ్చు తగ్గులు - శుభాశుభములు :**

679. గృహము బయట దక్షిణ భాగములో పల్లము, బావి, గుంటలు, సరస్సులు, కొలనులు, ఇతరత్రా పల్లము లాంటి భౌగోళిక పరిస్థితులు వున్నచో :

680. ధననష్టాలు, ధనానికి వెంపర్లాడడం, అయినవారినే, అడగకూడదు అనుకున్న వారినే డబ్బులు అడగాల్సిన పరిస్థితులు ఏర్పడడం.

681. అనారోగ్యాల పాలవడం, ఆరోగ్యం కోసం విపరీతంగా ధనాన్ని వెచ్చించడం,

682. చేస్తున్న వృత్తి గానీ, వ్యాపారములో గానీ ఎదుగుదల లేకపోవడం, కొత్త అవకాశాలు రాకుండా అడ్డంకులు సృష్టింపబడడం,

683. మానసిక అశాంతి, కుటుంబంలో ఒకరిపై ఒకరికి అనుమానాలు కూడా ఏర్పడవచ్చును.

684. స్త్రీలు బాధలకు గురి కావడం, ఎప్పుడూ దుఃఖించని వారు కూడా దుఃఖించాల్సిన పరిస్థితులు ఏర్పడడం,

685. పిల్లలపై విపరీతమైన ప్రేమ వున్ననూ దాన్ని వ్యక్తపరిచే సమయం రాకపోవడం, ఇతర సమస్యలచే వారిపై ప్రేమను కురిపించలేకపోవడం, గృహంలో పిల్లలు చేస్తున్న అల్లరి పనులకు బాగా విసుక్కొని వారిని గదమాయించి, అదిలించడం, కొట్టడం, విపరీతంగా భయపెట్టడం ఇతరత్రా.

**గృహము బయట అపార్ట్‌మెంట్లు, సెల్‌ఫోన్ టవర్లు, కొండలు గానీ, గుట్టలు గానీ, ఎత్తైన మేడీలు గానీ వున్నచో :**

686. ఐశ్వర్యం అభివృద్ధి కావడం, నగదు బాగా జమకావడం, డబ్బు నిల్వలు,

687. వ్యాపార అభివృద్ధి, కొత్త వ్యాపారాలకు దారులు తెరుచుకోవడం, అందుకూడా అభివృద్ధి కావడం,

688. ఇంట ఆడవారి కిలకిలలు, నవ్వులు, ఆనందాలు, సంతోషాలు, సుఖాలు, భోగభాగ్యాలు.

689. పిల్లలకు కోరింది తీసివ్వటం, అల్లారు ముద్దు మురిపాలతో వారిని పెంచడం,

690. ఆరోగ్యం బాగుండడం, మనసు తృప్తిగా వుండడం, ఇతరత్రా.

**నైఋతి భాగములో హెచ్చుతగ్గులు - శుభాశుభములు :**

691. గృహము వెలుపల నైఋతి భాగములో ఏవైనా గుంతలు, కాలువలు, బావులు, కొలునులు, సరస్సులు ఇతరత్రా గానీ వున్నచో :

692. ప్రమాదాలు సంభవించడం, ప్రమాదాలు దరిదాపులకు వచ్చి తృటిలో తప్పి పోవడం లేదా బాధలకు గురిచేయడం.

693. అనారోగ్యాలకు గురికావడం, తద్వారా కొన్ని సమయములలో మరణం సంభవించడం.

694. చేసే పనులలో అనాసక్తి, అభద్రతా భావము పెరగడం, చేయవలసిన పనులు మూలన పడడం, మనశ్శాంతి లేకపోవడం.

695. పిల్లలు ఆరోగ్యంగా లేకపోవడం, తద్వారా మందులకు విపరీతమైన ఖర్చులు చేయడం.
696. పక్షవాతము, స్త్రీల ఆరోగ్య పరిస్థితి క్షీణించడం.
697. వ్యాపారము సరిగా అభివృద్ధి జరుగుకపోవడం, పరువు ప్రతిష్ఠలు తగ్గడం, గృహస్థుని మీద అగౌరవము, అమర్యాద పెరగడం ఇతరత్రా.

***గృహము వెలువల నైఋతి భాగములో అపార్ట్‌మెంట్లుగానీ, కొండలు గానీ, గుట్టలు గానీ, సెల్‌ఫోన్ టవర్లు గానీ, లేదా మరేతర ఎత్తైన నిర్మాణాలు గానీ వున్నచో :***

698. కుటుంబములోని వారందరికీ చక్కటి ఆరోగ్యం.
699. వ్యాపారములలో, చేస్తున్న వృత్తిలో చేయి తిరగడం, తద్వారా ధనాదాయము, వ్యాపారా అభివృద్ధి, కొత్త సంస్థల నిర్మాణం.
700. మాటకు పలుకుబడి, తిరుగు లేకపోవడం, చేపట్టిన కార్యక్రములలో గానీ, వ్యవహారములలో గానీ విజయం.
701. శత్రువుల వ్యూహములు నిష్ఫలం కావడం, పోటీలలో (కాంపిటీషన్) నెగ్గడం,
702. భద్రతా భావము, అన్ని కార్యక్రములలో శ్రద్ధ మరియు తగిన జాగ్రత్త వహించడం ఇతరత్రా.

పశ్చిమ భాగములో హెచ్చుతగ్గులు - శుభాశుభములు :

**పశ్చిమ భాగములో పల్లము, బావి, గుంటలు, సరస్సులు, కొలనులు, మరేఇతర విధములైన పల్లపు భాగములున్నచో :**

703. భయం భయంగా వుండడం, అశాంతి, పురుషంలో ఆరోగ్యంపై వేటు, తీవ్ర అనారోగ్యము,
704. వ్యాపారములందు నష్టములు, పక్షవాతము కలగడం, కార్యక్రములలో పోట్లు ఎదురు రావడం.
705. పరువు ప్రతిష్ఠలు చెడి ఊరి పొలిమేరలు దాటడం,
706. అభద్రతా భావము, తద్వారా విధి నిర్వహణలో అడ్డంకులు, పనులు పూర్తి కాకపోవడం.
707. ఆడవారిచే నిందింపబడటం, శత్రువులచేతిలో ఓడిపోవడం, వారిదే పైచేయి కావడం.
708. పురుషులు దురలవాట్లకు గురికావడం, పిల్లలకు విద్య ప్రాప్తించక బేకారుగా తయారు కావడం.
709. పూలమ్మిన చోటనే కట్టెలమ్మినట్లుగా, బాగా బ్రతికిన చోట అవమానం కలగడం, తలెత్తుకోలేకుండా పోవడం. ఇతరత్రా.

***పశ్చిమ భాగములో కొండలు గానీ, సెల్‌ఫోన్ టవర్లు గానీ, అపార్ట్‌మెంట్లుగానీ, కొండలు గానీ, గుట్టలు గానీ, లేదా మరేతర ఎత్తైన నిర్మాణాలు గానీ వున్నచో :***

710. మంచి సంస్కారం అలవడడం, గౌరవము అదంతకదే దరిచేరడం,
711. నాశనం చేయాలని ప్రయత్నం చేసేవారి ఆటలు సాగకపోవడం,
712. మంగళకరమైన కార్యక్రమములు, శుభములు పొందడం.
712. శత్రువులు నశించిపోవడం, మీపై ఎదురుతిరగాలని ప్రయత్నం చేసి అవమానాల పాలు కావడం, వారికి మనశ్శాంతి నశించి చిట్టచివరికి జ్ఞానోదయం కలిగి రాజీకి రావడం.
713. ధనాభివృద్ధి, కొన్ని పరిస్థితులలో దూరప్రాంత ప్రయాణాలు, అందు లాభములు.

714. ఆరోగ్యం బాగుండి, ఆనందంగా కాలం గడిచిపోవడం.

715. భద్రతా భావం, వ్యవహారములయందు విజయం లభించడం.

716. పిల్లలకు మంచి విద్య లభించడం, పాఠశాల యందు గుర్తింపు రావడం.

**వాయవ్య భాగములో హెచ్చు తగ్గులు - శుభాశుభములు :**

717. గృహము వెలుపల వాయవ్య భాగములో కొండలు గానీ, గుట్టలు గానీ, అపార్ట్‌మెంట్లు గానీ, ఎత్తైన నిర్మాణాలు గానీ వున్నచో :

718. దరిద్రమును భయంకరంగా అనుభవించడం, వదలని దరిద్రము.

719. బాగున్న పరిస్థితులు నాశనమై, వ్యవహారములన్నియూ భ్రష్టు పట్టిపోవడం.

720. అనారోగ్యాలు, ఇతరుల మాటకు కట్టుబడిపోవడం.

721. గృహము వెలుపల వాయవ్య భాగములో గుంతలు కానీ, బావులు గానీ, కొలనులు, సరస్సులు, చెరువులు, పల్లము ఉన్ననేని :

722. అప్పుల పాలవటం, పాతప్పులు తీర్చడం కోసం కొత్త అప్పులు చేయడం,

723. మానసిక అశాంతి, స్థిరత్వం లేకపోవడం, చంచల స్వభావం ఏర్పడడం.

**ఉత్తర భాగములో హెచ్చు తగ్గులు - శుభాశుభములు :**

724. గృహము వెలుపల కొండలు గానీ, గుట్టలు గానీ, ఎత్తైన మాడీలు గానీ, అపార్ట్‌మెంట్లు, సెల్‌ఫోన్ టవర్లు గానీ ఎవైనా వున్నచో :

725. దరిద్రము, వదిలించుకోలేనటువంటి పీడ తగులుకోవడం.

726. అనారోగ్యాలు, వాటికై అప్పులు చేయడం, నిందలు, నిష్ఠూరాలు.

727. కుటుంబంలో కీచులాటలు, కొట్లాటలు, గలాటలు, అనానుకూలతలు.

728. గృహము బయట పల్లమువున్నచో, అదృష్టం.

729. పట్టిందల్లా బంగారం కావడం, వ్యాపారము అద్భుతముగా జరిగి కొత్త ఆలోచనలు ఏర్పడి, రెండు చేతులా ఆర్జించడం.

730. సంపదలు, భోగభాగ్యాలు, సుఖసంతోషాలు.

731. ఆరోగ్యము బాగుండడం, మనసు ఉల్లాసంగా ఉండడం.

## వీధిపోట్లు

వీధిపోట్లనే వీధిశూల, వీధి చూపు, బల్లెం, ఇంగ్లీషులో అయితే స్ట్రీట్ ఫోకస్ అని అంటారు.

వీధిచూపు అంటే మన ఇంటిని ముందుగానీ, ప్రక్కల గానీ, వెనుకల గానీ ఒక వీధి తాకినప్పుడు లేదా మన ఇంటి నుండి వీధి స్పష్టంగా కనిపించి నప్పుడు లేదా వీధిలో నిలబడినప్పుడు మన గృహము చక్కగా గోచరించి నప్పుడు ఆ వీధిని వీధిపోటు లేదా వీధిచూపు అని చెప్పవచ్చును.

వీధిపోట్లలో శుభకరమైనవి మరియు అశుభకరమైనవి కలవు. ఈ వీధిపోట్ల విషయంలో స్వంత నిర్ణయాలు తీసుకోకుండా గొప్ప అనుభవము గల వాస్తుశాస్త్రవేత్తను సంప్రదించి వారి అభిప్రాయాన్ని పొంది, అమలు చేసినచో జీవనము బాగా వుండును.

మహా బలవంతుడిని కూడా ఎంతో బలహీనుడిగా చేసి సర్వనాశనం చేసే శక్తి చెడు వీధిపోటుకు కలదు. వీధిలో అడుక్కుతినే బికారిని సైతం మహారాజు యోగం కలిగించేలా చేసే శక్తి శుభకరమైన వీధిపోటుకు కలదు.

ఏది ఏమైననూ వీధిపోట్ల విషయంలో పూర్తి జాగరూకత కలిగివుండి, అప్రమత్తులై వ్యవహరించడం సబబు. గృహము ఎంత వాస్తురీత్యా నిర్మించ బడియున్ననూ ఒక్క చెడు వీధిపోటు ఆ గృహమునకున్నచో, మంచి వాస్తు కలిగిన గృహము యొక్క శక్తిని నశింపజేసి, గృహస్థులను అనేకరీతులా ముప్పు తిప్పలు పెట్టి బాధలకు గురిచేయును.

సరైన మంచి వీధిపోటు గృహమునకున్నచో ఆ గృహము వాస్తురీత్యా నిర్మితము లేకపోయిననూ చెడు ఫలితములను తగ్గించి, మంచి చేసే శక్తి కూడా శుభకరమైన వీధిపోటుకు వున్నదని గమనించాలి.

**శుభకరమైన వీధిపోట్లు - వాటి ఫలితాలు :**

***ఈశాన్య వీధిపోటు :***

732. చేపట్టిన ప్రతి పనిలోనూ లేదా వ్యవహారములోనూ విజయం స్వంతం.
733. ధనాభివృద్ధి, వంశాభివృద్ధి (స్పష్టంగా చెప్పాలంటే మగసంతతి ఎక్కువ).
734. మనశ్శాంతి, నిత్యానందం, కలతలు లేని జీవనం ప్రాప్తం.
735. పిల్లల విషయంలో - చదువులో అగ్రగణ్యులై, విద్యాసంస్థ యందు అత్యున్నత స్థాయికి ఎదగడం, విదేశీయాన ప్రాప్తి.
736. కీర్తి, యశస్సులు రెట్టింపవడం, భోగభాగ్యాలు, సకల సంపదలు, దినదినా భివృద్ధి.

***తూర్పు ఈశాన్య వీధిపోటు :***

737. యశస్సు, కీర్తి ప్రతిష్ఠలు, అన్నింటా అభివృద్ధి, ఉన్నత విద్య, మర్యాద.
738. ధనవృద్ధి, ధనం బాగా కూడడం, బ్యాంకు బ్యాలెన్సు.
739. విదేశీయాన యోగం ప్రాప్తించడం.
740. వ్యవహార విజయాలు.
741. సంతానం అభివృద్ధిలోనికి వచ్చి కుటుంబానికి మంచిపేరు తేవడం.

***తూర్పు వీధిపోటు :***

742. ఈ గృహమునకు ఇంట వాస్తు బాగున్నచో ఈ వీధిపోటు వల్ల శుభములు ఎక్కువగా జరుగును.
743. ఈ వీధిపోటు చాలా కొద్దిపాటుగా ఆగ్నేయం ప్రక్కకు జరిగిననూ, చెడు ఫలితాలను రుచి చూడవలసి వుంటుంది.
744. ఈశాన్య భాగంలో నీటి గుంతను తీయడం వల్ల వీరికి శుభఫలితములు ఎక్కువగా వుండును.
745. కీర్తి ప్రతిష్ఠలు కలుగజేయడం.
746. కుటుంబ పెద్ద గౌరవాన్ని కాపాడటం.

**దక్షిణ ఆగ్నేయ వీధిపోటు :**

747. జనాకర్షణ బాగా లభించడం, ధనం కూడటం.

748. ధర్మబద్ధమైన సంపాదన.

749. ఆరోగ్యం బాగుండటం.

750. ఆడపిల్లలకు త్వరగా పెళ్ళిళ్ళు కావడం.

751. ఈ గృహమునకు తూర్పున ఖాళీ స్థలము వున్నట్లయితే, మగవారికి సంఘంలో మంచి పేరు లభించి, ఉన్నతాసనం ప్రాప్తమగును.

**దక్షిణ వీధిపోటు :**

752. భోగభాగ్యాలు, ధనాదాయము.

753. స్త్రీ సౌఖ్యము, కుటుంబంలో సఖ్యత, ఆరోగ్యము.

**పశ్చిమ వీధిపోటు :**

754. పెద్దరికము, సంఘంలో పలుకుబడి.

755. పనివారు మాటను బాగా వినటం.

**పశ్చిమ వాయవ్య వీధిపోటు :**

756. వ్యవహారాల యందు విజయాలు.

757. భద్రతాభావం, మానసిక ప్రశాంతత.

758. సంఘంలో గొప్పపేరు, పలుకుబడి లభించి పెద్దరికము రావడం.

759. ఏదో ఒక ఆకర్షణకు లోనై పనివారు బాగా అందుబాటులో వుండటం.

760. ధనాదాయము, వ్యాపార అభివృద్ధి.

**ఉత్తర వీధిపోటు :**

761. ధనాదాయం, వ్యాపార అభివృద్ధి.

762. మానసిక ప్రశాంతత, చింతలు లేని జీవనం.

**ఉత్తర ఈశాన్య వీధిపోటు :**

763. వద్దంటే డబ్బు, ఒకటికి రెండు వ్యాపారాలు ఏర్పడటం.

764. ఆడపిల్లలకు మంచి సంబంధాలు లభించడం.

765. స్త్రీ సౌఖ్యం, సుఖసంతోషాలు, భోగభాగ్యాలు.

766. దినదినాభివృద్ధి, విద్య బాగా ప్రాప్తించటం.

**అశుభ కరమైన వీధిపోట్లు - ఫలితాలు :**

ఇంతవరకు మనం శుభకరమైన వీధిపోట్లు - వాటి ఫలితాల గురించి తెలుసుకున్నాము. ఇప్పుడు అశుభకరమైన వీధిపోట్లు - వాటి ఫలితాల గురించి తెలుసుకుందాము. మొదటిగా

**తూర్పు ఆగ్నేయ వీధిపోటు :**

767. తూర్పు ఆగ్నేయ వీధిపోటు గల గృహము, గృహస్థులను అనేక విధాలా రాపిడికి గురిచేసి నష్టపరుచును.

768. తూర్పు ఆగ్నేయ వీధిపోటు గల గృహము, అమ్మకానికి వచ్చినప్పుడు ఎటువంటి పరిస్థితులలోను కొనవద్దు.

769. ఒకవేళ మీకు రెండు గృహములు ఉండి, ఒక గృహమునకు తూర్పు ఆగ్నేయ వీధిపోటు వున్నచో, ఈ గృహములో చేరకుండా, రెండవ గృహమునందు నివాసమేర్పరుచుకోవడం చాలా మంచిది.

770. అనవసరమైన తగాదాలు, అపనిందలు, అపఖ్యాతి, కీర్తి నశింపబడడం.

771. చట్టవ్యతిరేకమైన పనులు చేయడం, అవిద్య.

772. అగ్ని ప్రమాదాలు, ఆక్సిడెంట్లు, చోరభయం.

773. ధననష్టం సంభవించును, ఉన్నది ఊడిపోవును.

774. కష్టపడి సంపాదించి కూడబెట్టిన సొమ్మును నిర్దాక్షిణ్యంగా దోపిడికీ గురి కావడం, నష్టానికి గురి కావడం, ఇతరులచే మోసపోవడం, మోసం జరిగే వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టడం.

775. కొట్లాటలు, గలాటలు, వ్యవహారాలు నెత్తి మీదకు రావడం.

776. ఆవేశాలకు లోనుకావడం, అనవసర తగాదాలలో తల దూర్చటం.

777. ముక్కు మీద కోపం, ఆలోచన లేకుండా ప్రవర్తించడం.

778. పరాయి స్త్రీలపై మోజు కలిగివుండడం.

779. మద్యసేవనం, దురలవాట్లు, అతి ఆకలి, మసాలాలు ఎక్కువగా భుజించటం.

780. పరిష్కారం కాని సమస్యల వలయంలో చిక్కుకు పోవటం.

781. సాఫీగా జరిగే జీవనంలో అపశ్రుతులు, అశాంతికి గురి కావడం.

782. మనసు పరి పరి విధాల పోవటం, ఉద్రేకమైనటువంటి ఆలోచనలు.

783. కోప తాపాలు, అగ్ని గుండంలా హృదయం దహించుకోవటం, బడబాగ్నిలా మనసు చెలరేగిపోవటం.

784. పెళ్లయ్యి కాపురానికి వెళ్ళిన ఇంటి ఆడబిడ్డ ఏదో ఒక వ్యవహారంపై పుట్టింటికి చేరుకోవటం, ఈమె వల్ల వచ్చే సమస్యలు భారం కావటం.

785. ఆకస్మిక సంఘటనలు అందు కష్టాలు, పూడ్చుకోలేని నష్టాలు.

786. పిల్లలకు అభివృద్ధి లేక జులాయిగా తిరగటం, చెడు సావాసాలు.

787. కారాగార వాసం.

**ఆగ్నేయ వీధిపోటు :**

788. చట్ట వ్యతిరేక పనులు, కారాగార వాసం.

789. తూర్పు ఆగ్నేయ వీధిపోటుకు సంబంధించిన కష్టనష్టాలను చాలావరకు లేదా ఇంకా ఎక్కువగా రుచి చూడవలసిన పరిస్థితులు దాపురించటం.

790. చేసే పనులన్నియూ భ్రష్టుపట్టిపోవటం.

791. అసందర్భ ప్రేలాపనలు, అవమానాలు.

792. ఆనందమంటే అడ్రస్ తెలియని సమయాలు.

793. ఇతరులు చూపించే జాలికోసం ఆత్రుతపడుతారు.

*దక్షిణ నైఋతి వీధిపోటు :*

794. అనారోగ్యము, కోలుకోలేని ధననష్టము.

795. స్త్రీలు ఆరోగ్యం బాగుండక నలిగిపోవడం, ఒక్కోసారి పురుషులు కూడా అనారోగ్యాల పాలవటం.

796. ఆర్థిక నష్టములు, ఆకస్మికంగా ధనం కోల్పోవటం.

797. వ్యాపార నష్టాలు, భద్రత లేని జీవనాలు.

798. ఒక్కోసారి మరణాలు, వ్యాధులచే మరణాలు, మరణ భయాలు.

799. ఒక్కోసారి అప్పులు అధికం కావటం.

800. భద్రతా భావం లేకపోవటం, అయోమయ జీవనం.

801. బంధువులు, స్నేహితుల మధ్యలో విలువ తగ్గటం.

*నైఋతి వీధిపోటు :*

802. భయంకరమైన రోగాలు.

803. భద్రతలేని జీవనం, పదే పదే అభద్రతకు గురికావడం.

804. దుర్వ్యసనాలు, చేతికి వచ్చిన సంతానం దెబ్బతినటం.

805. ఆక్సిడెంట్లు, దరిద్రము.

*పశ్చిమ నైఋతి వీధిపోటు :*

806. ఇంట మగవాడిని బొమ్మలా మార్చి ఆడించే పరిస్థితులు సృష్టింపబడటం.

807. ధన నష్టాలు, వ్యాపార నష్టాలు, ఆర్థిక పతనం.

808. మానసిక అశాంతి, క్షోభ.

809. అభద్రతా భావం, కుటుంబ గృహస్థులకు టెన్షన్లు, అయోమయ జీవనం.

*వాయవ్య వీధిపోటు :*

810. ముఖ్యంగా ధననష్టం, వ్యాపార నష్టం, ఆర్థికపతనం, అరిష్టం.

811. పూచీలు పడి స్వంత నగదు నాశనం చేసుకోవటం.

812. నమ్మి మోసపోవటం.

813. ఒక్కోసారి కారాగార ప్రాప్తి, చేయని తప్పుకు శిక్షను అనుభవించడం, కష్టానికి గురిచేసిన వారిపై కక్ష సాధింపు చర్యకు దిగే సమయంలో వ్యవహారం రాజీ అయ్యి, బలవంతంగా కోపాన్ని, బాధను దిగమింగుకోవడం, శరీరాన్ని హింసకు గురిచేసుకోవటం, తెలియని కోపాన్ని దేనిపై ప్రదర్శించాలో తెలియక కుటుంబ సభ్యులపై ఇంతెత్తున లేచి అరవటం.

814. జగడాలు, కొట్లాటలు, వున్న వీధిలో పరువు నష్టం.

815. ఆర్థిక సంస్థల అడ్రస్సులు బాగా తెలిసివుండడం.

816. కారాగారవాసం.

**ఉత్తర వాయవ్య వీధిపోటు :**

817. వాయవ్య వీధిపోటు లక్షణాలను చాలా భాగం ఈ ఉత్తరవాయవ్య వీధిపోటు కలిగివుంటుంది.

818. షేర్లు, స్పెక్యులేషన్ వ్యాపారాలు చేయటం మంచిదికాదు.

819. భరించలేనటువంటి మానసిక క్షోభ, ఊహాలలో తేలిపోవటం.

820. సన్యాసం పుచ్చుకోవటం.

821. పిచ్చి పట్టటం లేదా పిచ్చి చేష్టలు చేయుటం.

822. ఇతరులు జాలి చూపించాలని పదే పదే ఆశిస్తారు.

823. అన్యులు జాలి చూపించినంత తోడనే ఐస్ అయిపోతారు.

## వీధిపోట్ల ముఖ్య గమనికలు - నివారణలు

ఏ శాస్త్రవేత్త అయిననూ ప్రజలు బాగుండాలని కోరుకొని తనకు వున్న వాస్తుశాస్త్ర పట్టుపై అవగాహన చక్కగా కలిగించాలని పుస్తకాల ద్వారా ప్రజలను చేతనావస్థలోనికి తీసుకువచ్చి, అప్రమత్తులై వుండు లాగున అవపాసన పట్టిన శాస్త్రమును ప్రజలకు అక్షర రూపమున అందించడం జరుగుతుంది.

ఇదే పుస్తకాలు చదివిన కొందరు వాస్తు శాస్త్రజ్ఞులమని చెప్పుకొని, పూర్తిగా వాస్తుపై అవగాహనలోపంతో అనేక రీతులా ప్రజలను ఇది చెయ్యండి, అది చెయ్యండి అని ఏవేవో చెప్పి, ఒకవేళ వాస్తు చూపించుకొనే వారు అమాయకులైతే ఆ పూజ, ఈ పూజ అని చెప్పి ఏవేవో కార్యక్రమాలు చేసి అయినకాటికి దండుకొని వుడాయిస్తూ అసలయిన, కష్టపడిన, గౌరవనీయులైన అనేక వాస్తు శాస్త్రజ్ఞులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇటువంటి వారివల్లే సమాజములో వాస్తు అంటే ఒక సరైన గౌరవం లేకుండా పోయింది.

ఎవరైనా ఒకరింటికి వాస్తు చూడడానికి మంచి వాస్తు శాస్త్రవేత్త వెళ్ళినప్పుడు, అక్కడున్న ఇతరులు వెకిలిగా నవ్వడం, అవమానానికి గురి చేయడం, వాస్తు శాస్త్రవేత్త తలకాయ చెడగొట్టడము, అతడికున్న హుషారును తొలగించడం, పోకిరీగా ప్రవర్తించడం, వెకిలి చేష్టలు చేయడం, అడ్డమైన పిచ్చి ప్రశ్నలను సంధించి, సమయాన్ని మొత్తం వృధా చేయించి, అసలైన పనిని జరగనీయక, ఇటు వాస్తు చూపించుకోవడానికి పిలిపించుకున్నవారిని, మరియు వాస్తు శాస్త్రవేత్తను ఇబ్బందులకు గురిచేస్తారు.

అందుకే ప్రియమైన పాఠకులారా ! పోకిరీలను మీ చుట్టుపక్కలకు రానీయకుండా జాగ్రత్తలు తీసుకోండి. వాస్తుశాస్త్రంపై పూర్తిగా అవగాహన వున్న ఒక గౌరవనీయ, నిజాయితీ కలిగిన ఉత్తముడైన వాస్తు శాస్త్రవేత్తచే మీ ఆస్థులను పరిశీలింపజేయించుకోండి.

మంచి సరుకు కావలసినప్పుడు ధనం ఎక్కువ పోయవలసినదే. తక్కువ డబ్బుకు నాణ్యమైన సరుకు ఎలా లభిస్తుంది? ఒకవేళ లభించిందంటే అది ఏ సరుకో మీకు చెప్పాల్సిన అవసరం లేదు. అది దొంగసొమ్ము అయినా అయివుండవచ్చును లేదా నకిలీది అయినా అయివుండవచ్చును. అనుకున్నది సక్రమంగా జరగాలనుకుంటే నాణ్యమైన సరుకే మీకు న్యాయం చేయగలదు.

తక్కువ రుసుముకు వాస్తు శాస్త్రవేత్త లభిస్తున్నాడని, అడ్డమైన వారిచే, మీ ఆస్థులను పరీక్షింపచేయించుకొని, కొత్త సమస్యలను సృష్టించుకోవద్దు. చివరికి ఎలాగూ ఉధృతమైన చెడు ఫలితాలు వచ్చి నష్టపోవడం జరుగ వచ్చును. అప్పుడు మేలుకొని మంచి వాస్తు శాస్త్రవేత్తను పిలుచుకువచ్చి, ఉత్తమ

ఫలితాలను ఆశించడం ఎంతవరకు సమంజసం? అంతకాలము నష్టపోయినది ఎవరిస్తారు? గృహ మార్పులకు పెట్టిన ఖర్చు ఎవరిస్తారు? అంతవరకు పడిన మానసిక క్షోభను ఎవరు తీర్చగలరు? ఇన్ని సమస్యలను మనకై మనమే సృష్టించుకోవడం ఎందుకు? అందుకే బుద్ధిమంతులు చాలామంది జీవనం బాగుండాలని కోరుకున్నప్పుడు కుటుంబ సభ్యులందరూ ఉన్నతంగా ఎదగాలని ఆశించినప్పుడు, వాస్తు పరిజ్ఞానం బాగా తెలిసిన గొప్ప శాస్త్రవేత్తను ఎంత ఖర్చైననూ వెరవక, తమ ఆస్థులను చక్కగా పరిశీలింప చేయించుకుని, మంచి ఫలితాలను ఆనతి కాలంలోనే పొందుతారు.

ఈ వీధిపోట్లు అనేవి చాలా ప్రమాదకరమైనవి. మంచిగానీ, చెడుగానీ త్వరగా ప్రభావం చూపిస్తూ, చేస్తే రాజుగానో లేదా బికారిగానో చేస్తాయి. చాలా జాగ్రత్తలు పాటించినవారు మంచి ఫలితాలను పొందడం అందరికీ తెలిసిన విషయమే కదా.

"శుభవాస్తు" పుస్తకంలో ఈ వీధిపోట్లు మరియు వీధిపోట్ల నివారణల గురించి బాగా చక్కగా పొందుపరచడం జరిగినది. సమగ్రంగా చర్చించు కోవడం జరిగింది. శుభావాస్తు పుస్తకమును మీరు పరిశీలించినప్పుడు పై విషయాలన్నియూ పూర్తిగా అవగతమవ్వగలవు. వివరణ బాగుందనే కాబోలు, శుభవాస్తు పుస్తకాలు ఊహించిన స్థాయికన్నా ఎన్నోరెట్లు ఎక్కువగా అమ్ముడుపోయి, జనరంజకమైన పుస్తకంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని చదువరులు తమ అభిప్రాయమును తెలిపారు. చదువరు లందరికీ నా హృదయపూర్వక అభినందనలు.

824. వీధిపోట్లు రెండు రకాలనే విషయం మీకు తెలుసుకదా. అవి మంచి వీధిపోట్లు మరియు చెడు వీధిపోట్లు.

825. మంచి వీధిపోట్ల వల్ల ఎన్నో శుభఫలితములను గృహస్థులు త్వరగా అందుకుంటారు. ఒకవేళ వీరు తామున్న గృహమును వాస్తు శాస్త్రరీత్యా చక్కదిద్దుకున్నప్పుడు సంపూర్ణమైన మహోన్నత ఫలితాలను అత్యంత త్వరగా అందుకోవడానికి అవకాశం చాలా ఎక్కువ.

826. చెడు వీధిపోట్ల వల్ల గృహస్థులు అనేకరీతులా కష్టనష్టాలను ఎదుర్కోవలసి వుంటుంది. వీరు చెడువీధిపోట్లను నివారించుకున్నచో వున్నంతలో మంచి జీవితాన్ని పొందడానికి అవకాశం చాలా ఎక్కువ. అనుభవజ్ఞుడైన మంచి శాస్త్రవేత్తచే చెడువీధిపోట్ల నివారణ జరిగినచో, ఆ చెడు వీధిపోట్ల వల్ల కలిగే చెడు ఫలితాలు పూర్తిగా తొలగిపోతాయి. గృహస్థులు బాగా అభివృద్ధి చెందే అవకాశం ఎక్కువ.

827. ప్రత్యేకించి వీధిపోట్ల విషయంలో అజాగ్రత్త ఏమాత్రం పనికిరాదు. ఈ విషయాన్ని పదే పదే గుర్తుంచుకోవాలి.

828. మంచి వీధిపోట్ల గురించి ప్రత్యేక సూచనలంటూ ఎక్కువగా లేవు. ఒకవేళ మీ గృహమునకు మంచి వీధిపోటు ఉన్నచో మీ గృహమును వాస్తుశాస్త్రరీత్యా సవరణలు కావించుకున్నచో, అద్భుతమైన ఫలితాలను త్వరగా అందుకోగలరు.

829. మంచి వీధిపోట్ల విషయంలో రెండవ సూచన ఏమంటే, వీధి ఏ మాత్రం చెడకుండా తగిన జాగ్రత్తలు పాటించుకోండి. ఉదా: ఒక్కొక్కసారి కొందరు వీధిలో చెక్కపెట్టె బంకులు లాంటివి వేసుకున్నచో గృహమునకు అందుతన్న ఆ వీధిపోటు శక్తి నశించే అవకాశం ఎక్కువ.

830. ఒకవేళ మీది తూర్పువీధి గృహమై, మీకు ఉత్తర వీధిపోటుగానీ, ఉత్తర ఈశాన్య వీధిపోటుగానీ, ఈశాన్య వీధిపోటు గానీ లేదా తూర్పు ఈశాన్య వీధిపోటుగానీ లేదా తూర్పు వీధిపోటుగానీ వున్నచో, మీ గృహమును

ఆ వీధి నేలమట్టము కన్ననూ కనీసం 5 అడుగులు ఎత్తులో వుండులాగున మీ గృహమును నిర్మించుకున్నట్లయితే మహారాజ వైభవ ప్రాప్తము సంభవము.

831. ఈ వీధిపోట్ల విషయంలో కొన్ని అపోహలు కూడా వున్నాయి. వీధిపోటుకు ఎదురుగా ప్రహారీ గేటు గానీ, గృహ ద్వారం గానీ ఉండరాదని చెప్తారు. అయితే చెడు వీధిపోట్ల విషయంలో మాత్రమే ఈ విషయాన్ని అన్వయించు కోవాలి. మంచి వీధిపోట్ల విషయంలో మాత్రం కాదు.

832. మంచి వీధిపోటుకు ఎదురుగా ప్రహారీగేటు గానీ లేదా గృహద్వారము గానీ నిరభ్యంతరంగా వుంచుకోవచ్చును.

***చెడు వీధిపోట్ల నివారణలు :***

833. చెడు వీధిపోట్ల విషయం అనగా ఇసుకను పిండి తైలం తీయడంతో సమానంగా భావించాల్సి వస్తుంది. అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తచే పరిశీలింప చేయించుకొని దోష నివారణం చేయించుకోవడం వేరు. అనుభవము లేని ఇతరులచే చెడువీధిపోట్ల దోష నివారణ చేయించుకోవడం వేరు. వెనుకా ముందు చూడక ఆలస్యం చేయక గొప్ప అనుభవము గల వాస్తుశాస్త్రవేత్తచే చెడు వీధిపోట్ల నివారణను కావించుకోండి.

834. మీ గృహమునకు తూర్పు ఆగ్నేయ వీధిపోటు గానీ, ఆగ్నేయ వీధిపోటుగానీ, దక్షిణ నైఋతి వీధిపోటు గానీ, నైఋతి వీధిపోటుగానీ, పశ్చిమ నైఋతి వీధిపోటు గానీ, వాయవ్య వీధిపోటుగానీ, ఉత్తర వాయవ్య వీధిపోటుగానీ వున్నట్లయితే ఈ వీధి వైశాల్యము ఎంతైతే మీ గృహమునకు వున్నదో చూసుకొని (కొలుచుకొని) అంతమేరకు మీ గృహము బయట వృక్షములను నాటుకోండి. లేదా

835. చెడు వీధిపోటు మీ గృహమునకు ఎంతైతే ఉందో అంతమేరకు, ఒకవేళ అనుకూలమున్నట్లయితే మీ గృహమునుండి ఆ భాగమును వేరుచేసి ఇతరులకు అమ్మడం కానీ, లేదా బాడుగకు (కిరాయికి) ఇవ్వడం లేదా అడ్వర్టయిజ్‌మెంట్ బోర్డులను వేసుకోవడం ద్వారా లేదా అడ్డుగోడ కట్టడం ద్వారాగానీ లేదా ఏదైనా ఒక పాక లేదా గుడిసె వేసి ఇతరులకు బాడుగకు (కిరాయికి) ఇవ్వడం ద్వారా గానీ చెడు వీధిపోట్ల దోషాన్ని నివారించు కోవచ్చును. లేదా

836. అనుకూలమైనచో ఒక ఉపగృహమును గానీ లేదా ఒక పెంకుటిల్లును గానీ వేసి బాడుగకు (కిరాయికి) ఇవ్వడం చేసినచో చెడువీధిపోట్ల దుష్ఫలితము లను నివారించుకోవచ్చును.

837. చెడు వీధిపోట్ల నివారణలను చాలా వైనంగా, జాగ్రత్తగా ఓ అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త పర్యవేక్షణలో చేయవలసి వుంటుంది. ఈ విషయం మరీ మరీ పదే పదే చెబుతున్నానంటే కారణం దీనికున్న ప్రాధాన్యతను గమనించవలెను.

838. వీధిపోట్లలాగా కనిపించకుండా, సాగుతున్న వీధిపోటులా కొన్ని వీధిపోట్లు కనిపించి చెడు ఫలితాలు కానీ లేదా మంచి ఫలితాలు కానీ గృహస్థులపై ప్రభావం చూపించును.

839. దొంగదెబ్బలు తీసే కొన్ని వీదిపోట్లు కూడా కలవు. వీటిపై శుభవాస్తు పుస్తకములో బాగా చర్చించుకోవడం జరిగింది.

మీ ఆస్థులను నాతో పరిశీలింపచేయించుకోదలిస్తే నన్ను ఇ-మెయిల్ ద్వారా కానీ లేదా సెల్‌ఫోన్ ద్వారా కానీ సంప్రదించగలరు. ముఖ్యంగా విదేశాలలో నివసిస్తున్న భారతీయ సంతతికి ఇదొక ఊహించని అవకాశం. ఇక సద్వినియోగం చేసుకోవడం మీ చేతుల్లో ఉంది. వాస్తు, జ్యోతిషము కొరకు సంప్రదించగలరు.

*e-mail : subhavaastu@rediffmail.com,* ***Web Site : www.subhavaastu.com***

**రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778**

## మూలలు - మూతలు

840. ఏదైనా ఒక మూలను మూసివేయడాన్ని మూలను మూత వేయడంగా లేదా మూసివేయడంగా చెప్పవచ్చును.

841. మూలలు నాలుగు. ఈశాన్య మూల, ఆగ్నేయ మూల, నైఋతి మూల, వాయవ్య మూల.

842. నైఋతి మూల మూత వేయడం ఎంతో శుభ ఫలితములనిచ్చును. విశేషమైన లాభాలను గృహస్థులు అందుకోగలరు.

843. గృహమునకు నైఋతి భాగంలో ఉపగృహము రావడం వేరుగా చెప్పుకుంటాము. అలాగే నైఋతి భాగంలో మూలను మూత వేయడాన్ని వేరుగా చెప్పుకుంటాము.

844. అదే మూత ఈశాన్య మూలలో వున్నచో పూర్తి వ్యతిరేక ఫలితాలను గృహస్థులు రుచి చూడవలసి వస్తుంది.

845. ఈశాన్య మూల మూత ఎంతమాత్రం పనికిరాదు. ఒకవేళ మీ గృహమునకు ఈశాన్య మూలలో మూత వేసినచో వెంటనే దానిని తొలగించుకోండి.

846. ఆగ్నేయ మూత మరియు వాయవ్య మూత గృహస్థులను అనేక విధాల కష్టాలకు గురి చేస్తాయి.

847. రాజకీయ నాయకులకు మరియు ఇతర వ్యవహారములు ఆడు వ్యక్తులకు ఆగ్నేయ మూల మూత వేసి వున్నచో ఒక్క క్షణం ఆలస్యం చేయక వెంటనే తొలగించుకోవడం చాలా మంచిది. అలాగే ఏ గృహమునకు కూడానూ ఆగ్నేయ మూల మూత ఎంత మాత్రమూ పనికిరాదు.

848. వ్యాపారస్తులకు వాయవ్య మూల మూత వేసి వుండడం అశుభము. ఆలస్యం చేయక వాయవ్య మూల మూతను వెంటనే తొలగించుకోవలెను.

849. సాధారణంగా గ్రామాలలో రైతులు వాయవ్య మూలను మూతలు వేసి పశువులను వుంచుకుంటారు. ఇది పూర్తిగా తప్పు.

850. వాయవ్య భాగంలో ఉత్తర ప్రహరీ గోడకు తగులకుండా, పశ్చిమ ప్రహరీ గోడకు ఆనుకొని ఏదైనా ఒక వరండాను వేసుకొని అందు పశువులను వుంచుకోవచ్చు.

851. ఏ గృహమునకైననూ వాయవ్య మూల మూత వుండడం మంచిది కాదు.

## శాలలు

852. శాలలు నాలుగు రకములు.

853. ఏకశాల, ద్విశాల, త్రిశాల, చతుశ్శాల.

854. సాధారణంగా శాలలయందు గృహమును నిర్మించుకోరు.

855. ఈ శాలల యందు పాఠశాలలు, కళాశాలలు, విద్యాలయాలు, ఆస్పత్రులు, వసతి గృహాలు, వృద్ధాశ్రమాలు, షాపింగ్ కాంప్లెక్సులు, లాడ్జిలు ఇతరత్రా నిర్మాణాలను చేసుకోవచ్చును.

856. శాలల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

857. ప్రత్యేకించి త్రిశాల విషయంలో బహు జాగురూకతతో వ్యవహరించవలెను.

858. పొరపాటున కూడా త్రిశాలను దక్షిణము లేదా పశ్చిమ త్రిశాలలుగా ఏర్పాటు చేసుకోరాదు.

859. ఏకశాల నిర్మాణం కావించకొనదలిచినచో పశ్చిమముయందుకానీ, దక్షిణము యందు కానీ వేసుకోవచ్చును. అంతేగానీ తూర్పున గానీ లేదా ఉత్తరమున గానీ ఏకశాల నిర్మాణం నిషిద్ధము.

860. ద్విశాలను నిర్మించునప్పుడు, దక్షిణ, పశ్చిమ దిశలయందు ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

861. ద్విశాల నిర్మాణములలో తూర్పు, ఉత్తరములను కలుపుతూ వేసినచో భారీ మూల్యమును చెల్లించవలసి వుంటుంది. అసలు తూర్పు, ఉత్తర దిక్కులలో ద్విశాల నిర్మించడం తప్పు.

862. త్రిశాలను తూర్పుకు గానీ, ఉత్తరమునకు గానీ ఖాళీ ఉండులాగున నిర్మాణం చేసుకోవడం మంచిది.

863. చతుశ్శాలను నిర్మించే సమయంలో తూర్పు, ఉత్తరముల యందు ఎక్కువ ఖాళీ స్థలము వచ్చులాగున జాగ్రత్త వహించాలి.

864. ఈశాన్యమున బావి గానీ, నీటి గుంత గానీ, కొళాయి గుంత గానీ, బోరు గానీ వేసుకోవడం చాలా మంచిది మరియు తప్పనిసరిగా పాటించవలసిన విషయము.

865. ప్రత్యేకించి శాలల విషయంలో "శుభవాస్తు" పుస్తకములో ప్రత్యేక చర్చ మరియు పూర్తి జాగ్రత్తలు కూలంకషంగా తెలుపబడినవి.

## అంగళ్ళు / కొట్లు / షాపులు

866. తూర్పు, ఉత్తరములలో వీధులున్న షాపులు బాగా జరుగుతాయని, మిగిలిన షాపులు బాగా జరుగవని కొందరు అభిప్రాయ పడుతుంటారు. ఈ అభిప్రాయం తప్పు.

867. పశ్చిమవీధి మరియు దక్షిణ వీధులు గల అంగళ్ళు కూడా బాగా అభివృద్ధిలోకి రావడం వుంటుంది.

868. కొన్ని జాగ్రత్తలు తీసుకున్నచో ఏ షాపు అయిననూ బాగా జరుగగలదు.

869. ఏ షాపు అయిననూ ఈశాన్య భాగములో బరువులు లేకుండా చూసుకోవడం మంచిది.

870. షాపు యందు నైఋతి భాగంలో యజమాని కూర్చోవడం శ్రేయస్కరము. అలాగని తూర్పు మరియు ఉత్తర వీధి షాపులలో యజమాని నైఋతిలో కూర్చోని వ్యాపారం చేయడం కష్టమగును.

871. తూర్పు వీధి షాపుకు యజమాని ఆగ్నేయ భాగములో కూర్చోవడం మంచిది. అప్పుడు ఈశాన్య భాగములో నడక వచ్చి ఖాళీగా వుండి సత్ఫలితాలను ఇచ్చును.

872. దక్షిణ వీధి షాపుకు యజమాని నైఋతి భాగములో కూర్చోవడం చాలా మంచిది.

873. పశ్చిమ వీధి షాపుకు యజమాని నైఋతిలో కూర్చోవడం లాభదాయకము.

874. ఉత్తర వీధి షాపుకు యజమాని వాయవ్య భాగములో కూర్చోవడం శ్రేయస్కరము.

875. షాపులయందు బరువులను లేదా సరుకులను పశ్చిమము మరియు దక్షిణ భాగములయందు ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిది. తూర్పు మరియు ఉత్తర భాగములను ఖాళీగా ఉంచుకోవడం మంచిది.

876. షాపులయందు దేవుడిని ఈశాన్య భాగంలో వుంచి, ధూపదీప నైవేద్యాలను సమర్పిస్తూ ఉంటారు. షాపులయందు ఈశాన్యము తప్ప ఇతర వేరే ప్రాంతములలో దేవుని వుంచి కొలుచుకోవడం మంచిది. ఎందుకనగా

877. హిందువులు దేవుని పటము ముందు దీపము వెలిగిస్తారు. ఈశాన్య భాగంలో ఏ మంట (అగ్ని) అయిననూ మంచిది కాదు.

878. దీపము వెలిగించే అలవాటు లేనివారు ఈశాన్య భాగములో దేవుని పటమును వుంచి పూజించుకోవచ్చును.

879. షాపులయందు దేవుని స్థలము గురించి మరియు ధూపదీప నైవేద్యాల గురించి అతిగా ఆలోచన చేయక, వచ్చిన కొనుగోలు దారుని సంతృప్తిపరచడం ముఖ్యమని గమనించాలి.

## రైతులు, వ్యవసాయదారులు - వాస్తు సూచనలు

880. రైతు అనగా ఎంతో పూజ్యనీయుడు. ఒక తల్లిలా రైతు కూడా కడుపును చూస్తాడు. అందుకే గ్రామములయందు రైతుల దగ్గరకు వెళ్ళినప్పుడు సాధారణంగా చాలామంది రైతులు ఆహారము భుజించండని ప్రాధేయపడతారు.

881. రైతులు హెచ్చు దొడ్లను కొనుగోలు చేస్తుంటారు. ఈ హెచ్చు దొడ్లను వారున్న గృహమునకు తూర్పు, ఉత్తర మరియు ఈశాన్య భాగములలో వున్నవాటిని కొనండి.

882. గృహమునకు హెచ్చుదొడ్డిని కలుపుకున్నచో, పూర్వమున్న ప్రహరీ ద్వారముల విషయంలో జాగ్రత్తలు తీసుకోవలయును. ఉదాహరణకు, ఒక రైతు తను వున్న గృహమునకు తూర్పు భాగమున కల హెచ్చు దొడ్డిని కొని తన గృహమునకు కలుపుకున్నచో, ముందు వున్న బయటకు వెళ్ళు ప్రహరీ ద్వారము నీచమయ్యే అవకాశం ఎక్కువ. కావున ఈ ప్రహరీ ద్వారమును ఈశాన్య భాగమునకు వెళ్ళు లాగున సరిచేసుకోవలయును.

883. మీ గృహమునకు దక్షిణ, పశ్చిమ, నైఋతిల యందు గల హెచ్చుదొడ్డిని తప్పనిసరి పరిస్థితులలో కొనుగోలు చేయవలసి వస్తే పొరపాటున కూడా హెచ్చుదొడ్డిని గృహమునకు అనుసంధానం చేయరాదు.

884. ప్రహరీలో ఈశాన్య భాగమున బావిగానీ, నీటి గుంతగానీ ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిదని మరీ మరీ గమనించండి.

885. బావిగానీ, నీటిగుంత గానీ తూర్పు భాగమున రావడం తప్పుకాదని గమనించాలి. తూర్పున బావి గానీ, గుంత గానీ రావడం మంచిది.

886. బావిగానీ, నీటిగుంత గానీ ఉత్తర భాగమున రావడం తప్పుకాదని గమనించాలి. ఉత్తరమున బావి గానీ, గుంత గానీ రావడం మంచిది.

887. గోబర్ గ్యాస్ ప్లాంటును ఉత్తరమున గానీ, తూర్పున గానీ వేసుకోవచ్చును.

888. గడ్డివాములను (గడ్డిమేట్లు) గృహమునకు ఈశాన్య భాగములో వేసుకోరాదు.

889. గడ్డిమేట్లను సాధ్యమైనంతవరకు తూర్పు మరియు ఉత్తర భాగములలో వేసుకోకుండా చూసుకోండి.

890. వచ్చిన పంటను నైఋతి గదియందు వేసుకోవడం చాలా మంచిది.

891. పశువులను వాయవ్య భాగములో పాక నిర్మించి అందు వాటిని పోషణ చేయడం మంచిది.

892. వాయవ్య భాగంలో నిర్మించిన పాక యందలి ఫ్లోరింగ్ లెవల్ ముఖ్య గృహము యందలి ఫ్లోరింగ్ లెవల్ కన్నా ఎక్కువ ఎత్తు ఉండరాదు.

893. పశ్చిమ వాయవ్యం ముఖ్యద్వారం గల రైతులు పశువుల పాకను ఆగ్నేయ భాగము నందు నిర్మించుకుంటూ వుంటారు. దీని విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకొనవలెను.

894. ఒకవేళ పశువుల పాకను ఆగ్నేయ భాగములో నిర్మించివుంటే ఆ పాకకు తప్పనిసరిగా ఉత్తర ఈశాన్యములో ద్వారముండేలా చూసుకోవాలి. ఒకవేళ అంతయూ ఓపన్‌లో వుంటే ఈ పశువుల పాకకు పశ్చిమ భాగములో రెండు కట్టెలను అడ్డుపెట్టుకొని నడక రాకుండా చూసుకోవాలి.

895. ఒకవేళ పశువుల పాకను ఆగ్నేయ భాగములో నిర్మించివుంటే ఆ పాక యందలి ఫ్లోరింగ్ లెవల్‌ను ముఖ్య గృహము యొక్క ఫ్లోరింగ్ లెవల్‌కన్నా ఎత్తు ఉండరాదు.
896. ఒకవేళ పశువుల పాకను ఆగ్నేయ భాగములో నిర్మించివుంటే ఆ పాక పైకప్పును దక్షిణము నుండి ఉత్తరమునకు వాలు వచ్చులాగున చూసుకోవాలి.
897. వాయవ్య భాగంలో నిర్మించిన పశువుల పాకకు పైకప్పును పశ్చిమము నుండి వాలు వచ్చు లాగున జాగ్రత్తలు తీసుకోవాలి.
898. వాయవ్య భాగంలో నిర్మించిన పశువుల పాకకు తూర్పు ఈశాన్యములో ద్వారము వచ్చు లాగున జాగ్రత్త పడాలి.
899. ఒకవేళ వాయవ్య భాగములో నిర్మించిన పశువుల పాకకు ద్వారము లేకుండా అంతయూ ఓపన్‌గా వున్నట్లయితే ఆ పశువుల పాకనుండి దక్షిణము గుండా బయటకు రావడానికి వీలు లేకుండా రెండు కట్టెలను అడ్డంగా పాతుకోవాలి.
900. రైతులు సుభిక్షంగా వుంటే దేశం సుభిక్షంగా వుంటుంది. కావున ప్రతి రైతు తప్పనిసరిగా ముఖ్య గృహమునకు ఈశాన్య ద్వారము ఏర్పాటు చేసుకోవాలి.
901. ప్రహారీకి కూడా ఈశాన్యం నడక వచ్చు లాగున చూసుకోవాలి.
902. దక్షిణ ముఖద్వారము గల రైతు గృహాలకు ప్రహారీకి తప్పనిసరిగా దక్షిణ ఆగ్నేయములో ద్వారము వచ్చు లాగున జాగ్రత్తలు తీసుకోవాలి.
903. దక్షిణ ముఖద్వారము గల రైతు గృహాలకు తప్పనిసరిగా ఉత్తర భాగము బాగా ఖాళీ వుండులాగున చూసుకోవాలి. మరియు తూర్పు ఖాళీ వుండాలి.
904. పశ్చిమ ముఖద్వారము గల రైతు గృహాలకు ప్రహారీకి తప్పనిసరిగా పశ్చిమ వాయవ్యములో ద్వారము వచ్చులాగున చూసుకోవాలి.
905. పశ్చిమ ముఖద్వారము గల రైతు గృహాలకు తప్పనిసరిగా తూర్పు భాగము ఖాళీ వుండులాగున చూసుకోవాలి. మరియు ఉత్తరమున ఖాళీ స్థలము వుండాలి.
906. రైతులకు సేవలందించడానికి ఎందరో వాస్తు శాస్త్రవేత్తలు సిద్ధంగా వున్నారు. వారి సేవలను ఉపయోగించుకోవాలి.
907. రైతులు ఉమ్మడిగా ఏర్పడి ఒకవేళ నన్ను పిలిస్తే మీకనుకూలమైన మొత్తమునకు నేను రావడానికి సంసిద్ధతను తెలుపుతున్నాను.
908. చెట్లను గృహము యొక్క ప్రహారీలో బాగా నాటుకున్నచో అనేక విధాలా మంచి జరుగును.
909. పశ్చిమ మరియు దక్షిణ భాగములయందు చెట్లను నాటుకున్నచో చాలా మంచిది. శుభం జరుగును.

గృహం నిర్మించాలంటే అందుకు వాస్తుశాస్త్ర రీత్యా నమూన పటము ఉండడం ఎంతో మంచిది. గృహమంతయూ నిర్మించిన తరువాత వాస్తుశాస్త్ర రీత్యా గృహము లేదని తలచి బాధ పడి మంచి ఫలితములు రాక, గృహమునకు సవరణలను కావించడం కన్నా, మొదటే గృహమును వాస్తుశాస్త్ర రీత్యా నిర్మించినచో మంచి ఫలితములు పొందుతూ మరియు ధనము, శ్రమ, మన విలువైన సమయం వృధా కాకుండా జాగ్రత్త తీసుకోవచ్చును. కేవలం గృహ నమూన పటముల కొరకై ఓ పుస్తకమును విడుదల చేయడమైనది. **"గృహవాస్తు నమూనా పటములు" (హౌస్ ప్లాన్స్)** *e-book* ను తక్కువ ధరకే అందజేయడమైనది. ఇప్పుడే మీ స్వంతం చేసుకోండి.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

## గౌరవనీయ ప్రభుత్వాలకు విజ్ఞప్తి

ఉమ్మడి ప్రజలు కలిస్తే సంఘం అవుతుంది. అటువంటి కొన్ని సంఘాలు కలిస్తే సమాజమవుతుంది. సమాజాల నిర్వహణకు కొందరు నిర్వహాకులు కావల్సి ఉంటుంది. వీటికి ప్రభుత్వాలు ఏర్పడాలి. ఈ ప్రభుత్వం యందు పనిచేయు వారే సంఘ నిర్వహణ బాధ్యతను చేపడతారు. వీరు ప్రతి ఒక్కరి శ్రేయస్సును కోరవలసి ఉంటుంది. మెజారిటీ ప్రజలు కలిసి ఏర్పాటు చేసుకున్నదే ప్రభుత్వం. కాబట్టి ప్రజలందరూ ప్రభుత్వం పట్ల బాధ్యతను కలిగి ఉండాలి. అవసరమైన సమయాలలో ప్రభుత్వానికి తగిన తోడ్పాటును ఇవ్వవలసి ఉంటుంది. ఇది ప్రజలందరి బాధ్యత. నా బాధ్యతగా :

గౌరవనీయ ప్రభుత్వాలకు విజ్ఞప్తి ఏమనగా ప్రభుత్వము, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ ఆఫీసులు బాగుంటే ప్రజలందరూ సుఖపడుదురు. ప్రాంతమంతయూ, రాష్ట్రము, దేశమంతయూ అభివృద్ధి అగును. మన రాష్ట్రాలు, మన దేశం. మనకు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం మనకుంది. వాస్తురీత్యా నిర్మాణాలు లేని ఏ సంస్థ అయినా అనేక ఆటుపోట్లను ఎదుర్కోవలసి ఉంటుంది.

నేను వార్తాపత్రికలకు వ్రాసిన ఆర్టికల్స్ యందు, క్యాలెండర్ వెనుక వ్రాసిన వాస్తు వివరాల యందు ఎన్నో సార్లు వాస్తు రీత్యా కార్యాలయములను నిర్మాణం కావించమని ప్రభుత్వాలకు విన్నపం చేసుకోవడమైనది.

ప్రభుత్వ అధికారులు గృహములకు వాస్తు చూపించుకొని సవరణలు కావించుకుంటారు. వారు ఆఫీసులను కూడా వాస్తు రీత్యా సవరిస్తారని తెలిపితే నాకెందుకు ఈ తలనొప్పి. ఈ రోజు ఉంటాను, రేపు ట్రాన్స్‌ఫర్ అవుతాను, నాకిదంతా అనవసరం అని ముఖము మొటమొటలాడిస్తారు. ఈ విషయాలు నాకు ఎన్నో సార్లు అనుభవమైనది. అయినా పెద్ద అధికారుల దగ్గరకు వెళ్ళి నప్పుడు నా బాధ్యతగా ఇప్పటికీ విన్నవిస్తూనే ఉన్నాను.

గౌరవనీయ ప్రభుత్వ అధికారులూ, ప్రభుత్వ ఆఫీసు అనగా తల్లి తరువాత తల్లి లాంటిది. తల్లి కుమారుని కడుపు మాత్రమే చూస్తుంది. అయితే ప్రభుత్వ ఆఫీసు మీ కుటుంబాన్నంతటినీ పోషిస్తున్నది. తల్లి కన్నా ప్రభుత్వ ఆఫీసు గొప్పదని చెప్పవచ్చును. మీ ప్రభుత్వ ఆఫీసులకు నేను ఏ మాత్రమూ సంబధించిన వాడిని కాదు. అయిననూ ఉత్సాహంగా, **ఉచితంగా** వాస్తు చూడడానికి సదా సిద్ధముగా ఉంటాను. మీ ఇళ్ళకు ఎంత ప్రముఖ్యత ఇచ్చి వాస్తు చూపించుకుంటారో అంతే ప్రాముఖ్యతను ఇచ్చి ఆఫీసులకు కూడా వాస్తు చూపించుకోవడం ద్వారా ఉద్యోగస్తులందరూ ఉత్సాహంగా పనులు నిర్వర్తించి ప్రజల బాగోగులను పూర్తీగా పట్టించుకొని ఆఫీసుకు సంఘము నందు ఒక మంచి పేరును తీసుకు వస్తుంది.

కార్యాలయమునకు కార్యాలయాధికారియైన మీకు, ప్రతిష్ఠ పెరుగుతుంది కదా. అన్నిటకన్నా ముఖ్యంగా మీ ఇంటిల్లిపాదినీ ఆర్థికంగా ఆదుకుంటున్న కార్యాలయమునకు న్యాయం చేసిన వారవుతారు.

మరొకసారి నా విజ్ఞప్తిని గమనించండి. నేను ప్రభుత్వ భవనాలకు, కార్యలయాలకు, ప్రభుత్వానికి సంబంధించిన ఏ నిర్మాణమునకైనా ఉచితంగా వాస్తు చూస్తాను. మా తాత గారు స్వాతంత్ర్య సమరయోధులు. దేశం కోసం తెల్ల కుక్కలతో పోట్లాడి 2 సం॥ 3 నెలలు జైలులో ఉండిరి. నాకు ఈ దేశం పైన విపరీతమైన ప్రేమ ఉన్నది. ఏదో ఒక మంచి కార్యము చేయాలని తలపోస్తు న్నాను. నేను సిద్ధంగా ఉన్నప్పుడు మీరు ఆలస్యం చేయడం భావ్యం కాదుకదా. నా వాస్తు సేవలు ఇంకా ఈ దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులకు ఉచితంగా అందిస్తాను. దేశ భద్రతను కాపాడే సైనికులకు ఉచితంగా వాస్తు చూస్తాను.

వాస్తు సలహాల కొరకు నా దగ్గరకు వచ్చిన కొందరు స్వాతంత్ర్య సమర యోధులు మరియు సైనికులకు నా శక్తి మేర కొన్ని బహుమతులను కూడా ఇవ్వడమైనది.

## నిధులను ఎలా బయటకు తీయాలి ?

కొందరికి కొన్ని వృత్తులుంటాయి. కొందరు న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, సంఘసేవకులు, ఇలా..... అయితే కొందరికి విచిత్రమైన కొన్ని వృత్తులుంటాయి. అవే నిధులను ఎలా బయటకు తీయాలి.

పూర్వ కాలము నుండియే అనగా రాజుల కాలం నుండియే నిధుల కొరకు వేట సాగించడం పనిగా పెట్టుకున్నవారు ఎందరో అప్పుడూ ఉన్నారు, ఇప్పుడూ ఉన్నారు. ఇప్పటిలా ధనము నిల్వ చేసుకోవడానికి బ్యాంకులు తదితర సంస్థలు పూర్వకాలము యందు ఉండేవి కాదు. రాజుల కాలములో సంపాదన ఎక్కువైనచో ఇతరులకు అప్పు ఇవ్వడము లేదా గృహముయందు దాచుకోవడము, లేదా గృహము బయట ప్రాంతములలో, దొడ్లలో దాచుకోవడము,నిధిని పెట్టలోనికి వేసి బావులలోనికి జారవిడువడము, ఇంకొందరు ఊరి బయట ప్రాంతములలో కొండలలో లేదా అడవులయందు దాచుకొనేవారు. దీనికి ఒక గుర్తు ఉంచుకొని ఆ గుర్తును ఇంటియందు ఒక ప్రాంతములో నిల్వ చేసుకొనే వారు. కాలక్రమేణా ఇతర రాజుల దండయాత్రలలో లేదా బందిపోట్ల దాడులలో మరణం సంభవించడం జరిగినచో ఆ నిధి అలాగే నిలిచిపోయి ఎవరో అదృష్ట వంతులకు ఎప్పుడో చిక్కేవి.

ఇప్పటికీ మీరు వార్తా పత్రికలలో నిధులకై వేట, నిధులు లభించడం, నాణేలు బయట పడడం, తదితరములు ప్రచురితము కావడము, చదవడము జరుగుతున్నది.

నిధికై పోరాడటము కన్నా శాశ్వత నిధికి పోరాడటము మంచిది. శాశ్వత నిధి అనగా కష్టపడి పనిచేయడం, న్యాయంగా ఆర్జించడం, ఇతరులను ముంచక సక్రమమైన పద్ధతి ద్వారా కష్టార్జితమును పొందడం లాంటివి చేయడం ద్వారా మనస్సుకు శాంతి ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలవడము జరుగును. వంశాంకురములకు క్రమమైన విధాన పద్ధతిని చూపడం జరుగుతుంది.

ఏదో నిధి ఉంది అని సమయమును వృథం చేసుకోరాదు. ఒకవేళ నిజంగా గృహము యందు నిధి ఉందని మీరు భావిస్తే వాస్తురీత్యా కొన్ని మార్పులు చేసుకుంటే నిధి చిక్కే అవకాశము ఉండవచ్చు. ఉదాహరణకు ఈశాన్యములో బావి లేదా గుంత తీయడం, దక్షిణ భాగములో ఎత్తైన, నిండైన, బలమైన రాతి నిర్మాణ కట్టడములను, అరుగులను ఏర్పాటు చేసుకోవడము, గృహమునకు ఉత్తర భాగమున ఎక్కువ ఖాళీ స్థలము వదులుకోవడము తదితరములు చేసుకున్నచో కష్టపడకుండా వచ్చే ధనము ఎక్కువగా లభించే అవకాశము మెండు. అనగా నిధి చిక్కే అవకాశము ఉంటుంది. లేకపోయిననూ ఏదైనా కొత్త వ్యాపారము ప్రారంభించి అందు ఎక్కువ ధన ప్రాప్తి లభించి మిమ్ములను తృప్తి పరుచును.

అది ఏం విచిత్రమో గానీ నాకొచ్చే వంద ఫోన్లలో కనీసం 7, 8 అయినా ఇంట్లో నిధులు ఉన్నాయి, బయటకు తీయాలని పిలుస్తుంటారు. సెల్‌ఫోన్ రిసీవర్ పగిలేంతగా అరిచి మొత్తుకున్నా వినరు. నిధులు లేవంటే నీకు వాస్తు అస్సలు చూడడానికి రాదంటారు. అలా అని మనసు చంపుకొని వారి మాట నమ్మి ఇటువంటి వ్యవహారములలో తలదూర్చడం నాకు సుతరామూ ఇష్టం ఉండదు.

ఒకవేళ మీకే గనుక నిధుల పిచ్చి ఉంటే దయచేసి నన్ను పిలవద్దు. నాకు ఫోన్ చేయవద్దు. భూమి యందలి నిధులు ప్రభుత్వ సొత్తు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేను ఏ పనీ చేయను. ఏ పార్టీ ప్రభుత్వంగా ఏర్పడిననూ

ప్రభుత్వానికి వినయ, విధేయతలు చూపించడం మన భాద్యత.

నిజంగా ఒకవేళ నిధులు మీ గృహములో ఉన్నాయని మీరు తలిస్తే అప్పుడు చూద్దాం ఏం చేయాలో.

నిధుల పేరు చెప్పి దొంగస్వాములు పబ్బం గడుపుకుంటూ ఉంటారు. వీరికి ఏ మాత్రం నిధులు తీసే శక్తి ఉండదు. (అతీత శక్తులు ఉన్నవారే నిధులను తీయగలరు) అయినా శక్తులు ఉన్నట్లుగా ఫోజులు కొడుతూ లేని భక్తిని చాటి దుర్గ పూజ అని, అమ్మవారిని ఆవాహన చేయాలని ప్రత్యేక పూజలు చేయాలని, శ్మశానంలో పూజలు నిర్వహించాలని, కొత్త బట్టలు కాల్చాలని రకరకాల పేర్లు జెప్పి వీలైనంతవరకు మీ ఇనప్పెట్టెలో ఉన్న సొమ్మంతనూ గుంజుతారు. పైగా మిమ్ములను అప్పుల పాలు కూడా చేస్తారు.

ఒక ఉదాహరణ : ఒకసారి ఒరిస్సా యందలి జబల్‌పూర్‌లో వాస్తు చూడడం కొరకై వెళ్ళడం జరిగినది. వాస్తు చూడడం జరిగినది. మరుసటి దినము వారి పెద్దమ్మ, పెద్దయ్య అమెరికా నుండి వస్తున్నారు. వారు మిమ్ములను తప్పని సరిగా చూడాలంటున్నారు కాబట్టి రెండు దినాలు ఎలాగో ఇక్కడ ఉండమని కోరడంతో ఉండడం జరిగినది. నన్ను పిలిపించిన ఆసామి సాయంత్రం నన్ను కలిసి ఒక విషయం చెప్పాడు. తమ పక్కింటివారు నిధులు తీయించడం కొరకై పేరుపొందిన ఒక స్వామిని పిలుస్తున్నారని, ఆయన మరుసటి ఉదయమే నిధులు బయటకు తీస్తాడని మీరు తప్పనిసరిగా ఈ కార్యక్రమమునకు హాజరు కావలెనని పక్కింటివారితో అన్ని విషయాలు మాట్లాడానని వారికి ఏ అభ్యంతరము లేదని తెలిపనందు వల్ల మీరు రావచ్చని సమయం కూడా కాస్త మీకు గడుస్తుందని అనడంతో నేను ఒప్పుకోవడం మరుసటి దినము ఉదయమే ఆరు గంటలకే వెళ్ళడం జరిగినది.

ఇటువంటి వ్యవహారాలు ముందుగానే నాకు తెలిసినందు వల్ల అక్కడ ఏమీ మాట్లాడకుండా జరిగే తంతును చూడసాగాను. నా గురించి ఎటువంటి పరిస్థితులలోను నిధులు తీసే స్వామికి చెప్పవద్దని కోరడంతో ఎవరూ ఆయనకు  నా గురించి చెప్పలేదు. ఆయన నన్ను వారి కుటుంబ సభ్యుడుగానే తలచాడు. ఆయన, ఆయన శిష్యులు ముగ్గురు. భారీగానే సరంజామాతో వచ్చారు. ముందుగా ఇంటి మధ్యలో అలికి ముగ్గు వేసి దానిపై హోమము చేయడానికి ఏర్పాటు చేసి పూజా కార్యక్రమము మొదలుపెట్టాడు.

శిష్యుల హడావిడి మొదలైంది. ఎవర్నీ ఒకచోట కుదురుగా కూర్చోబెట్టరు, నిలబెట్టరు. కాలి చిప్పలు అరిగేలా పైకి లేవమనడం, అటుపక్క కూర్చోండి, ఇటుపక్క కూర్చోండి, ఇక్కడ అడ్డమౌతారు, అక్కడ అడ్డమౌతారు అని అనడం, అన్నం తీసుకువచ్చి అందు కుంకుమ కలిపి, హోమము వెలుపల అష్టదిక్కులకు ముద్దలుగా పెట్టడం, చూసేవారికి నిజంగా హోమము చేస్తున్నారన్న భ్రమ కలిగించడం లాగా హోమం సాగుతూంది.

కాస్త వెండి, కాస్త బంగారు కావాలని కోరి, హోమగుండమునకు చూపించి పక్కన పెట్టి, కాసేపు అయిన తరువాత వారి జోలెలోకి వేసుకోవడం, ఎందుకు అని అడిగినదానికి గుడ్లు ఎఱ్ఱజేస్తూ అలా అడగడం తప్పు, మీకు నిధి చిక్కదు, ఇలా చేస్తే నేను వెళ్ళిపోతాను, హోమాన్ని మధ్యలో అపుతాను, అని బెదిరించి గదియందు నాలుగు మూలలకు నాలుగు దీపములు పెట్టించి, అదేపనిగా వాటిని తదేక దీక్షతో నాల్గింటిని గమనించడం తరువాత హోమం పక్క చూడడం, యజమాని చేతులకు బూడిద పూసి ముఖాని కంతటికీ పూసుకోమని ఇంకా చిత్ర విచిత్రమైన రీతులలో ప్రవర్తిస్తూ మొత్తానికి ఎలాగైతేనేం, యాభై వేల రూపాయలు గుంజి, ఈ స్థలములో 11దినముల తరువాత రాత్రి 11గంటల 14 నిముషాలకు త్రవ్వడం మొదలు పెట్టండి వెంటనే మీకు నిధి చిక్కుతుంది. నాకు పావలా భాగము ఇవ్వడం మరువవద్దని సామాను చంకలో పెట్టుకొని, హారతి ఇచ్చిన వెండి పళ్ళెము, పూజా పసుపు,

కుంకుమ, అక్షింతలు గల వెండి గిన్నెలను తీసుకొని ఇంటిల్లి పాదిచే పాద నమస్కారాలు చేయించుకొని వెళ్ళాడు. నన్ను కాళ్ళు మ్రొక్కి ఆయన ఆశీర్వాదం తీసుకోమని ఆయన ముందే చెప్పారు. అంత సొమ్ము ఎందుకు తీసుకుంటున్నారు? వెండి సామానులు బంగారు ఎందుకు తీసుకు వెళ్తునారు అని నేను అడిగిన దానికి ఆయన ఏమీ అనలేదు గానీ ఆ కుటుంబ సభ్యులు మాత్రం నాపై గొడవకు వచ్చారు. తక్షణమే ఇంటి నుండి బయటకు వెళ్ళాలని ఆయన పురమాయించాడు. ఆయనను నేను చూసిన నిర్లక్ష్యం, అసహ్య కరమైన చూపులను అతను జీవింతంలో మరిచిపోడు.

20 దినాల తరువాత నిధి చిక్కిందేమోనని కనుక్కోవడానికి నేనే ఫోన్ చేశాను. నిధులు చిక్కలేదుకానీ గుంత తీయడానికి ఎముకలు మాత్రం విరిగాయని చెప్పారు. మూడు అడుగుల లోతు త్రవ్వమని ఆ మహానుభావుడైన స్వామి చెప్పడం, వీరు జాలిపడి, పెద్ద మనసు చేసుకొని ఎనిమిది అడుగులు త్రవ్వినసూ నిధులు చిక్కలేదు కానీ పెద్ద పెద్ద బండరాళ్ళు బయటకు తీయలేక ఇంటిలోని ఆడవారు శాపనార్థాలు పెట్టడం, కయ్యిమని మగవారిపై విరుచుకు పడడం జరిగిందని తెలిసింది. అదే రోజే వారికి ఒక జ్ఞానోదయం కూడా కలిగింది స్వామి చేతిలో మోసపోయామని. అతను దొంగ స్వామి అని అప్పుడే సెల్ఫోన్ పనిచేయక పోవడం, అడ్రస్సు మారిపోవడం, ఆకళింపు చేసుకోలేక కంటి నుండి బొట బొటా నీరు కారుస్తూ నన్ను వాస్తు చూడడానికై పిలుచుకెళ్లిన ఆసామికి ఉన్న విషయమంతయూ విశదీకరించారు. మీ వాస్తు సిద్ధాంతి చెప్పిననూ వినక అన్యాయంగా ధనము, వెండి, బంగారు పూజకైన ఖర్చు, మోసపోయామని, అప్పణంగా నిధికోసం, అనవసర ప్రయత్నాలు చేసి, చేతులు కాల్చుకున్నామని పైగా ముఖానికి దొంగనాయలు బూడిద కూడా రాసిపోయాడని చెప్పి ఏడ్చారట.

ఇంతకీ వారికి ఊడిన సొమ్ము అంతా కలిపి లక్ష దాటింది. అదే లక్ష ఉండి ఉంటే నెలకు బ్యాంకు వడ్డీ వేసుకున్నా కూడా ఒక కుటుంబము తిండి ఖర్చు గడిచిపోయేది కదా.

ఇటువంటి ఉదాహరణలు నా జీవితంలో 8 చూడడం జరిగినది. చెపితే వినరు. ఏదో దొరుకుతుందని ప్రయత్నం చేస్తారు. ఉన్నదంతా ఊడగొట్టుకుంటారు. పైగా అప్పుల పాలై అవమానాలు పొందుతారు.

వీరికి నా సలహా ఒక్కటే. నిజంగా మీకు రాత ఉంటే నిధి తప్పకుండా మీకు ఏదో ఒకరోజు చిక్కుతుంది. నిధికన్నా గొప్పది, మహానిధి మన దగ్గరే ఉంది. అదే కష్ట పడడం.

బాగా కష్టపడి సంపాదన చేయండి. తద్వారా వచ్చే తృప్తిని ఒక్కసారి రుచి చూస్తే ఇక ఎప్పటికీ సుఖంగా వచ్చే సొమ్ము కొరకు అప్పణంగా లభించే ధనము కొరకు ఆశించరు. మీ కష్టమే మీ నిధి. మీ చేతుల్లోనే నిధి పెట్టుకొని వేరే నిధికోసం ఎందుకు ప్రయత్నం చేయాలి ? నా మాటలు మీకు రుచించక పోవచ్చు. కాలం గడిచిన తరువాత ఒకవేళ నిధికొరకు ప్రయత్నం చేసి ధనం నాశనం చేసుకున్న తరువాత అప్పుడు తప్పకుండా నన్ను మననం చేసుకుంటారు. ఎప్పుడో సొమ్మంతా పోగొట్టుకొని మననం చేసుకోవడం కన్నా ఈ రోజే మేల్కొని కష్ట పడడం నేర్చుకోండి. మీకు విజయం ప్రాప్తించుగాక.


మీ ఆస్థులను నాతో పరిశీలింపచేయించుకోదలిస్తే నన్ను ఇ-మెయిల్ ద్వారా కానీ లేదా సెల్ఫోన్ ద్వారా కానీ సంప్రదించగలరు. ముఖ్యంగా విదేశాలలో నివసిస్తున్న భారతీయ సంతతికి ఇదొక ఊహించని అవకాశం. ఇక సద్వినియోగం చేసుకోవడం మీ చేతుల్లో ఉంది. వాస్తు, జ్యోతిషము కొరకు సంప్రదించగలరు.

*e-mail : subhavaastu@rediffmail.com,* ***Web Site : www.subhavaastu.com***

**రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778**

## కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండాలంటే ఏం చేయాలి ?

కుటుంబసభ్యులనగా భార్య, పిల్లలు, అమ్మ, నాన్న, అన్న, వదిన, అక్క, చెల్లి, తమ్ముడు, మరదలు, తాత, అవ్వ, బావ, బావమరిది మొదలైనవారు అనురాగంతో, అనుబంధంతో, ఆప్యాయతతో, ప్రేమతో కలిసిమెలిసి, ఐక్యతతో, కష్టనష్టాలను భరిస్తూ, సుఖసంతోషాలను పంచుకోవడం అపురూపము, ఆనందదాయకం.

తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు ఉన్నారా ! ఉంటే మీరు అదృష్టవంతులే. అసూయ, ద్వేషం, కోపం అనే మూడు గుణాలను వదిలివేస్తే ఇక మీ ఇంటిలో చూడాలి, కళకళ, గలగల, కిలకిల. ప్రతిరోజు ఒక పండుగ. మీ కుటుంబ సభ్యులను వదిలి మీరు ఇతర ప్రాంతాలకు వెళ్తే ఒక్క రోజు ఎక్కువ కూడా ఉండలేరు అక్కడ. ఎందుకు? మనసంతా మీ కుటుంబ సభ్యులు మరియు వారి నవ్వులు వారి అనుబంధాలు గుర్తుకొస్తాయి. దానితో మీరు మీ ఇంటికి తుర్రుమంటారు. అయితే ఈ కుటుంబానికి ఒక సమస్య ఉంది. అది ఏమంటారా! ఇతరులు కాస్తంటే కాస్త మీ ఇంటిని అసూయగా చూస్తారు. ఎప్పుడూ నవ్వుతుంటారే, హాయిగా ఉంటారే అని.

ఇక ఇంతకన్నా భాగ్యమా ! నేను ఈ విషయాలు చెప్పాక నన్ను ఎందరో అడుగుతుంటారు, మా ఇంట్లోని వారు ఇలాంటి వారు, అలాంటి వారు సార్. దుర్మార్గము, ఓర్చరు, అసూయ, ద్వేషం, కోపం, ఇంట్లో శాంతి లేదు. ఇట్లాంటి కొంపలో ఎలా సంతోషంగా ఉండమంటారు అని. దీనికి నా సమాధానం ఒక్కటే. ఎంతో మంది మీలాంటి సమస్యలను ఇంకా భయంకరముగా అనుభవిస్తుండడం మీకు బహుశా తెలియకపోవచ్చునేమో. కొందరి సంఘటనలను మనము ప్రత్యక్షంగా చూసిననూ లేదా తెలుసుకున్ననూ అప్పుడు మనకున్న సమస్య చాలా చిన్నదిగా కనిపిస్తుంది.

ఒకవేళ బయటివారు మీ ఇంటి సభ్యుల కన్నా మీపై ఎక్కువ ప్రేమను కనబరిస్తే అది తాత్కాలికం. ఎక్కువ సమయం ఉండనిది. లేదా మీ నుండి ఏదైనా ఆశిస్తూ కనబరచునదని మీరు బాగా గమనించాలి. ఈ జ్ఞానం మీకు ఎప్పుడు అబ్బుతుందో అప్పుడు మీరు విజయానికి చేరువైనట్లే. మీకింకా ఇది చదివికూడా ఏమీ తోచలేదంటే మీరు ఈ విషయాన్ని మరొకసారి చదవడం మంచిది. అప్పుడు మీకు అర్థమయ్యి విజయం ప్రాప్తిస్తుంది. ఇదంతయూ మీ మనస్సులోని మలినాన్ని తొలగించడానికి నేను చెప్పిన పదములు మాత్రమే. మార్పు అనునది మీ మనసులో రావాలి. అప్పుడే మీ ఇల్లు అభివృద్ధి చెందుతుంది, కళకళలాడుతుంది. ప్రతిదినం ఓ పండుగలా సాగుతుంది. ఏ మూర్ఖుడండీ ఇటువంటి అవకాశాన్ని కాలదన్నేది. ఎవ్వరికైనా గానీ తన ఇల్లు కళకళలాడలనే ఉంటుంది. మూర్ఖులకు మాత్రమే ఇల్లు శ్మశానంలాగా ఉండాలని తోస్తుంది. అటువంటి వారి గురించి మనకు అనవసరం. ఇక వాస్తు పరంగా ఇంటిని కళకళలాడేట్లుగా చేయవచ్చు. వాస్తు దోషాలు మీ గృహమునుండి తొలగించుకొన్న తరువాత మీ ఇల్లు తప్పని సరిగా కళకళలాడ వలసినదే. ఇది సత్యం.

వాస్తు మీ జీవితాన్ని మార్చే ఓ శక్తి. అందుబాటులో ఉన్న ఆయుధం. అడ్డమైన వారిని, ఏ మాత్రం అనుభవము లేని వారిని ఇంటికి పిలిపించుకొని వచ్చి ఇంటి వాస్తు చూపించి అనేక సవరణలు చేసి చేతులు కాల్చుకొని వాస్తును తిట్టడం, వాస్తు అస్సలు పనిచేయదని అదంతా మిథ్య, భ్రమ, డూప్ అని తిట్టుకుంటూ వాస్తు సవరణల కోసం ఉన్న సొమ్ము ఖర్చు పెట్టి, పైగా అప్పులు చేసి ఖర్చు పెట్టికూడా మధన పడి వేదన పడేదానికన్నా ముందుగానే ఎంత సొమ్ము అయినా ఫర్వాలేదు, ఓ మంచి అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతిని మీ ఇంటికి పిలిపించుకొని తగిన సవరణలు చేయించుకొన్నచో మీకే గదా శుభం. మీకే గదా లాభం. ఇక్కడ ఒక ఉదాహరణ చెప్పుకుందాం.

కర్ణాటక యందలి మైసూర్ మహా నగరంలో జరిగిన ఓ సంఘటన. నేను నెలకు రెండు మూడు సార్లు మైసూరుకు వెళుతుంటాను. అక్కడ అనేక మంది వాస్తు విషయంగా నన్ను కలుస్తూ వారింటికి పిలుచుకుని వెళ్ళి వాస్తు సవరణలు చేయించుకుంటారు. శివణ్ణ అనే వ్యక్తి వాస్తు చూపించుకొనే విషయమై నన్ను తన ఇంటికి పిలుచుకుని వెళ్ళారు. వీరు బట్టల దుకాణ వ్యాపారి. వీరింటి వాస్తు చూస్తుండగా, వీరి స్నేహితుడైన బసప్పగారు వచ్చారు. పరిచయాలయ్యాయి, మాటల మధ్యలో శివణ్ణతో బసప్పగారు నా ముందరే వాస్తు విషయంగా ఈ సిద్ధాంతిని ఆంధ్ర నుండి ఇంత భారీ ఖర్చు పెట్టుకొని ఎందుకు పిలిపించావు, కేవలం ఐదు వందలు లేక వెయ్యి రూపాయలు ఇస్తే ఇదే మైసూరు నగరంలో వందమంది వాస్తు చూస్తారు గదా! నేను కట్టబోయే ఫ్యాక్టరీకి మరియు కట్టబోయే ఇంటికి రెండింటికి కలిపి వేయి రూపాయలు మాత్రమే ఇచ్చాను. నీవు చేసిన పని బాగోలేదు అని కన్నడ భాషలో నిందించాడు. నాకు కన్నడ భాష సరిగా రాదేమోనని తలచినాడు.

నేను వెను వెంటనే బసప్పగారిని కన్నడ భాషలోనే రెండు ప్రశ్నలు వేశాను. దానితో ఆయన నా స్పష్టమైన కన్నడ భాష ఉచ్ఛారణను గమనించి నివ్వెరపోయాడు. మీరు ఆంధ్రావారా? లేక కన్నడవారా?అని అడిగారు. నేను అడిగిన ప్రశ్నలు రెండు. మీ ఫ్యాక్టరీ, ఇల్లు ఎక్కడ ? ఎంత ధనం వెచ్చించి ఫ్యాక్టరీ మరియు ఇల్లు కడుతున్నారు? దీనికాయన సమాధానం. ఫ్యాక్టరీకి మరియు ఇంటికి కలిపి 80 లక్షలు అవుతుందని తెలిపినాడు. వెంటనే మీ స్థల పరిశీలన మరియు మీ ఫ్యాక్టరీ, గృహ ప్లాన్లను నాకు చూపించగలరా ! అని అడిగాను. నాకు చూపించడానికి ఆయన ఇష్టత చూపలేదు. తరువాత శివణ్ణ గారు ఒకటికి రెండు సార్లు చెప్పడంతో మరియు బలవంతం చేయడంతో అయిష్టంగానే మమ్ములను మైసూరుకు 20 కి.మీ. దూరంలో ఉన్న వారి ఫ్యాక్టరీ స్థలానికి తన కారులోనే పిలుచుకుని వెళ్ళారు. ఫ్యాక్టరీ కాంపౌండుకు ఈశాన్య ద్వారం చూపుతూ ప్లాను ఉన్నది. ఈ ప్లాను నందు దోషాలు కలవు. అన్నిటికన్నా ముఖ్యమైనది పరిసర వాస్తును ఏ మాత్రమూ పరిగణనలోనికి తీసుకోలేదు. ఫ్యాక్టరీకి ఈశాన్య భాగంలో ఓ గుట్ట కలదు. గుట్టకు ఫ్యాక్టరీకి మధ్యలో దారి. ఫ్యాక్టరీకి పశ్చిమ భాగంలో ఏరు ఉంది. అందువెంట నీరు పారుతోంది. ఈ రెండు బలమైన దోషాలను ఆ వాస్తు సిద్ధాంతి పట్టించుకోకుండా ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్లాను గీసి ఇవ్వడం నన్ను ఆశ్చర్యచకితుడిని చేసింది. ఈ విషయమై బసప్ప మరియు శివణ్ణ ఇరువురితోనూ ఉన్న విషయం ఉన్నట్లుగా కుండ బద్ధలుకొట్టిన రీతిలో ఈ ఫ్యాక్టరీ నష్టాల పాలవుతుంది, అనేక ఆటుపోట్లకు గురవుతుంది. కొండకచో ఫ్యాక్టరీ ప్రారంభం కాకపోవచ్చు అని నేను చెప్పడం జరిగింది. బసప్ప ఉద్రేకాన్ని అప్పుడు నేను బాగా రుచిచూడడమైనది. శివణ్ణగారు వారిస్తున్నా వినకుండా బసప్ప నాపైకి వచ్చారు. ఇప్పుడే మా సిద్ధాంతిని పిలిపించి నీ తాడు తెంచుతానని మైసూరులో నీవు ఎప్పటికీ రాకుండా చేస్తానని సెల్‌ఫోన్ ద్వారా తన వాస్తు సిద్ధాంతిని అత్యవసరంగా, ఉన్నపళంగా రమ్మని, ఆంధ్రనుండి వచ్చిన వాస్తు సిద్ధాంతి కట్టబోయే ఫ్యాక్టరీ గురించి ఇష్టమొచ్చినట్లుగా పేలుతున్నాడు ఇతని విజ్ఞానాన్ని, అజ్ఞానాన్ని ఈరోజు కడగాల్సిందే. భారీగా డబ్బు దండుకోవ దానికి ఆంధ్రనుండి మన కర్ణాటక వచ్చారు. మీరేమైనా చేసుకోండి ఇక్కడున్నట్లుగా మీరు రావాలని ఆయనను అభ్యర్థించి తొందరపెట్టాడు.

గంటలోపుగానే ఆ సిద్ధాంతి వచ్చాడు. నేను చెప్పిన రెండు పెద్ద దోషాలను విని ఒక గంట సేపు గుక్క తిప్పుకోనికుండా కుంభవృష్టి వర్షం వలె గడగడలాడించాడు. నేను మధ్యలో కలగజేసుకుంటే నాపై కేకలు పెట్టాడు. ఏమి చెపుతున్నా వినడు. కొంగ ఒక కాలు ఎత్తింది. దానికి ఒకటే కాలు, రెండు కాళ్ళు లేవని నాతో వాదనకు

దిగాడు. ఈ ఫ్యాక్టరీ వంద సంవత్సరాలు నిర్విఘ్నంగా నడుస్తుందని నీలాంటి చెత్త సిద్ధాంతుల వల్లే వాస్తు కుంటుపడి పరువు పోగొట్టుకుంటోందని వాదించాడు. విజయగర్వంతో బసన్నగారు తన సిద్ధాంతి భుజాలు తడుతూ నాకు బాగా గడ్డి పెట్టావని మిడిమిడి జ్ఞానంతో శివణ్ణను కూడా ముంచాలని చూస్తున్నాడని తన సిద్ధాంతి తోడు ఉండగా నా ముందరే బాగా నూరిపోశాడు. నేను ఒక్కణ్ణి, వారు ముగ్గురయ్యారు. నా వాదన అరణ్య రోదన అయ్యింది. ఆఖరుకు నేను ఒక్కటే విషయం చెప్పాను. గట్టిగా "ఇక్కడ ఫ్యాక్టరీ కట్టవద్దు. భయంకరంగా నష్టపోతారు" అని గొంతు చించుకొని అరిచాను. ఎలాగైతేనేం అందరం శివణ్ణ ఇంటికి వచ్చాం. అక్కడికి వచ్చాక ప్రశాంత చిత్తంతో నేను వారికి తిరిగి విన్నవించాను. ఏం చెప్పినా వినరు. పైగా నాకు శాస్త్రజ్ఞానం లేదని నిందలొకటి. లోకల్ సిద్ధాంతి వాదన ఒక్కటే, ఫ్యాక్టరీకి గుట్టకు మధ్యన దారి ఉన్నందువల్ల ఈశాన్య భాగంలో ఉన్న గుట్ట ఏమాత్రం ఫ్యాక్టరీకి కీడు చేయదని పశ్చిమ భాగంలో ఉన్న ఏరు వల్ల ఏ దోషం లేదని పైగా ఈ రెండూ ఉన్నందువల్ల ఇంకా ఫ్యాక్టరీకి మంచి జరుగుతుందని వాదనకు దిగాడు. ఇలాంటివారితో ఎలా చచ్చేది. చెప్పితే వినరు. బాగుపడరు, బాగుపడనీయరు. 2002లో ఈ సంఘటన జరిగినది. ఇప్పటికీ కూడా ఆ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కాలేదు. శివణ్ణ మరియు బసప్ప గార్లు నన్ను కలిశారు. ఎలాగైనా ఫ్యాక్టరీని మొదలు పెట్టాలని, జరుగుతున్న భారీ నష్టాన్ని ఆపుకోవాలని. నాకు జరిగిన అవమానాన్ని గుర్తు తెచ్చుకొని వారిముందరే నిందించాను. నాకు జరిగిన అవమానం కన్నా వారు నష్టపోయినదే నాకు ఎక్కువ బాధ కలిగించిందని నేను వినయంగా తెలుపుకున్నాను. ఈ విషయంగా మీ సిద్ధాంతి ఏం చెప్పారు అని అడిగాను. అతను అయిపు, అజా లేదని తెలుపుకున్నారు. జరిగిన సంఘటన వల్ల నాకు ఎంతగానో కలిసివచ్చేట్లుగా చేసింది. ఏ సిద్ధాంతికైనా ఇటువంటి సంఘటనల వల్ల బాగా కలిసివస్తుంది. వారి బలవంతంపై ఫ్యాక్టరీకి వెళ్ళి తగిన సవరణలు సూచించి, చిన్న మార్పులు చేసి ముందుగ ఆ స్థలాన్ని, కట్టిన అర్ధ నిర్మాణాన్ని అమ్మించడం జరిగింది. ప్రియ పాఠకులారా ! గమనించారా 80 లక్షలు పెట్టుబడి పెడుతూ ఓ అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతికి ఎక్కువ డబ్బు ఇవ్వాల్సి వస్తుందనే కక్కుర్తితో వారి తలపై వారే రాళ్ళు వేసుకున్నారు. ఇలాంటి అనుభవాలు మీకు వద్దు. మీకు నిజంగా వాస్తు చూపించుకోవాలని ఉంటే మీరు బాగా అభివృద్ధిలోకి రావాలని ఉంటే మంచి అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతితోనే మీ గృహాన్ని, మీ ఫ్యాక్టరీలను, మీ స్థలాలను, ఇతరత్రా మీ ఆస్థులను పరిశీలింప చేయించుకొని చక్కటి ఫలితాలు పొందండి. అప్పుడే మీ ఇల్లు కళకళలాడుతుంది.

మీ ఇల్లు మీ స్వంతం. మీ ఇంటికి మీరే యజమానులు. మీరు బాగుండాలనే నా తలంపు. నా భావన. మీరు అభివృద్ధిలోకి వచ్చి, సంఘానికి, దేశానికి సేవ చేయాలి.

వాస్తు శాస్త్రంలో పడకగదికి అతి ప్రాముఖ్యమైన విలువ కలదు. ఈ అతి సూక్ష్మమైన విషయాన్ని పట్టుకొని పడక గదిని ఎలా నిర్మించాలి, అందు తీసుకోవలసిన జాగ్రత్తలు, మహాద్భుతమైన ఫలితాలను ఒసంగే పడక గదులను ఎలా నిర్మించుకోవాలి, పడక గదిలో స్నానాల గదిని ఎలా నిర్మించుకోవాలి, ఫర్నీచర్‌ను ఎక్కడ ఉంచుకోవాలి, అటకలను ఏర్పాటు చేయు విధానము, పడక గదిలో టీ.వి.ను ఎక్కడ ఉంచాలి, ద్వారములను ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలి అను అతి ముఖ్యమైన ఎన్నో విషయాలను సంపూర్ణంగా తెలియజేస్తూ విడుదల చేసినటువంటి పుస్తకం – **"పడకగది – వాస్తు"** *e-book* ను తక్కువ వెలకే విడుదల చేయడమైనది. ఈ పుస్తకం కొన్న తరువాత పడకగదికి వాస్తు శాస్త్రంలో ఇంతటి విలువ కలదాయని ఆశ్చర్యపోగలరు. ఇప్పుడే స్వంతం చేసుకోండి.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

## ముఖ్యసూచన

పూర్వకాలంలో వాస్తు ఎలా అభివృద్ధి చెందినదో, ఎంతటి జన బాహుళ్యతో పొందినదో మనకైతే తెలియదు. అయితే పూర్వపు గ్రంథాలు ఎన్నియో నేటికీ పూర్వపు వాస్తు సంపదను మనకు అందిస్తున్నాయి. ఏదైనా ఒక విషయంలో ప్రపంచంయందలి ఏ ప్రాంతానికైనా సరే వెళ్ళి, విషయ పరిజ్ఞానాన్ని పొందవచ్చును. అయితే పూర్వకాలమునకు వెళ్ళి, అప్పటి పరిస్థితులను పరిశీలించే మార్గము మనకు తెలియదు కదా. కేవలం గ్రంథాలపై మాత్రమే ఆధారపడి అప్పటి పరిస్థితులను ఊహించడం వరకు అనుకూలం వుంటుంది. అయితే నేటి నవీన వాస్తుశాస్త్ర విషయంలో పరిశీలనలు చేయడానికి అవకాశం బాగా వుంది.

భారతదేశం ఖర్మ భూమి. ఎన్నో ఆచారవ్యవహారములతో కూడిన ప్రాంత సమూహము. కొందరి దుష్టుల చేతిలో పడి దేశం ఇలా అయ్యింది కానీ, లేదంటే అంగరంగ వైభవంగా, భూలోక వైకుంఠంగా, స్వర్గ ధామంగా, ఐశ్వర్య భూమిగా, కళకళలాడుతూ నిత్య శోభతో ప్రకాశిస్తూ  అన్ని దేశాల కన్నా మొదటి స్థానంలో ఉండవలసినది.

వాస్తు విషయంలో కూడా అనేక విధాలైనటు వంటి చర్చలు జరిగినాయి. మంచి వాస్తు పట్టు గల గృహంలో వుంటే, గృహస్థులు ఆనందంగా, సంతోషంగా వుంటారని తెలుపుతూ వాస్తు శాస్త్రవేత్తలు పుస్తక రూపకంగా విజ్ఞానాన్ని పదిమందికీ పంచుతారు.

ఏది ఏమైనా ఎంత దరిద్రుడి నైనా ఒక వాస్తు పట్టు గృహంలో నివాసము ఏర్పాటు చేసినట్లయితే 13 సం॥లోపుగానే అతని జీవితంలో తప్పకుండా మంచి మార్పులు సంభవిస్తాయి. ఈ  13 సం॥లను ఎలా కొలత ప్రామాణికముగా తీసుకోవడం జరిగినదో చూడండి.

నవగ్రహాలలో కేతువు - 7 సం॥లు, శుక్రుడు - 20 సం॥లు, రవి - 6 సం॥లు, చంద్ర - 10 సం॥లు, కుజుడు - 7 సం॥లు, రాహువు - 18 సం॥లు, గురువు - 16 సం॥లు, శని - 19 సం॥లు, బుధుడు - 17 సం॥లు.

పై విధంగా నవగ్రహాలకు జీవితకాలం వుంటుంది. శుక్ర దశ 20 సం॥లు. అన్నిటికన్నా ఎక్కువ సం॥లు శుక్రదశ మాత్రమే ఉంటుంది. తరువాత ఎక్కువ సం॥లు ఉండే  గ్రహం శని (19 సం॥లు ) ఒక్కనికే. ఒకవేళ ఒక దరిద్రుడిని మంచి వాస్తు పట్టుగల గృహములో ఉంచినప్పడు, కచ్చితముగా ఆ సమయంలో అతనికి శని దశ మొదలైనప్పడు మరియు శని గ్రహం అతనికి చెడు చేయు స్థానములో కూర్చున్నప్పడు మొత్తం సం॥లు అనగా శనిలో శని, శనిలో బుధుడు, శనిలో కేతువు, శనిలో శుక్రుడు. ఈ విధంగా మొత్తం 12 సం॥ల పై మేరకు అతనికి బాగుండకపోవచ్చు.  శని గ్రహమునకు బుధుడు మిత్ర గ్రహము.  కేతువు శనికి మిత్ర గ్రహం కాదు. కానీ కేతువు దశ తక్కువ. అనగా 7 సం॥లు మాత్రమే. అయితే శని దశలో కేతువుకు  కేవలం ఒక సం॥ మాత్రమే వస్తుంది. ఆ సం॥లో మంచి వాస్తు పట్టు వున్న దరిద్రుని పరిస్థితులలో మార్పు సంభవించాలి. సమయం తక్కువ కావున, పూర్తి పరిస్థితులు అతనికి అనుకూలం చేయకపోయినట్లయితే, తరువాత వచ్చే శనిలో శుక్ర దశ  దాదాపుగా 3సం॥ల 2 నెలలు (శుక్రుడు శనికి మిత్రగ్రహం), ఈ శుక్రదశ అయిన తరువాత తప్పకుండా జాతకుని పరిస్థితులలో మంచి మార్పులు సంభవించాలి.

జాతకరీత్యా చూసుకున్నచో ఈ విధానమును నేను ఒక మహా దరిద్రుడిని విషయంలో ప్రామాణికంగా తీసుకోవడం జరిగినది. అయితే జరుగుతున్న సంఘటనలు ఇంత దరిద్రంగా ఎక్కడా లేవు. మంచి వాస్తు పట్టు

*వున్న గృహంలో ఏ దరిద్రుడిని వుంచిననూ ఒక్కో సంవత్సరము గడిచేకొద్ది అతని పరిస్థితులలో మంచి మార్పులు సంభవించాలి. సాధారణంగా 3 సం॥లకు మించి ఎక్కువ సమయం వేచివుండాల్సిన అవసరం ఉండదు. గట్టిగా అనకూడదు కానీ.... ఒక మంచి వాస్తు పట్టు గల గృహం యందు ఓ దరిద్రుడిని వుంచినప్పుడు సంవత్సరములోపల లోపుగానే అతని పరిస్థితులలో మార్పు సంభవించవచ్చును.*

*ఏది ఏమైననూ వాస్తుశాస్త్రమనునది ఒక గొప్ప వరమని చెప్పవలెను. ఏ రీతిలో చూసిననూ వాస్తు శాస్త్రమునకు ఒక విలువ, ఒక గుర్తింపు కలవు. వాస్తు పాటించండి. తప్పకుండా మంచి మార్పులు సంభవిస్తాయి.*

**నన్ను ఎలా కలవాలి !**

మీరు మీ గృహమును నాతో పరిశీలింపచేయించుకోదలిస్తే క్రింద తెలిపిన సెల్‌ఫోన్‌కు కాల్ చేయగలరు. లేదా ఇ-మెయిల్ ద్వారానైనా నన్ను సంప్రదించ వచ్చును. ఇ-మెయిల్ ద్వారా అయితే ఆలస్యం కావచ్చును. కావున ఫోన్ ద్వారా సంప్రదించగలరు.


| | | |
|---|---|---|
| నా సెల్ ఫోన్ నెం. | : | **98481 14778** |
| ఇతర రాష్ట్రాలనుండి | : | **0 98481 14778** |
| ఇతర దేశాల నుండి | : | **00 91 98481 14778** |
| ఇ-మెయిల్ | : | ***peegeess@yahoo.com*** |

చిరునామా :

**సురేష్ సిద్ధాంతి,**

**దాసరిమునిదాసు,**

**పాతాళగంగ రోడ్డు, శ్రీశైలం, (ఆంధ్రప్రదేశ్)**